A-000-216

Vol: XI
No. 1

31st July, 1970.
( Friday )
9th Sravan 1892 S. E.

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

# Debates

## OFFICIAL REPORT

CONTENTS

PAGES

Oral Answers to Questions .. 1

Point of Information:

*re* : Intermediate course in the Junior Colleges .. 30

Business of the House. .. 38

Contempt of the House regarding the delay in laying of papers on the Table of the House : Under Statues .. 36

Calling attention to matters of urgent public importance :

*re* : Need for shifting of Superintending Engineer's Office, Warangal Circle from Hyderabad. .. 59

*re* : Refusal by the Water Works Department to instal 200 public taps at Hyderabad without committal of payment of monthly water charges of Rs. 7.00 per tap. .. 60

Business of the House .. 62

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH, AT GOVERNMENT TELUGU PRESS, AMIRPET, HYDERABAD-16.
1970.

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES.

## OFFICIAL REPORT

*Fortyeighty day of the Fourth Session of the Andhra Pradesh Legislative Assmebly.*

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 31st July, 1970.

The House met at Half Past Eight of the Clock.

*(Mr. Speaker in the Chair)*

## ORAL ANSWERS TO QUESTIONS

### GRANT GIVEN TO STATE BHARAT SEVAK SAMAJ

921—

* 1544 Q.—Sri R. Mahananda (Darsi) :—Will hon. the Chief Minister be pleased to state :

(a) what is the grant to the State Bharat Sevak Samaj by the Government in 1967-68 and 1968-69 ;

(b) for what purpose that has been given ;

(c) whether the Samaj had utilised the grants in these years for the purposes assigned ; and

(d) whether there was any diversion of funds for other purposes ?

The Deputy Chief Minister deputised the Chief Minister and answered the question (Sri J. V. Narasinga Rao) :

(a) 1967-68 :— Rs. 38,898, Sir.
1968-69 :— Nil, Sir.

(b) Grant-in-aid was given by the Planning Department for implementing the schemes relating to Lok Karya Kshetras and National Consumer Service.

(c) & (d) In the Accountant General's audit report for 1967-68 no persistant and major irregularities have been pointed out. However, expenditure amounting to Rs. 12,509.37 relating to Lok Karya Kshetras was held under audit objection, to which the reply from the Bharat Sevak Samaj is awaited.

శ్రీ ఆర్. మహానంద :—అధ్యక్షా, 1967-68 లో ఇచ్చిన గ్రాంటులో ప్లానింగు డిపార్టుమెంటు నుంచి ఎంత యిచ్చారు? ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు నుంచి ఎంత యిచ్చారు?

శ్రీ జె. వి. నరసింగరావు :—ప్లానింగు డిపార్టుమెంటు నుంచి యిచ్చారు.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) :—ఆ లోక కార్యక్షేత్రాలు చేసే పని దాని స్వభావం చెబుతారా?

Sri J. V. Narasinga Rao :—Increasing productions pecially of food and avoidance of waste; health and sanitation, education and cultural activities, women's activities like crafts, child welfare and maternity centres, construction works, strengthening of co-operatives and Panchayats, Sadachar Nirman.

శ్రీ మునుస్వామి :—భారత్ సేవక్ సమాజ్ వర్క్సు కొన్ని ప్రాంతాలకే పరిమితమై యున్నవా? రాష్ట్రం అంతటా చేస్తున్నారా? నెల్లూరు జిల్లాలో ఏ మాత్రము కార్యక్రమము కొనసాగినట్లు కన్పించటంలేదు. కారణం ఏమిటి?

శ్రీ జె. వి. నరసింగరావు : – ఆ కార్యక్రమాలు పూర్వం జరిగినవి. మొదట 15 సాధించారు. నెల్లూరు జిల్లాలో ఉన్నట్లు కనపడదు. వాటిని కూడా తర్వాత డిస్‌కంటిన్యూ చేశారు.

శ్రీ టి. సి. రాజన్ (పలమనేరు) :—వీటి యాక్టివిటీస్ జిల్లాలలో పరిశీలిస్తే ఇంత బోగస్ యాక్టివిటీస్ ఎక్కడా లేవని తెలుస్తోంది. ప్లాను ప్రకారం వారు దిగమ్రింగడమే జరిగింది. ఇది క్షుణ్ణంగా పరిశీలించి పునర్నిర్మాణం చేస్తారా? లేక రద్దు చేసే ఆలోచన చేస్తారా?

శ్రీ జె. వి. నరసింగరావు :—దానికి గ్రాంట్సు ఆపేశారు. జస్టిస్ కపూర్ గారితో ఎంక్వయిరీ కమీషన్ వేశారు. వారి రిపోర్టు వచ్చిన తర్వాత పునర్నిర్మాణం ఎట్లా చేయాలో కేంద్రప్రభుత్వం ఆలోచిస్తోంది.

శ్రీ ఎం. వెంకటనారాయణ (ఏలూరు) :—వారు నిర్మాణాత్మకంగా చేసిన పనులు ఏ ఏ జిల్లాలలో ఉన్నవి? ఏ ఏ రూపములో ఉన్నవి?

శ్రీ జె. వి. నరసింగరావు :—కార్యక్రమాలు అప్పుడు జరిగినవి. ఇప్పుడు ఏమీ లేవు. మనం 5 వేల వరకు సబ్సిడీ యిచ్చాము. గవర్నమెంటు ఆఫ్ ఇండియా 60 పర్సెంటు షేర్ చేస్తే స్టేట్ గవర్నమెంటు 40 పర్సెంటు షేర్ చేసే పద్ధతిన వున్నది.

శ్రీ సి. హెచ్. వెంగయ్య (మార్కాపూర్) :—భారత్ సేవక్ సమాజ్ ఏ ఏ గ్రామాలలో ఉండేది, వారికి ఎంత డబ్బు యిచ్చింది ఆ వివరాలు టేబిలు మీద పెట్టిస్తారా? 2. అసంబ్లీ సభ్యులతో ఒక కమిటీని నియమించి యిది సక్రమంగా పని చేస్తున్నదో లేదో రిపోర్టు తెప్పించటానికి ప్రభుత్వం పూనుకుంటుందా?

శ్రీ జె. వి. నరసింగరావు :—లోక కార్యక్షేత్రాలు ఎక్కడెక్కడ వున్నవో మనవిచేశాను. కన్స్యూమర్ సొసైటీస్-హైదరాబాద్, సికింద్రా

బాదులలో నడిపారు. ఆ రెంటిపైన డబ్బు ఖర్చు ఆయినది. భారత్ సేవక్ సమాజ్ మిగతా కార్యక్రమాలు కనస్ట్రక్షన్ యాక్టివిటీస్, యిరిగేషన్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు కెనాల్స్, శ్రీశైలం ప్రాజెక్టులో వర్క్స్ బ్రిడ్జ్ వర్క్స్, నర్సీపట్టణం తాలూకాలో వేరే ప్రదేశాలలోకూడా చేశారు. ఇప్పుడు ఎంక్వయిరీ కమీషన్ ఒకటి కేంద్రప్రభుత్వంవారు వేశారు—ఎంక్వయిరీ చేసి లోపాలు చూడడానికి. ఇంకా అవసరం అనుకుంటే తర్వాత చూడవచ్చును.

డాక్టర్ టి. ఎస్. మూర్తి (వరంగల్) :—వారి కార్యక్రమాలలో స్లమ్ క్లియరన్స్ ఐటమ్ ఉన్నదా? ఆ కార్యక్రమంపేరుతో ఒకాయన మా వూరు వచ్చి తిరిగి వెళ్ళిపోయాడు. ఆయనకు ఏమి శాంక్షన్ యిచ్చారో తెలియదు. స్లమ్ లేదు క్లియరన్స్ లేదు.

శ్రీ జె. వి. నరసింగరావు :—ప్రభుత్వం నుంచి యివ్వలేదు. వలంటరీగా అక్కడ సేవ చేయడానికి వచ్చారేమో.

డాక్టర్ టి. ఎస్. మూర్తి :—ఒక వెయ్యి రూపాయలు యిచ్చినట్లున్నది.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు (విజయవాడ-ఈస్ట్):—స్టేటు లెవెల్‌లో వారి ఆఫీసు ఎక్కడ ఉన్నది. అది ఫంక్షన్ చేస్తున్నదా? అధ్యక్షులు ఎవరు?

శ్రీ జె. వి. నరసింగరావు :—శ్రీ మూర్తిరాజుగారు అధ్యక్షులని వింటాము. రిజిష్టర్డ్ ఆఫీసు హైదరాబాదులో ఉన్నది. దోమలగూడాలో మార్కెటు సమీపంలో స్వంత భవనంకూడా ఉన్నది.

శ్రీ ఆర్ సత్యనారాయణరాజు (నర్సపూర్) :—దానికి యిచ్చిన గ్రాంట్సు ఆడిట్ అయి ఆ అకౌంట్సు సరిగా ఉన్నవా? ఆ గ్రాంట్సు సద్వినియోగం అవుతున్నవా లేదా?

శ్రీ జె. వి. నరసింగరావు :—ఆడిటు అయి ఆడిటు అబ్జక్షన్ 1969 లో వచ్చింది. 12000 సరిగా ఖర్చు అయినట్లు లేదని చెప్పారు. అది ప్రభుత్వ దృష్టికి మార్చి 69 లో రాగానే వారికి తెలిపాము. రిప్లయి రావడంలేదు. రిమైండర్స్ పంపుతున్నాము.

శ్రీ ఎ. మాధవరావు (నెల్లూరు) .—నాగార్జునసాగర్ వర్క్స్ 10లక్షలు డిపాజిట్లు లేకుండా భారత్ సేవక్ సమాజ్ వారికి ఇచ్చారు. అది ఆడిట్ చేశారా? దాని ఫలితం చెప్పగలరా?

శ్రీ జె. వి. నరసింగరావు :— నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద లోన్ శాంక్షన్ చేసినది రు. 4 లక్షల 50 వేలు. కెనాల్స్‌క్రింద రు. 50,018. ఆ రు. 4,50,000 నుంచి అప్పుక్రింద జమకట్టింది — రు. 1,77,000 ప్రిన్సిపుల్ ఇంట్రస్ట్ క్రింద మనకు యింకా రావలసినది 3 లక్షల చిల్లర ఉన్నది. స్టేటుకు రావలసినది దాదాపు 5, 6 లక్షలున్నది. వారికి వ్రాశాము. వారిపైన కేసు పెట్టాలని ఆలోచనలో ఉన్నది.

శ్రీ ఎ. మాధవరావు :—3 లక్షలపైన రావలసినది అది ఖర్చు అయినదా, ఏమైనది? ఆ భోగట్టా? ఆలోచించిందా ప్రభుత్వం?

శ్రీ జె. వి. నరసింగరావు :—ఖర్చు అయినది. కొంత కార్యక్రమం జరిపారు. లెఖ్ఖలు చూసిన తర్వాత వారినుంచి రావలసినది ప్రిన్సిపుల్ క్రింద 2 లక్షల 72 వేలు. ఇంటరెస్టు క్రింద 61 వేలు రావలసియున్నది.

మిస్టర్ స్పీకర్ :—ఇది పేయింగ్ బిజినెస్ క్రింద ఉన్నట్లు ఉన్నది.

శ్రీ డి. వెంకటేశం (కుప్పం) :—ఆడిట్ అబ్జక్షన్‌లో 12 వేలకు సరిగా ఎకౌంట్సు లేవని తెలిందన్నారు. ఆ ఆడిట్ అబ్జక్షన్ వివరాలు ఏమిటి? స్టేట్ గవర్నమెంటు నుంచి 88 వేలు ప్లానింగు క్రింద వారికిచ్చామన్నారు ఇదిగాక సెంట్రల్ నుంచి వారికి యిచ్చినది ఎంత? తరువాత అమెరికన్ ఎయిడ్ నుంచి కూడా వారికి ఇచ్చినది ఎంత?

శ్రీ జె. వి నరసింగరావు :—88 వేల గ్రాంటు వరకు ఆడిట్ అబ్జక్షన్స్:
1) Expenditure which does not fall within the scope of Kshetras—Rs. 8,179-51 np.; unspent balance to be refund Rs. 1,165/-

DEVELOPMENT OF BACKWARD AREAS IN THE STATE

922—

*1578 Q.—Sri R. Mahananda :—Will hon. the Deputy Chief Minister be pleased to state:

(a) whether there is any proposal before the Government to prepare plans and schemes of various categories for the backward and undeveloped areas in the State, as in the case of Rayalaseema;

(b) whether the Government will constitute an Official Committee to prepare such schemes;

(c) if so, when and if not, the reasons therefor?

Sri J. V. Narasinga Rao :—(a) Yes, Sir. Most of the backward areas in the State are in the Telangana and Rayalaseema regions. Plans and schemes for these areas will be prepared as part of the plans for these two regions. Government have also under consideration schemes in the backward areas of Coastal Andhra.

(b) No, Sir.

(c) The schemes prepared by the various Departments concerned themselves will be given consideration and as such there is no need for a separate official Committee for this purpose.

శ్రీ ఆర్. మహానంద :—గవర్నమెంట్ వారు ఇదివరకు యీ క్రానిక్ డ్రౌట్ ఎఫెక్టెడ్ ఏరియాస్ 72 తాలూకాలని డిక్లేర్ చేశారు. ఆ 72 తాలూకాలుగురించియేకాకుండా స్టేటులో ఇతర బాక్‌వర్డ్ ఏరియాస్ గురించి ఆలోచించారా? వాటికి ప్లాన్ తయారుచేస్తే – ఏ ఏ ప్లాన్సు ఏ ఏ ప్రాంతాలకు తయారు చేశారు? వాటి కాపీ టేబుల్ మీద పెట్టగలరా? ఇందులో ప్లాను ప్రొవిజన్ కొంత బాక్‌వర్డ్ ఏరియాస్‌కు కేటాయించామంటున్నారు. సెంటర్ నుండి కొంత వస్తుంది అంటున్నారు. దీనికి సంబంధించిన భోగట్టా వివరంగా సభ్యులకు అందజేస్తారా?

శ్రీ జె. వి. నరసింగరావు :—ఇదివరకే యీ సంవత్సరం బడ్జెట్‌లో 15 కోట్ల రూ.లు కేటాయించబడింది. 8 కోట్లు తెలంగాణాకు, 4 కోట్లు రాయలసీమకు, మిగతా రెండుకోట్లలో ఒక కోటి రూ.లు ట్రయిబల్ వెల్‌ఫేర్ స్కీమ్సు క్రింద; 50 లక్షలు వంశధార ప్రాజెక్టుకు, 25 లక్షలు శ్రీకాకుళం, విశాఖ జిల్లాలలో ఉన్నటువంటి రెస్టోరేషన్ ఆఫ్ ది జమిందారీ టాంక్సుకు; ఇంకో 25 లక్షలు కోస్టల్ జిల్లాలో ఉన్నటువంటి బాక్‌వర్డు ఏరియాస్‌కు సదుపాయాలు కలుగజేయాలని రిజర్వులో పెట్టాము. దీనికి సంబంధించిన భోగట్టా సేకరించి తమ ముందర పెడతాను. ప్రతి జిల్లాలో వెనుకబడిన ప్రాంతాలు ఏవి, రాకపోకల సౌకర్యం, విద్యా సౌకర్యం, నీటి వసరులు, త్రాగునీటి సౌకర్యాలు లేనివి ఏవి— అన్నది మేము భోగట్టా సేకరిస్తున్నాము. తప్పకుండా అది మీ ముందర పెడతాను.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు :— ఆ 15 కోట్ల రూ.లు మన స్టేట్ ఫండ్ నుంచి ఎలాట్ చేశారా? లేక కేంద్రం నుండి యాంటిసిపేట్ చేస్తూ కాగితాలమీద యీ ప్రపోజల్స్ పెట్టారా? కోస్టల్ డిస్ట్రిక్ట్సులో ఏఏ ప్రాంతాలు బాక్‌వర్డ్ ఏరియాస్‌యో, లిస్ట్ అవుట్ చేశారా? ఆ లిస్టు చెబుతారా?

శ్రీ జె. వి. నరసింగరావు :—శ్రీకాకుళం, విశాఖ జిల్లాలు వెనుకబడినవి. కోస్టల్ జిల్లాలలో కూడ వెనుకబడిన ప్రాంతాలు ఉన్నవి కాబట్టి వాటిని ప్రత్యేకించి పరిశీలించి అక్కడి అవసరాలు తీర్చటానికి ప్రయత్నం చేస్తాము. దానికి 25 లక్షలు రిజర్వు చేశాము. ఈ 15 కోట్లు యీ సంవత్సరం తమరు ఆమోదించిన మన బడ్జెట్‌లోనే ఉంది.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు :—కోస్టల్ జిల్లాలలో ఏ ఏ ప్రాంతాలను బాక్‌వర్డ్ ఏరియాస్‌గా తమరు గుర్తించి ప్లాన్స్ తయారు చేశారు?

శ్రీ జె. వి. నరసింగరావు :— వంశధార ప్రాజెక్టు తీసుకొన్నాము. విశాఖ శ్రీకాకుళం జిల్లాలలో ఉన్న జమీందారీ టాంక్స్ రెస్టోరేషన్ కొరకు డబ్బు కేటాయించాము. ఏ ఏ జిల్లాలలో బాక్‌వర్డ్ ఏరియాస్‌గా ఏమి ఏమి ఉన్నవి అన్నవి పరిశీలిస్తున్నాము. వాటికొరకు ఖర్చు పెట్టటానికి 25 లక్షలు రిజర్వు చేశాము.

శ్రీ ఎస్. వేమయ్య (సర్వేపల్లి) :— రాయలసీమకు ఇంత అని, తెలంగాణాకు ఇంత అని స్పష్టంగా చెప్పారు. కోస్టల్ జిల్లాలలోకూడ బాక్‌వర్డ్ ఏరియాస్ ఉన్నవి. ఆ ప్రాంతాలనుకూడ ఇతర ప్రాంతాలతో సమాన స్థాయికి తేవటానికి యీ 25 లక్షలు చాలవు. ఇంకా ఎక్కువ డబ్బు కేటాయించి ఆ ప్రాంతాలను అభివృద్ధి పర్చటానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ జె. వి. నరసింగరావు :—ప్రతి జిల్లాలో ఏ ఏ ప్రాంతాలు బాక్‌వర్డ్ ఏరియాస్ అన్నది త్వరగా పరిశీలించి సత్వరంగా మీ ముందర పెడతాను. అందరికీ సమానమైన అవకాశం కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నది.

శ్రీ డి. వెంకటేశం ;— రాయలసీమ డెవలప్‌మెంట్‌కు ఒక మాస్టర్ ప్లాన్ తయారుచేశారా? చేస్తే దానిని టేబుల్‌పైన పెడతారా?

శ్రీ జె. వి. నరసింగరావు :— తయారవుతున్నది.

శ్రీ వి. సత్యనారాయణస్వామి (పొదిలి): —కోస్టల్ జిల్లాలలో వెనుకబడిన ప్రాంతాలుగా నిర్ణయించటానికి ఇంకా విచారణ జరుపుతాము అంటున్నారు. అది ఏ ఏజన్సీద్వారా జరుపుతారు? ఎపుడు జరుపుతారు?

శ్రీ జె. వి. నరసింగరావు :—త్రాగే నీటి సౌకర్యాలు లేక, రాకపోకలు లేక, నీటి వనరులు లేకుండా ఉన్నపరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, ఆ బాక్ వర్డ్ ఏరియాస్ ఏవి అని ఒక నిర్ణయానికి వచ్చినతర్వాత యీ సంవత్సరం కేటాయించిన 25 లక్షలు ఉపయోగించవచ్చును. వచ్చే బడ్జటులో దానికి ఇంకా ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉన్నది.

శ్రీ కె. మునుస్వామి (సత్యవీడు) :—మద్రాసు స్టేటులో ఉండి ఎక్కువ శ్రద్ధ చూపించకుండా ఉన్నటువంటి నెల్లూరు జిల్లాలో ఉన్న కోస్తా ప్రాంతాలు చాలా బాక్ వర్డ్ లో ఉన్నవి. అక్కడ రోడ్ సౌకర్యాలు లేవు అక్కడ ఏరియాస్ రాయలసీమకంటె అధ్వాన్నంగా ఉన్నవి. ఆ ప్రాంతాలన్నీ రాయలసీమతో సమానంగా డెవలప్ చేయటానికి ఆలోచిస్తారా?

శ్రీ జె. వి. నరసింగరావు :—తప్పకుండా. అన్ని వెనుకబడిన ప్రాంతాలకు ఆ సౌకర్యం కల్పించటానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :— మంత్రిగారి సమాధానం చాలా జనరలైజ్‌గా ఉన్నది. దీనివల్ల రాష్ట్రంలో తగూవస్తుంది. ఒక సమగ్రమైన స్కీము ఇందుకు ప్రభుత్వ దృష్టిలో ఉంటే అది శాసన సభ్యులకు అందచేస్తారా? విశాఖ, శ్రీకాకుళం జిల్లాలు బాక్ వర్డ్ ఏరియాస్ అన్నారు. మిగతా జిల్లాలలో ఏవేవి బాక్ వర్డ్ ఏరియాస్ అని అంటున్నారు? అక్కడ ఏవేమి స్కీములు గవర్నమెంట్ దృష్టిలో ఉన్నవి?

శ్రీ జె. వి. నరసింగరావు :—ఈ సంవత్సరం ఇది ఆరంభం చేశాము. ట్రయిబల్ ఏరియాస్‌కు ఆంధ్ర ప్రాంతం అంతటికి ఒక కోటి రూపాయలు కేటాయించాము. శ్రీకాకుళం విశాఖజిల్లాలను వెనుకబడిన ప్రాంతాలుగా గుర్తించి అక్కడ వంశధార ప్రాజెక్టుకు 50 లక్షలు, టాంక్స్ రిపేర్సుకు 25 లక్షలు ఇవ్వబడినవి. మిగతా 25 లక్షలు వెనుకబడిన ప్రాంతాలు ప్రతిజిల్లాలో చూసి ఖర్చు పెట్టబడతాయి.

శ్రీ కె. బుచ్చిరాయుడు (కొవ్వూరు) :— రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయటానికి పథకాలు తయారు చేస్తున్నామన్నారు. ఈ వెనుకబడిన ప్రాంతాలన్నీ ఎన్ని సంవత్సరాలలో అభివృద్ధి చేస్తారు? దానికి మీ దగ్గర ప్లాన్ ఉన్నదా?

శ్రీ జె. వి. నరసింగరావు :—మొదట ఇదంతా లొకేట్ చేసి ఏమి ఏమి చేయాలన్నది నిర్ణయానికి వచ్చిన తర్వాత, మన రిసోర్సెస్ బట్టి ఎన్ని సంవత్సరాలలో పూర్తి చేస్తామన్నది నిర్ణయం చేసుకోవచ్చును?

శ్రీ వి. రామారావు (విజయనగరం) :—విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో కొన్ని లక్షలు కేటాయించామన్నారు. వంశాధార ప్రాజెక్టయే కాక మిగతా రంగాలలో కావలసిన అభివృద్ధికి ఏమీ కేటాయించలేదుకదా. దానిని గురించి ఏమీ చెప్పలేదు.

శ్రీ జె. వి. నరసింగరావు :—25 లక్షలు జమిందార్ టాంక్స్ రిపేర్ కొరకు కేటాయించాము.

### Missing of Cement from Godown Division at Vijayawada

923—

*1524 Q.—Sri R. Mahananda :—Will hon. the Deputy Chief Minister be pleased to state :

(a) whether it is a fact that the stock register of cement maintained by the Kesarapalli Buildings sub-division of the Food Grains Godown Division, Vijayawada, was found missing in March, 1967 ;

(b) if so, how much quantity of cement was entered into the stock register ;

(c) whether any investigation has been made by the superior officers, to detect the actual shortage of cement ;

(d) if so, how much deficit was detected and the cost of the cement not accounted for ; and

(e) who is responsible for this ?

Sri J. V. Narasinga Rao :—(a) Yes, Sir.

(b) 34,656 bags.

(c) Yes, sir. By the Executive Engineer and Superintending Engineer, Food Grains Godown Circle.

(d) 13 bags and the cost of the cement is Rs. 151-25 paise.

(e) The following three Section Officers are responsible :

(i) Sri S. Satyanarayana Murthy Supervisor.
(ii) Sri K. Babu Rao, -do-
(iii) Sri V. G. Basavacharyulu -do-

శ్రీ ఆర్. మహానంద :—ఈ స్టాక్ పోయిన దానికి విలువ ఎంత ? ఫలానా వారు రెస్పాన్సిబుల్ అన్నారు. వారి మీద ఏదైనా మీరు కేసు పెట్టటానికి ప్రయత్నం చేస్తున్నారా ? లేక డిపార్టుమెంటల్‌గా ఏదైనా చర్య తీసుకొన్నారా ?

శ్రీ జె. వి. నరసింగరావు :—ఎకౌంట్ సరిగా పెట్టలేదని వారిపైన నేరారోపణ ఉన్నది. ఆ డబ్బు అంతా వారి దగ్గర నుండి డిపోజిట్ చేయించుకోబడింది. ఆ మొత్తం 161 25 పైసలు.

### Tetting up a Gmerseas Communication Tower at Hyderabad

924—

*1960 Q.—Sri P. O. Satyanarayana Raju (Yemmiganur) :—Will hon. the Deputy Chief Minister be pleased to state ;

(a) whether it is a fact that overseas communication tower is likely to be set up at Hyderabad; and

(b) if so, when is it likely to be set up?

Sri J. V. Narsinga Rao :—(a) No. Sir, But there is a proposal to construct a Micro-Wave tower at Hyderabad by the Indian Telephone Department which is meant for internal communication only.

(b) The micro-wave system is likely to be commissioned in two years' time.

Sri G. Sivayya :—There is a micro-wave station at Tirumala Hills constructed by the railways. Could this Government utilise the services of that station ?

Sri J. V. Narsinga Rao :— The question of State Government preparing any such plan does not arise. All this is done either by railways or the Telephone Department of the Government of India.

### ACQUISITION OF LAND IN MINDI VILLAGE FOR RAILWAY LINE

925 —

*1901 Q.—Sri P. Sanyasi Rao (Visakhapatnam):—Will hon. the Deputy Chief Minister be pleased to state :

(a) whether lands have been acquired for railway line, from the ryots of Mindi village, Visakhapatnam taluk ;

(b) whether the Railway authorities are empowered to lay the railway line without acquiring those lands ;

(c) whether they have paid the compensation to the ryots, if not, the reasons why it has not been paid ; and

(d) whether the Government will examine it and see that the ryots are not put to loss in this regard ?

Sri J. V. Narsinga Rao :—(a) Not yet, Sir. Some lands were proposed for acquisition for laying Railway Industrial Siding in Mindi village, but the process of acquisition is not yet complete.

(b) No, Sir;

(c) The compensation for the lands was not paid to the ryots because the award under the provision of Land Acquisition Act has not been passed.

(d) The ryots will not be put to any loss as componsetion for the lands acquired will be paid to the Ryots under section 23 of the L. A. Act and interest will also be paid to them under section 34 of the Land Acquisition Act in respect of those lands which are deliverd prior to actual passing of the award.

శ్రీ పి. సన్యాసిరావు :— ఈ భూమి తీసుకోలేదని ఒకప్రక్క, తీసుకొన్నాము, ఇంటరెస్టుతో కూడ ఇస్తామని మరొకప్రక్క మంత్రిగారు అన్నారు. ప్రభుత్వం చట్టప్రకారం అక్విజిషన్ లేకుండా భూములు రైల్వే వారికి అప్పగించి ఇప్పటికే పనిప్రారంభించి, రైతులకు పంట నష్టము కలుగజేయుటం న్యాయమా? మంత్రిగారు దయచేసి దీనికోసం ఒక ఆఫీసర్ ను నియమించి ఎక్విజిషన్ లేకుండానే రైల్వే డిపార్టుమెంట్ వారు ఆక్రమించారా, లేదా, అన్నది పరిశీలన చేయిస్తారా ?

శ్రీ జె. వి. నరసింగరావు :— ఆక్రమించే ప్రశ్న లేదు. నలుగురు రైతులు కన్ సెంట్ స్టేట్ మెంట్ ఇచ్చారు. 2 ఎకరాలు 26 సెంట్లు ; రైల్వే వారి ఆధీనంలో ఇవ్వటానికి సిద్ధముయినారు.

శ్రీ పి. సన్యాసిరావు :— మొత్తం 40 మంది రైతుల యొక్క భూమిని ఆక్రమణ చేసి రైలుకట్ట వేయడం జరుగుతున్నది. మంత్రిగారు లేదని అంటున్నారు. 4 గురు రైతులయొక్క 2 ఎకరాల భూమిలో రోడ్ వేశామంటున్నారు. ఇది న్యాయమా ?

శ్రీ జె. వి. నరసింగరావు :— వారి కన్ సెంట్ లేనిదే ఆక్రమించుకొనే పద్ధతిలేదు.

శ్రీ పి. సన్యాసిరావు :— దానిమీద కలెక్టర్ దగ్గరకు కూడా వెళ్ళటం జరిగింది.

శ్రీ జె. వి. నరసింగరావు :— నాకు వచ్చిన రిపోర్ట్ ప్రకారంగా నేను మనవి చేస్తున్నాను. 40 మంది ఉన్నారా అన్నది తెలుసుకోమంటే తెలుసుకొంటాను.

మిస్టర్ స్పీకర్ :— ఆ మేటర్ ఎంక్వయిర్ చేయండి.

శ్రీ కె. గోవిందరావు :— కన్ సెంట్ స్టేట్ మెంట్ లేకుండా తీసుకొనే పద్ధతి లేదంటున్నారు. ఆ పద్ధతి ఉంది. పెండింగు ది ఎక్విజిషన్ అండ పాసింగు ఆఫ్ ది ఎవార్డు కొంత ఫిక్స్ అమౌంట్ చెల్లించడము, అట్లు తీసుకోవడము అన్నది మన లాండ్ ఎక్విజిషన్ యాక్టు ప్రకారం జరుగుతున్నది. అక్కడ అట్లాంటిది ఏమైనా చేశారా ? ఏ పద్ధతిలో ఉన్నదో కొంచెం ఎంక్వయిరీ చేస్తారా ?

శ్రీ జె. వి. నరసింగరావు :— ఆ నలుగురి పేర్లు కూడా ఉన్నవి. వారు కన్ సెంట్ స్టేట్ మెంట్ ఇచ్చారు. దానితర్వాత 2 ఎకరాల 26 సెంట్లు మాత్రం వారిదగ్గర తీసుకొన్నారు.

CONSTRUCTION OF ROADS BY T. P. GUDEM SAMITHI ON THE EVE OF BADSHAH KHAN'S ARRIVAL

926—

*1716 Q.—Sri T. Satyanarayana Rao :— Will the hon. Minister for Panchayati Raj be pleased to state:

(a) whether a road was constructed on the eve of Badshah Khan's arrival, to Chinagindra Kolan village by Tadepalligudem panchayat samithi, West Godavari district;

(b) what is the estimated expenditure for the road;

(c) whether that road was really constructed?

The Minister for Panchayat Raj (Sri T. Ramaswamy) :— (a) No Sir.

(b) & (c) Do not arise.

TELUGU PUBLICATIONS BY SAHITYA AKADEMY

927—

*937 Q.—Sri Vavilala Gopalakrishniah (Satterapalli) :— Will the hon. Minister for Education be pleased to state:

(a) what are the Telugu publications printed in Telugu by the Sahitya Akademy during the Calender years 1967-68 and 1969 and the number of copies of each publica-tion; and

(b) whether there are any arrears to be collected and if so, from whom and how much in each case?

The Minister for Education (Sri P. V. Narasimha Rao :— (a) and (b) : — A statement showing the details of the Telugu publications printed by the Andhra Pradesh Sahitya Akademy the No. of copies printed, the names of the sundry debtors from whom the arrears are due to the Akademy etc. is laid on the table of the House.

STATEMENT LAID ON THE TABLE OF THE HOUSE

Vide Answer to L. A. Q. No. 937 (Starred) [*927]

List of the Telugu Publications of the Andhra Pradesh Sahitya Akademy Puolished during the years 1957-68, 1968-69 and 1969-70.

1967-68

| Sl. No. | Name of the publication | No. of copies printed. |
|---|---|---|
| 1. | 2. | 3. |
| 1. | Amukta Malyada | 2,000 |
| 2. | Kavikarna Rasayanam | 2,000 |
| 3. | Shrungara Sakuntalam | 2,000 |
| 4. | Sarangadhara Charithara | 2,000 |
| 5. | Shrungara Naishadham | 2,000 |
| 6. | Kalapurnodayam | 2,003 |
| 7. | Ramabhyudayam | 4,003 |
| 8. | Yayati Charithra | 2,000 |
| 9. | Anirudha Charithara | [illegible],000 |
| 10. | Rajasekhara Charithra | 4,003 |
| 11. | Valmiki Charithra | 4,000 |
| 12. | Nrusimhapuranam | 4,000 |
| 13. | Nirvachanothararamayanam | 4,000 |
| 14. | Vikramarka Charithra | 4,000 |
| 15. | Telugu Nighantu | 3,009 |
| 16. | Moulanarumi Masnavi | 1,000 |
| 17. | Sahityopanyasamulu-VII | 1,000 |
| 18. | Vemana Padyalu (verses of Vemana) | 1,000 |
| 19. | Andhra Rachayitrula Samachara Soochika | 1,000 |

1968-69

| Sl. No. | Name of the Publication | No. of copies printed |
|---|---|---|
| 1. | Sasanapadakosham | 1,000 |
| 2 | Ghatikachalamahatyam | 1,000 |
| 3. | Srimahabhagavatham (Registered) | 2,000 |
| 4. | Mandalikavarithipadakosham (Vasthu)-IV | 500 |
| 5. | Sahityopanyasamulu-VIII | 1,001 |
| 6. | Kathamandaram | 2,000 |
| 7. | Sahityopanyasamulu-IX | 1,030 |
| 8. | Sasaswatha Murthulu | 3,000 |
| 9. | Meerza Ghalib | 1,000 |
| 10. | Kumara Sambhavam | 4,000 |
| 11. | Sataka Sampatam-II | 4,000 |
| 12. | Harvilasam | 4,000 |
| 13. | Sri Kalahasthi Mahatmyam | 4,000 |
| 14. | Harivamsham-I | 4,000 |
| 15. | Harivamsham-II | 4,000 |
| 16. | Bhaskara Ramayanam-I | 4,002 |
| 17. | Bhaskara Ramayanam-II | 4,004 |
| 18. | Basavapuranam | 4,000 |

1969-70

| | | |
|---|---|---|
| 1. | Bhojarajeeyam | 4,000 |
| 2. | Sthothralahari | 4,000 |
| 3. | Saraswatha Vyasalu-I | 2,000 |
| 4. | Saraswatha Vyasalu-II | 2,000 |
| 5. | Saraswatha Vyasalu-III | 2,000 |
| 6. | Ghatikachala Mahatyam (revised) | 2,000 |
| 7. | Andhra Rasagangadharam | 1,000 |
| 8. | Gandheeyam | 2,000 |
| 9. | Mahatmudu Mahila | 1,000 |
| 10. | Ghalib Gajallu | 1,000 |
| 11. | Kavya Swaroopam | 1,005 |

| Sl. No. | Name | Amount due to the A. P. Sahitya Akademy as on 1-6-1970. |
|---|---|---|
| | | Rs· np. |
| . | Andhra Saraswatha Parishath, Hyderabad | 3,667–45 |
| 2. | Andhra Pradesh Book Distributors Secunderabad | 1,380–40 |
| 3. | Venkatrama & Co., Hyderabad | 0–76 |
| 4. | Venkatrama & Co., Tirupathi | 1,226 65 |
| 5. | Venka rama & Co., Chittoor | 642–98 |
| 6. | Venkatrama & Co., Vijayawada | 1,804–18 |
| 7. | Venkatrama & Co. Guntur | 1;558 75 |
| 8. | Sri Parameswara Publications, Hyderabad | 279–61 |
| 9. | Tagore Publiching House, Hyderabad | 1,034 83 |
| 10. | Triveni Publishers, Machilipatnam | 320–45 |
| 11· | Book Lovers Pvt· Ltd. Guntur | 745·80 |
| 12. | Gupta Brothers, Visakhapatnam | 591–00 |
| 13. | Kalahasthi Thammarao and Sons Rajahmundry | 213–45 |
| 14· | Telugu Bhasha Samithi, Hyderabad | 144–58 |
| 15· | Special Officer, Post Graduate Centre Warangal | 33–00 |
| 16. | Assistant Acquisition Department Wisconsion, USA | 19·00 |
| | Total Rs. | 13,662–89 |

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇంత ఎరియర్స్ ఉండడానికి కారణం ఏమిటి ? వారికి అంతకుముందుగానే పుస్తకాలు యివ్వడానికి కారణం ఏమిటి ? కావాలన్న వారికి దొరకకపోవడానికి కారణం ఏమిటి ఇవి ఎక్కువ ధరలకు అమ్ముతున్నారని తెలిసినా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఎక్కువ ధరలకు అమ్మడం అనేది దాని డిమాండ్‌ను బట్టి ఉంటుంది. అందుకనే రిప్రింట్‌కు వచ్చినాయి. దాదాపు 15, 16 పుస్తకాలు రిప్రింటు చేయవలసినటువంటి పరిస్థితి వచ్చినది. చాల ఎక్కువ డిమాండు వాటికి యున్నది కాబట్టి రిప్రింటు కొరకు వారు ప్రయత్నం చేస్తూ ఉన్నారు, సన్‌డ్రి డెటర్స్, కొన్ని లక్షలు వ్యాపారం జరుగుతున్నప్పుడు అక్కడక్కడ 1000, 1500 అట్లా ఉన్నాయి. ఒక ఆంధ్ర సారస్వత పరిషత్ హైదరాబాద్ మాత్రం రు. 3,600 లు బాకీ రావలసియున్నది. తక్కినవన్నీ చిన్న చిన్న మొత్తాలు. అవి కూడ తొందరగా వసూలు చేయడానికి మేము ప్రయత్నం చేస్తున్నామని అకాడమి వారు చెప్పారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఒకటి రెండు రూపాయల పుస్తకాలు. పాప్యులర్‌గా వేసిన పుస్తకాలు సాధారణంగా యితర పబ్లికేషన్స్ అయితే 5 రూపాయలు 10 రూపాయలు అయ్యేటటువంటి పుస్తకాలు ఉన్నాయి. అందువల్ల వారు కాని మార్కెటులో లేకుండా వీళ్లు ఎక్కువ ధరకు అమ్మేసి డబ్బు పంపించడం లేదు. ఇది నా కంప్లయింట్ దాని విషయము ఏమి చెపుతారు ? ప్రోపర్ ఎడిషన్సు వేయడం మంచిదే, ఇంకా వేయాలని కోరుతున్నాను. కాని డిస్ట్రిబ్యూషన్ వచ్చేటపటికి హోర్డ్ చేస్తున్నారు. అది ప్రమాదంగా యున్నది,

శ్రీ పి. వి. నరసింహారావు :—ఇది రెండు వేల కాపీలు వేయడం చాలదు అనే విషయం తేలింది. రిప్రింటు చేయబోతున్నారు. చాల ఎక్కువ కాపీలు వేయడానికి ప్రయత్నం చేయాలని నేను కూడ చెప్పాను. Out of 35 as many as 30 books are now requiring repaint. కాపీలు ఎక్కువ వేయండి అని చెప్పాను. వారు చెప్పినట్లు ఒక్కొక్కటే గుత్తాధి పత్యంలాగా అంతా కొనేది తరువాత దానిమీద ప్రొఫిటీరింగు చేయకుండా వేరు వేరు బుక్ సెల్లర్స్‌కు యివ్వడానికి ప్రయత్నం చేయమని చెప్పాము.

శ్రీ కె. మునుస్వామి :—ఈ అకాడమి, ఈ లిస్టు చూస్తూ ఉంటే ఓల్డ్ బుక్స్‌నే ప్రింటు చేయడానికి అవకాశం ఉండేటట్లు కనబడుతున్నది. ప్రస్తుతం డెవలప్ అవుతున్నటువంటి సైంటిఫిక్ యుగంలో వాటికి అనుగుణ్యమైన బుక్సు తెనిగించి, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు రచించి అందచేయడానికి ఆలోచన చేస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఇది ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమి. ఆంధ్ర ప్రదేశ్ అకాడమి ఆఫ్ సైన్సెస అని వేరే యున్నది. వారు అటువంటి పుస్తకాలు ప్రచురిస్తూ యున్నారు.

శ్రీ పి. నరసింగరావు :—ఇందులో తెలుగు నిఘంటువు కూడ సాహిత్య అకాడమి వారు ప్రచురించినట్లు ఉన్నది, తెలుగును అధికార భాషగా ఏర్పరచుకొన్నాము. కనీసం శాసనసభ్యులకు అయినా ఈ నిఘంటువులు ఫ్రీగా సప్లయి చేసే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—అది అకాడమి వారు చేయరు. గవర్నమెంటు తరఫున సబ్సిడైజ్ చేసి యివ్వాల్సిందే ననుకుంటాను.

That we shall consider.

శ్రీ సి. వి. కె. రావు :—స్తోత్రాలహారి అని ఒక పుస్తకం అచ్చు వేశారు. మన బ్రహ్మానంద రెడ్డిగారి గురించి ఏమైనా స్తోత్రాలు యిందులో వ్రాయించారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—నేను చూడ లేదు. బహుశ పరబ్రహ్మాన్ని గురించి అయి ఉంటుంది.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు:— పబ్లికేషన్ కాపీస్ అన్ని మన లెజిస్లేటివ్ లైబ్రరీకైనా ఉచితంగా యిస్తున్నారా?

Sri P. V. Narasimha Rao :— We have got all the publications of the Academy.

Dr. T. V. S. Chalapathy Rao:— Are they available in the Library, Sir?

Sri P. V. Narasimha Rao: — Yes.

శ్రీ వి. సి. కేశవరావు (సంతనూతలపాడు):— తెలుగు అకాడమీ పబ్లిష్ చేసే పుస్తకాలు కాలేజెస్‌కు ఎడ్యుకేషనల్ యిన్‌స్టిట్యూషన్స్‌కు చవక రేటులో యిస్తున్నారా?

శ్రీ పి. వి. నరసింహారావు: —తెలుగు అకాడమీ కాదు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ గురించి ప్రశ్న. తెలుగు అకాడమీ వేరు. దానినిగురించి వేరే ప్రశ్న అడిగితే వివరాలన్నీ చెపుతాను.

శ్రీ కె. ప్రభాకరరావు (అమలాపురం):— సి. వి. కె. రావుగారు బ్రహ్మానందరెడ్డిగారి స్తోత్రం ఉన్నదా అంటున్నారు. కనీసం సి. వి. కె. రావుగారి స్తోత్రం అయినా పెట్టించడానికి మంత్రిగారు ప్రయత్నం చేస్తారా?

(No Answer)

శ్రీ ఎస్. వేమయ్య: —13 వేల వరకు యున్నది మరిఎక్కువగా యున్నది మూడువేలు ఒకఐటమ్, నాలుగువేలపై మించినటువంటి అయిటమ్స్ ఉన్నాయి. హుూక్ అమౌంట్‌ను అయినా రియలైజ్ చేయడానికి— what are the steps that have been taken so far?

శ్రీ పి. వి. నరసింహారావు:— చాలతొందరగా రాబట్టుకోడానికి ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. The exact steps that they have taken, I have not got the information with me.

REGISTRATION OF GRADUATES BY ANDHRA UNIVERSITY

928—

*842 (1725 (P) Q:- Sri K. Prabhakara Rao :— Will the hon. Minister for Education be pleased to state:

(a) how many applications for enrolment as registered graduates were received by the Andhra University for the recent Senate elections and of them how many were rejected and the reasons for their rejection;

(b) whether the University authorities intimated the reasons for rejection to the applicants; and

(c) whether it is possible to scrutinise and publish the 13,000 names in alphabetical order within one day?

Sri P. V. Narasimha Rao :— (a) 17,764 applications were received by the Andhra University. 5,39) applications were rejected. The following types of applications were rejected.

(1) Applications from persons who have not graduated from the Andhra Univerity.

(2) Applications from persons who have already been enrolled as registered graduates of the Andhra University.

(3) Applications which were defective and not in the manner prescribed.

(4) The applications received after due date i. e. after 30-4-69 were not considered for registration and inclusion in the lists prepared.

(b) The University did not intimate the applicants the reasons for rejection as it was not obligatory on the part of the University to intimate the applicants the reasons for the rejection of their applications in view of the fact that no registration fee was collected from

them. The applicants are at liberty to verify their names registered or not in that of registration graduates made available for verification in the University Office dur-ing working hours.

(c) The said applications were rceived during the course of the months of March and April 1969 and also after the prescribed date. As I said they were not accepted. They were scrutinised and registered as and when they were received until 30-4-69 and the lists (two lists) were prepared and made available for verification or for sale as required under statutes. The work was completed by the employees by putting in extra hours and bv appointing additional staff.

శ్రీ కె. ప్రభాకరరావు:— ఇప్పుడు అప్లికేషన్స్ రిసీవ్ చేసుకొన్న తరువాత యింటిమేట్ చేయవలసిన డ్యూటీ యూనివర్శిటీకి లేదు అంటున్నారు. Whether it is rejected or accepted. అక్నాలెడ్జ్ చేయడం లేదంటున్నారు. ప్రొసీజరు ఫ్యూచర్‌లోనైనా రిజక్టు చేసిన అప్లికేషన్స్ Reasons for rejecting the applications· యింటిమేట్ చేయడానికి ప్రయత్నం చేస్తారా? అవసరం అయితే రిప్లయి పెయిడ్ కవర్ పంపించమని అడగండి.

శ్రీ పి. వి. నరసింహారావు:— మా బాధ్యత కాదు. మేము ప్రీ వసూలు చేయలేదు వాళ్లదగ్గర. మాకేమి సెల్ఫ్ అడ్రస్‌డ్ స్టాంప్స్ పంపించలేదు అని చెప్పారు. సభవారి అభిప్రాయం అలా ఉన్నట్లయితే— we will communicated it to the Univerisity.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— ఆంధ్ర యూనివర్శిటీ గ్రాడ్యుయేట్స్‌కు మాత్రమే కావాలన్నట్లుగా చెప్తున్నారు. ఆంధ్ర యూనివర్శిటీ ఏర్పడ్డప్పుడు ఒక రెగ్యులేషన్ యున్నది. ఆంధ్ర యూనివర్శిటీ ప్రదేశాలలో ఉన్నటువంటి ఏ గ్రాడ్యుయేట్ అయినా సరే అతను రిజిష్టర్ చేసుకున్నట్లయితే He will become a registered graduate అని యున్నది. ఆ విధంగా అనేక మంది చేశారు. ఇప్పుడు క్రొత్తగా క్లాజు మార్చారా?

శ్రీ పి. వి. నరసింహారావు:— According to the present Statute. ఆంధ్ర యూనివర్శిటివారినే రిజిష్టర్ చేస్తాము అన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— లేదు. అవి కనుక్కొని వెరిఫై చేయండి.

శ్రీ పి. వి. నరసింహారావు:— వెరిఫై చేసుకుంటాము. 409 applications of persons who have not graduated from the Andhra University have been rejected· We will check up again whether this rejection is correct.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు:— 17 వేల మంది వెరిఫై చేసుకొనడానికి వాల్తేరులో ఉన్న యూనివర్శిటీ ఆఫీసుకు వెళ్ళి చేసుకోవాలని అంటున్నారు. యిన్‌క్లూడ్ అయినది లేనిది. ప్రతి తాలూకా ఆఫీసులో ప్రొవిజనల్ లిస్ట్ పెడితే దానిని వెరిఫై చేసుకొనడానికి అవకాశం ఉంటుందిగాని, ఎక్కడో డిస్టెంట్ ప్లేస్‌లో ఉన్నవారు వెళ్ళడానికి సాధ్యం కాదు. అది ఆలోచిస్తారా? జిల్లా వారీగా అల్ఫబెటికల్ ఆర్డర్ గా రిజిష్టర్డు గ్రాడ్యుయేట్స్ లిస్టు ప్రకటిస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు :— ఇందులో నేను ఆలోచించేది గాని, ఆలోచించి ఏమి లేదు. All these suggestions will be communicated to the University.

### CHILLING PLANT AT TIRUPATHI

929—

* 1456 (F) Q.—Sarvasri Agarala Easwara Reddy (Tirupathi), T.C. Rajan and Y. Venkata Rao (Vemur):—Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether the Government is contemplating to locate a chilling plant or cold storage Plant at Tirupathi in Chittoor district ; and

(b) whether the milk that is brought from Chittoor is getting spoiled for the lack of these facilities?

The Minister for Agriculture (Sri K. Venkataratnam):— (a) Yes, Sir The establishment of a Cold Storage Plant at Tirupathi is under contemplation.

(b) No, Sir.

(ఎ) అవునండి. తిరుపతిలో కోల్డ్ స్టోరేజ్ ప్లాంట్ స్థాపించాలని ఉద్దేశించబడింది.

(బి) లేదండి.

శ్రీ టి. సి. రాజన్ :— కోల్డ్ స్టోరేజ్ ప్లాంట్ తిరుపతిలో స్థాపిస్తామన్నారు. అది ఎప్పుడు స్థాపిస్తారు ? ఆ తరువాత, చిత్తూరు నుండి వచ్చే మిల్క్ చెడిపోవడం లేదు అంటున్నారు. కాని, కంప్లైయింట్స్ చాలా వున్నాయి. చిత్తూరు నుండి తిరుపతికి వచ్చేలోపల కన్స్యూమర్స్ పాలు చెడిపోతున్నవని కంప్లైయింట్ చేస్తున్నారు. మరొకసారి దీనిని విచారణ చేయిస్తారా ?

శ్రీ కాకాని వెంకటరత్నం :— కోల్డ్ స్టోరేజ్‌ని కట్టించమని మేము తిరుపతి దేవస్థానం వారిని అడిగాము. కోల్డ్ స్టోరేజ్ కట్టిస్తే, మేము పాలసీసాలు తీసుకువచ్చి దాస్తాం. దానివలన ప్రజలకు చాలా సౌకర్యంగా వుంటుంది అని చెప్పాము, వచ్చే సమావేశంలో ఆ విషయమై ఆలోచిస్తామని వారు చెప్పారు. రెండవది—పాలు చెడిపోవడమనే పదమే లేదు. చెడిపోతున్నవని ఎవరూ కంప్లైయింట్ చేయలేదు. అది యదార్థం కాదు. ఆ ప్లాంట్ వారిని గాని, పాల కమిషనర్ గారికి గాని, యిక్కడ నాకు గాని అటువంటిదేమైనా జరుగుతుంటే, కంప్లైయింట్ చేస్తే వెంటనే యాక్షన్ తీసుకుంటాము. పాలు ఎక్కడా చెడిపోవడం లేదు.

### ACCEPTANCE OF COW MILK IN THE INTEGRATED MILK PROJECT

930—

* 1456 (L) Q.—Sarvasri Agarala Easwara Reddy, T. C. Rajan & Y. Venkata Rao :—Will the hon. Minister for Agriculture be pleased to state ;

(a) whether it is a fact that most of the Milk accepted in the Integrated Milk Project is buffaloe's milk only ;

(b) if so, whether that represents the policy of the Government ;

(c) whether thare are any chances of accepting Cow Milk; and
(d) the calories ration of the cows milk and buffaloe's milk per litre ?

Sri K. Venkataratnam :—(a). (b) & (c) Though most of the milk being received in the milk shed areas of Vijayawada and Hyderabad is buffaloe's milk, yet genuine cow's milk is always accepted without restriction.

(d) In terms of caloric value 1.43 litres of cow's milk is equal to 1 litre of buffaloe's milk.

(ఎ) (బి) & (సి) విజయవాడ, హైదరాబాద్ పాల పథక ప్రాంతంలో చాలా వరకు గేదె పాలు తీసుకోవడం జరుగుతున్నప్పటికి, నిజమైన ఆవు పాలయితే ఏ మాత్రం అభ్యంతరం లేకుండా ఎల్లడూ తీసుకోబడతాయి.

(డి) కాలరీల విలువలో చెప్పాలంటే 1.43 లిటర్స్ ఆవుపాలు ఒక లీటర్ గేదెపాలకు సమానం.

శ్రీ టి. సి. రాజన్ :—గేదెపాలు ఎక్కువగా సరఫరా చేస్తున్నారు. పని పిల్లలకు ఆవుపాలు కావాలనే వారికి ప్రత్యేకంగా ఆవుపాలు సరఫరా చేయ డానికి ఏమైనా ఏర్పాట్లు చేస్తారా ?

శ్రీ కాకాని వెంకటరత్నం :— ప్రత్యేకంగా ఆవుపాలు కావాలని కోరినప్పుడు, విజయవాడలో గాని, హైదరాబాద్‌లో గాని దానికి సెపరేట్‌గా ఏర్పాటు చేస్తాం. కాని, ఒకటి రెండు లీటర్స్ కావాలంటే మాత్రం సప్లయ్ చేయలేము. మొత్తంగా కావాలంటే తప్పకుండా సరఫరా చేస్తున్నాం. ఆదే విధంగా కొన్నిచోట్ల హాస్పిటల్స్‌కు కూడా ఇస్తున్నాం.

శ్రీ మాలె వెంకటనారాయణ :—ఆవుపాలు వలెనే ఆవు నెయ్యి కూడా చాలా శ్రేష్ఠమైనది. ప్రత్యేకంగా ఆవు నెయ్యిని కూడా సరఫరా చేసే ఏర్పాట్లు చేస్తారా ?

శ్రీ కాకాని వెంకటరత్నం :—నెయ్యి విషయం మాత్రం చెప్పలేము.

శ్రీ యస్. వేమయ్య :—మంత్రిగారు జవాబు చెబుతూ, నిజమైనా ఆవు పాలు అయితే మాత్రం తీసుకుంటాము అంటున్నారు. నిజమైన ఆవుపాలు అనేది టెస్ట్ చేసిచూచుకోవచ్చునుగదా. నిజమైనా ఆవుపాలు కాదనుకుంటే తీసుకోకపోవచ్చును. టెస్ట్ చేసి అవి నిజమైనా ఆవుపాలో, కాదో తేల్చుకో వచ్చు. ఆ విచక్షణ ఎందుకు చూపుతున్నారు ?

శ్రీ కాకాని వెంకటరత్నం :— నిజమైనా ఆవుపాలు అంటే, చాలా మంది గేదెపాలు తీసుకొచ్చి, పల్చగా చేసి ఆవుపాలక్రింద అమ్మడానికి ప్రయత్నిస్తున్నారు ; ఎక్కువ ధర వస్తుందని కొంతమంది యీ పని చేస్తున్నారు.

అటువంటప్పుడు నిజమైన ఆవుపాలు అవునో కాదో మేము టెస్ట్ చేస్తాము. ఆవు పాలు అయితే ఎవరి వద్ద నుండి అయినా సరే తీసుకుంటున్నాము. కల్తీపాలు అయితే రిజెక్ట్ చేస్తున్నాము.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు :—ఎవరయినా కోరితే ఆవుపాలు సప్లయ్ చేస్తాం అంటున్నారు. అలాగాకుండా, మిల్క్ డిపోలవద్దనే ఆవుపాలు కూడా యిక్కడ అమ్మబడును అని ఒక బోర్డు పెడితే అవసరమైన వారు వచ్చి కొనుక్కుంటారు. విజయవాడలో కావాలంటే లంబాడిపేటలో వున్న మిల్క్ ప్రాజెక్టు ఆఫీసుకో, లబ్బిపేటకో వెళ్లాలి ; కనుక అటువంటి ఏర్పాటు చేస్తారా ?

శ్రీ కాకాని వెంకటరత్నం :—ఈ మధ్య ఒక పండుగకు కావాలంటే ఆవుపాలు సప్లయ్ చేశారు, రథసప్తమికి, అటువంటప్పుడు చేయవచ్చుగాని, రోజు కొని యివ్వాలంటే సాధ్యం కాదు. ఆవుపాలు గేదెపాలకంటే చాలా తక్కువ వస్తాయి కృష్ణాజిల్లాలో, హైదరాబాదు సెంటరుకు కొంచెం ఎక్కువ వస్తున్నాయి. కాని రెంటిని విడిదీని, ప్రత్యేకంగా ఆవుపాలు కావాలంటే యివ్వడం సాధ్యం కాదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇప్పుడు ఆవుపాలా, గేదె పాలా అనే సమస్య కూడా రాని పరిస్థితి వున్నదిగదా. వెన్న భాగం తీసివేస్తున్నారు. అది తీసివేసిన తరువాత యింక ఏపాలు అయినా ఒకటేగదా ?

శ్రీ కాకాని వెంకటరత్నం :—ఆవుపాలలో మూడు పై చిల్లరకంటే వెన్న భాగం ఎక్కువ వుండదు. గేదె పాలలో ఆరుపై చిల్లరవరకూ వుంటుంది ఆ విచక్షణ స్పష్టంగా కనబడుతుందని చెబుతున్నాను.

శ్రీ కె. అంజనరెడ్డి (హిందూపూర్) :—పాలు చిక్కగా కావడానికి చక్కెరకలుపుతూవుంటారు; ఆవుపాలుగా నమ్మించడానికి గేదెపాలలో నీళ్లు కలిపి పల్చగా చేస్తారు; ఇలా షుగర్ కలపడం, నీళ్లు కలపడం ఆడల్టరేషన్ క్రింద కు వస్తుందా ?

శ్రీ కాకాని వెంకటరత్నం :—వస్తుందండి. గౌరవసభ్యులు చెప్పి నట్లుగా జరుగుతూవుంటుంది. అటువంటి వాటిని పట్టుకున్నారు. వారి యొక్క పాలు కట్ చేశారు. వారికి పర్మిషన్ కూడా మళ్లీ యివ్వ లేదు,

శ్రీ పి. గున్నయ్య (పాతపట్టణం) :—పాలసొసైటీలు ఏర్పాటు చేసుకోవడానికి, ఆవులు గేదెలు కొనుక్కోవడానికి కొంచెం ఆర్థికంగా వున్నవారికే డబ్బు యిస్తున్నారు. పేదవారికి, హరిజనులకు యిందులో స్థానం లేదు. ఆవులు గేదెలు కొనుక్కోనడానికి పేదవారికి, హరిజనులకు కూడా అవకాశం కల్పిస్తే వారు కూడా చక్కగా బ్రతకడానికి తగిన మార్గం ఏర్పడుతుంది. ఆ పని చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ కాకాని వెంకటరత్నం :—ఆ విషయం ఆలోచిస్తున్నాం. అచరణలో కూడా పెట్టాము; వున్నవారు డబ్బుపెట్టి కొనుక్కోగలరు. వారు వ్యాపారం చేసుకోవచ్చు; ఏమీలేని, సెంటుభూమి కూడా లేనివారికి, 37 మందికి ఆ సొసైటీలో గేదెలు కొని యివ్వడం, 18 మందికి రెండెకరాలు వున్నవారికి, మొత్తం

50 మందికి సొసైటీ రిజిస్టర్ చేస్తున్నాం. దానిలో బీదవారికితప్ప, భాగ్యవంతు లెవరికీ అవకాశం యివ్వడం లేదు.

శ్రీ సి. వి. కె. రావు.—మంత్రిగారు ఆవుపాలు, గేదెపాల, సరఫరా విషయంలో ఏవిధమైన లోటూ చేయడం లేదు అంటున్నారు. నాకు డాక్టర్లు యిచ్చిన సలహాఏమిటంటే చంటిపిల్లలకు ముఖ్యంగా ఉబ్బుల రోగం వున్నవారికి, ప్రత్యేకంగా పాలసప్లయ్ విషయంలో మంత్రిగారు శ్రద్ధ తీసుకోదలచుకుంటే గాడిద పాలు కూడా సప్లయ్ చేయడానికి ప్రయత్నిస్తారా; ఉబ్బసరోగానికి గాడిద పాలు చాలా మంచిదని డాక్టర్ టి. యస్. మూర్తిగారు నాకు చెబుతున్నారు.

శ్రీ వి. సి. కేశవరావు:—మిల్క్ ప్రాజెక్టువారు ఆవుపాలు, గేదె పాలు కొంటున్నారు. కాని న్యూ ఎం ఎల్. ఏస్ క్వార్టర్సులో కేవలం టోన్డు మిల్క్ మాత్రమే యిస్తున్నారు. పౌడర్ మిల్క్‌తో చేసిన పాలు సప్లయ్ చేస్తున్నారు. కారణమేమిటో చెబుతారా?

శ్రీ కాకాని వెంకటరత్నం:—టోన్డు మిల్క్ యిస్తున్న మాటయదార్థమే. అందులో దాపరిక మేమీలేదు. పాలు తక్కువగా వున్నరోజులలో టోన్డు మిల్క్ కూడా కలిపి యిస్తున్నాం. విజయవాడలోను, హైదరాబాదులో, అన్నిచోట్ల ఆ విధంగా యిస్తున్నారు.

### AYACUT DEVELOPMENT ROADS IN DARSI TALUK

931—

* 1443 (E) Q.—Sri R. Mahananda:—Will the hon. Minister for Irrigation be pleased to state :

(a) whether it is a fact that the Central Goverement sanctioned two roads under Nagarjunasagar Project Ayacut Development in Darsi taluk, Ongole district in 1969-1970 ;

(b) if so, what are they and their estimated cost ;

(c) whether it is a fact that the Chief Engineer ; Nagarjuna-Sagar Canals issued stay orders for the execution of these roads before tenders are finalised ; and

(d) if so, at what stage these works stand and whether the Central grant is released ?

The Minister for Medium Irrigation (Sri R. Narapa Reddy):—(a) and (b) No, Sir. Only one road from Darsi to the main canal crossing near Kommalapalli, which lies within Darsi Taluk limits, has been sanctioned by the Goverment of India. Ministry of Food and Agriculture in their letter dated 2-2-1970. The estimated cost of this road is Rs. 4.90 lakhs.

(c) and (d) No, Sir. The Chief Engineer, Nagarjunasagar Canals has issued instructions to the Superintending Engineer concerned to go ahead with calling tenders based on the revised estimate furnished to Government of India, and keep them ready, so that no time will be lost in deciding tenders immediately after the sanction of Government of India is received. The works have been taken up after the sanction of the Government of India has been received.

The Central grant will be released on the basis of actual expenditure incurred on the scheme.

శ్రీ ఆర్. మహానంద :—దర్శి నుండి మార్కాపూరు రోడ్డు చేయడానికి మొదట మొదలుపెట్టారు. తరువాత. మధ్యలోనే ఆపేశారు. మార్కెటింగు ఫెసిలిటీస్ కల్పించాలంటే ముఖ్యమైన టౌన్సును కలపాలి. 70-71 వ సంవత్సరానికి గ్రాంటు కోరారా? ఈ సెంటరును మార్కాపూరు వరకూ పొడిగించడానికి ఆలోచన ఉన్నదా?

శ్రీ ఆర్. నారపరెడ్డి :—మొదట ఆ రోడ్డు 30 మైళ్ళవరకూ చేయాలని ఎస్టిమేటు తయారు చేయడమైనది. తరువాత ఇండియా గవర్నమెంటు నుంచి డెప్యూటీ సెక్రటరీ వచ్చి ఆ ప్రాంతం చూచినప్పుడు కొన్ని రోడ్లు సాగారు ఆయకట్టుకేపరిమితమైనవి కాబట్టి ఆయకట్టు ఏరియాకు సంబంధించి 11.75 మైళ్ళ వరకు మాత్రమే కన్ఫైన్ కావాలని చెప్పడం జరిగింది. ఆ ప్రకారం అంతవరకే చెయడం జరిగింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఆయకట్టు రోడ్డుకోసం సెంటరు డబ్బు యిచ్చిందంటున్నారు. ఆయకట్టురోడ్డుకు ప్రక్క రోడ్డువుంటే మానేస్తున్నామన్నారు. ఇంతవరకు నాగార్జునసాగరు ఆయకట్టు రోడ్డు క్రింద ఎంత ఖర్చు చేశాము? ఖర్చు చేస్తున్నారా లేక వుందని పాలసీమాత్రం బయటకు చెప్పడమేనా?

శ్రీ ఆర్. నారపరెడ్డి :—ఇండియా గవర్నమెంటువారు ఒక కోటి రూపాయలు శాంక్షను చేశారు. ఖర్చు చేశారు, ఆ ప్రకారం రోడ్డు పనులు జరుగుతున్నాయి.

## FORMATION OF SOUTHERN POWER GRID

932—

* 1477 Q.—Sarvasri P. O. Satyanarayana Raju and Vavilala Gopalakrishnayya :—Will the hon. Minister for Power be pleased to state :

(a) whether negotiations have been completed with the other Southern States for the formation of the Southern Power grid; and

(b) if so, when is it likely to be established ?

(TheMinister for Power) Sri V. Krishna Murthy Naidu :—The matter relates to the Andhra Pradesh State Electricity Board.

(a) and (b) The Southern Regional Power Grid is already formed. Certain Inter-State lines were already completednd somea more lines are proposed to be taken up during the IV Plan period to further strengthen the InterState ties to handlelarger quantities of power.

శ్రీ సి.హెచ్. వెంగయ్య :—ఆయకట్టు రోడ్లు టౌన్సుకు కనెక్షను యివ్వాలనే పాలసీపైన టేకప్ చేస్తున్నారు. మార్కాపూరు కర్నూలు జిల్లాలో ముఖ్యమైన స్థలం అని యిదివరకు డిసైడ్ చేసి ఎస్టిమేట్సు తయారు చేశారు

ఆ తరువాత ఆయినట్టుకే పంపెడం కావాలని ఋష్యుడు మంత్రిగారి సమాధానమునుబట్టి తెలుస్తోంది. ఇప్పుడు కాకుండా కొన్ని కనెక్ట్ అయ్యేటట్లు — మొదట ఎస్టిమేటు ప్రకారం మార్కాపురం కనెక్టు అయ్యేటట్లు రోడ్డు వేయడమును అమలు జరుపుతారా?

శ్రీ ఆర్. నారపరెడ్డి :— వీలున్నంతవరకూ ఇంపార్టెంటు సెంటర్సును కనెక్ట్ చేసే ఏర్పాటున్నది. అయితే ఇండియా గవర్నమెంటు ఆఫీసియల్సు వచ్చి చూచినతరువాత మార్కాపురం కలపడానికి వారు అగ్రీ కాలేదు. అందువల్ల అది ఆగిపోయింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— సదరన్ గ్రిడ్‌తో మదరాసు ఉన్నదా? ఉండేట్లయితే నైవెలి పవరు, మెట్టూరు పవరు ఇవన్నీ కలిసి యింటులోకి వస్తున్నాయా? లేక కొన్ని లైన్సు మాత్రమే తీసుకున్నారా? మైసూరు యీ గ్రిడ్‌లో వున్నదా? మనం దానినుండి ఎంతవరకు తీసుకొంటున్నాము?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :— ఎంత పవరు తీసుకుంటామనేది యీ ప్రశ్నలో లేదు. టామిల్‌నాడునుండి — చిత్తూరుకు 220 కె. వి. లైను ఒకటి కంప్లీటు అయినది. తరువాత మునిరాబాదు నుండి హంపి వరకూ — మైసూరు స్టేటులో 220 కె. వి. లైను కంప్లీట్ అయింది. అక్కడనుంచి 132 కె. వి. లైను స్టెప్ డౌను చేసుకొని కడపవరకూ తీసుకొంటున్నాము. ఫర్దర్‌గా 220 కె. వి. లైను ఒకటి ఎక్స్‌టెండు చేయాలని ఉద్దేశిస్తున్నాము. తరువాత రెండు లైనులు ప్రపోజల్సులో ఉన్నాయి. Extension of 220 K. V. Line from Hampi to Gooty and Kurnool and then to Srisailam and another Line Ennuru from Madras State to Nellore—220 K. V. line also is under proposals.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— వారు చెప్పేది గ్రిడ్ కాదు. ఒక స్టేటుకు మరొక స్టేటుకు దగ్గరలోవున్న లైన్సు గురించి చెబుతున్నారు వారు. ఇక్కడవున్న ఎలక్ట్రికల్ లైన్సు, అక్కడవున్న ఎలక్ట్రికల్ లైన్సు — మొత్తం పవరు ఒకటిగా చేసివుండి తక్కువగా వున్నచోట్లకు యివ్వడమనేది వున్నదా?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :— వారు సదరన్ గ్రిడ్ ఫారమయినదా లేదా అన్నారు. ఎప్పుడు ఎస్టాబ్లిష్ అయింది అన్నారు. దానికి సంబంధించిన సమాధానం యిచ్చాను. మైసూరు, మదరాసులనుండి మన స్టేటుకు యింటర్ స్టేటు లైన్సు ఉన్నాయి. ఫర్దర్‌గా ఎక్స్‌టెండు చేస్తున్నామని చెప్పాను. వారికి యింకా ఏమైనా కావాలనుకుంటే వేరే ప్రశ్న వేస్తే చెబుతాను.

శ్రీ జి. సుబ్బరామిరెడ్డి (కాళహస్తి) :— మన రాష్ట్రంలో ఎన్ని మెగావాట్సు ఎలక్ట్రిసిటీ ఉత్పత్తి అవుతోంది? ఎంత కన్జూమ్ అవుతోంది?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :— 580 మెగావాట్సు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతోంది.

శ్రీ టి. ఎన్. మూర్తి :— గోపాలకృష్ణయ్య గారడిగిన ప్రశ్నకు సరైన సమాధానం రాలేదనుకుంటాను. సదరన్ గ్రిడ్ ఫారమయిన ఉద్దేశమేమిటి?

విద్యుచ్ఛక్తి అన్నిచోట్లనుంచి అన్నిచోట్లకూ—ఎక్కడ తక్కువగావుంటే అక్కడకు రావాలనికదా. ఎటామిక్ పవరు, నైవెలి, కేరళలో యిడికీ ప్రాజెక్టు—యివన్ని ఉన్నాయి. విద్యుచ్ఛక్తి ఎక్కడ లేకపోయినా పంచడానికి అన్నిటికీ కలిపి ట్రాన్స్మిటింగు లైనులు వేస్తున్నారా ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—ఆ ఉద్దేశంతోనే 64 ఫిబ్రవరిలోనే సదరన్ గ్రిడ్—రీజినలు ఎలక్ట్రిసిటీ బోర్డు ఫారం అయింది. అప్పటినుంచీ వారు కంప్లీట్ చేసిన రెండు లైనులు మనవి చేశాను. మైసూరునుంచి ఒకటి, మదరాసునుంచి ఒకటీ మన స్టేటుకు యింటర్ స్టేట్ కనెక్షన్సు అయినవి. ఇంకా రెండు లైనులు ప్రోగ్రెసులో వున్నాయని మనవి చేసాను.

శ్రీ జి. సుబ్బరామిరెడ్డి :—మదరాసులో 5 వేల మెగావాట్సు విద్యుచ్ఛక్తి ఖర్చు అవుతోందంటే మన రాష్ట్రంలో 500 అంటున్నారు. ఇంత తక్కువగా వుండడానికి కారణం ఏమిటి ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—అది యీ ప్రశ్నలో లేని విషయం.

ANDHRA PRADESH STATE WAREHOUSING CORPORATION

933—

* 1708 Q.—Sarvasri A. Madhava Rao, V. Rama Rao (Secunderabad Cantonment) and C. Janga Reddy (Parkal) :—Will the hon. Minister for Marketing be pleased to state :

(a) whether the Board of Directors of the Andhra Pradesh State Warehousing Corporation has passed a resolution in regard to the scrutiny of technicol sanction, admissible sanction and doing away with tenders for certain small works in its meeting held on 12-12-1963 ;

(b) whether it was proposed by the Corporation that the works relating to maintenance and repair upto Rs. 10,000 could be taken up and carried out through an agency and that the Construction Engineer be given power to accord technical sanction for works upto Rs. 1,000 and powers for admieistrative sanction upto Rs. 7,500 by the Managing Director; and

(c) whether it is a fact that a large number of works were under taken by the Corporation without obtaining technical sanction of the Chief Engineer (Highways) who is the competent authority for technical sanction of all projects over Rs. 1,000 ?

(The Minister for Marketing) Sri Ramachandra Rao Kalyani:—
(a) Yes, Sir.

(b) Yes, Sir.

(c) Out of 54 works costing Rs. 23,06,072 technical sanction for estimates of 25 works costing Rs. 1,17,558 was given by the construction Engineer of the Corporation. These works related to approach roads, barbed wire fencing and repairs which had to be undertaken without delay. In 21 of the 25 cases the estimate was above Rs. 1000/-.

శ్రీ ఎ. మాధవరావు :—ఇప్పుడు వేయి రూపాయలు శాంక్షను వుంటే చీఫ్ ఇంజనీరు పర్మిషను కావలసివస్తే కొన్ని లక్షలు డాక్టేటట్లుగా నామినేట్ చేసేసందర్భంలో ఎంతనష్టంవచ్చింది, ఎంతలాభం వచ్చింది? పర్మిషను ఎవరిచ్చారు.

శ్రీ రామచంద్రరావు కళ్యాణి :— పర్మిషను యివ్వలేము. ఎమర్జన్సీలో యింపార్టెంటు పర్కస్ తీసుకున్నారు. ఒక్కొక్కసారి గోడౌన్సులీకేజి అవుతూ వుంటాయి. శాంక్షను తీసుకోవాలంటే రెండు మూడు నెలలవుతుంది. ఈ లోపల ఆ సరుకుకి నష్టం వస్తుంది. ఆ కార్పొరేషను డామేజస్ కట్టవలసి వస్తుంది. ఇటువంటివి 21—25 కేసులు మాత్రమున్నాయి. అవికూడా మేనేజింగు కమిటీలో అథారిటీ తీసుకోవాలని చెబుతున్నాము. ఇది ప్రపోజలులో వున్నది.

శ్రీ ఎ. మాధవరావు :—ఎన్ని కేసులలో శాంక్షను లేకుండా తీసుకున్నారు ? ఆ మొత్తమెంత ?

శ్రీ రామచంద్రరావు కళ్యాణి :—25 కేసులున్నాయి ?

Laying of internal roads :—

Madannapet .. Rs. 3,500

Jaggayyapet .. Rs 6,000 etc.

Like that there are 25 cases.

శ్రీ ఆర్. మహానంద :—25 కేసులు అన్నారు. ఎమర్జన్సీ పర్పసెస్ కోసం పైనుంచి శాంక్షను లేకుండా చేశామన్నారు. రోడ్సు వేయడంలో కూడా ఎమర్జన్సీ ఏమి ఉంటుంది

శ్రీ రామచంద్రరావు కళ్యాణి :—ఎప్రోచ్ రోడ్సు వుంటాయి. ట్రాన్సుపోర్టుకు యిబ్బంది అయినప్పుడు రిపర్సు అవుతూ వుంటాయి.

శ్రీ డి. వెంకటేశం :—మిస్ మేనేజిమెంటు జరిగిందని రిపోర్టు ప్రభుత్వానికి వచ్చిందా ? వస్తే దర్యాప్తు చేశారా ?

శ్రీ రామచంద్రరావు కళ్యాణి :—ఇటువంటి కేసులు యింతవరకూ మాకు రిపోర్టు కాలేదు.

### JANJAVATHI DAM IN PARVATIPURAM TALUQ.

934—

* 1055 Q.— Sri S. Pratapa Rudraraju (Nagur) :—Will the hon. Minister for Medium Irrigation and Flood Control be pleased to state :

(a) whether there is any proposal before the Government to take up the Janjavathi Dam Scheme in Nagur constituency, Parvatipuram taluk. Srikakulam district; and

(b) if so, when it will be taken up ?

Sri R. Narapa Reddy (a) No, Sir,

(b) Does not arise.

శ్రీ ఎస్. ప్రతాపరుద్రరాజు :—శ్రీకాకుళం జిల్లా పార్వతీపురం తాలూకాలో వున్న జంజావతి నదిపై డాము కట్టితే పుష్కలమైన రెండు మూడు పంటలకు అవకాశం ఉంటుందంటున్నారు. 70-80 ఎకరాల భూమికి అవకాశం ఉంటుందని ఇంజనీరుగారుకూడా చెప్పారు. అటువంటిదానిని చేపట్టకుండా కారణాలేమిటి ?

శ్రీ ఆర్. నారప రెడ్డి :—43 వ సంవత్సరంలో దీనిని గురించి ఇన్వెస్టిగేటు చేయడం జరిగింది. దీనికి ఒరిస్సా ప్రభుత్వంవారి పర్మిషనుకూడా అవసరం వున్నది. రిజర్వాయరు కట్టితే ఒరిస్సాలో వున్న భూములు మునక చెందుతాయి కనుక, ఒరిస్సా ప్రభుత్వంవారి అభ్యంతరం వున్నదికనుక యీ ప్రపోజలును ఆపుచేయడం జరిగింది. ఆ తరువాత అనకట్ట స్కీము ఒకటి తీసుకోవాలని ఆలోచన ఉన్నది. తగిన నీరు వున్నదా లేదా అనేది పరిశీలన జరుపుతున్నారు. ఆ అనకట్ట సక్రమంగా నీరు అందుతుందనుకున్నప్పుడు యీ స్కీము చేపట్టడానికి ప్రయత్నం జరుగుతుంది.

### LUPPLY OF WATER FROM KALAMPI RESERVOIR TO VILLAGES IN KALAHASTI TALUQ.

935—

*1106 Q.—Sri K. Muniswamy :—Will the hon. Minister for Medium Irrigation and Flood Control be pleased to state:

(a) whether there is any proposal with the Government to supply water from 'Kalapi' Reservoir to Dhamanellore, Santhavelur and other eastern villages of Kalahasti taluk, Chittoor district;

(b) if so, from when; and

(c) if not, the reasons therefor?

Sri R. Narapa Reddy :—(a) The Member presumably refers to the 'Kelangi' Reservoir near Adavaram in Kalahasti Taluk. There is no proposal to supply water from 'Kalangi' Reservoir to Dhammanellore, Santhavelur and other eastorn villages of Kalahasti Taluk.

(b) and (c) Donot arise-

శ్రీ కె. మునుస్వామి :—కాళంగి రిజర్వాయరునుంచి వచ్చేది దామనెల్లూరు సంతవేలూరు గ్రామాలకు కొద్దిగజాలలో ఆగిపోతుంది అక్కడనుంచి పొడిగిస్తే ఉన్న ఆయకట్టుకంటె డబుల్ ఆయకట్టు అవుతుంది. మెట్ట ప్రాంతం మాగాణి అవుతుంది. అందువల్ల మరల పరిశీలిస్తారా ?

శ్రీ ఆర్. నారప రెడ్డి :—మొదట ఈ స్కీము తలపెట్టినప్పుడు ఈ ఆలోచన జరుగలేదు. రిజర్వాయరులో నీరు ఉంటుందో లేదో పరిశీలన చేసిన తరువాత ఈ గ్రామాలకు నీరు అందించే విషయం పరిశీలించబడుతుంది.

Sri G. Sivaiah :—In this question Santavellore is put as in Kalahasthi Taluk. It is not in Kalahasthi Taluk. It is in Satyavedu Taluk which has come from Madras State. These villages could not be included under the Kalangi Reservoir. It was in Andhra Pradesh now. In the light of this will the Hon'ble Minister take necessary steps to include them ?

శ్రీ ఆర్. నారపరెడ్డి :—పరిశీలన జరిపించి నీరుంటే తప్పకుండా ఈ గ్రామాలకు నీటివసరులు ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తాం.

శ్రీ బి. జి. సుబ్బరామిరెడ్డి :—కాళంగి రిజర్వాయరు గట్లు పెంచడానికి ప్రయత్నం ఆ రెండు గ్రామాలకేకాదు పది గ్రామాలకు ఇంకా నీరు ఇవ్వ వచ్చును. నీరు సరిపోయేటంత ఉంది. అందుచేత ఇన్వెస్టిగేషను చేయిస్తారా?

శ్రీ ఆర్. నారపరెడ్డి :—తప్పకుండా పరిశీలిస్తాం.

### FORMATION OF A TANK ACROSS BALASURI KUNTA VAGU AT GOLLAPALEM

936—

*430 Q.—Sri R. Mahananda :—Will the Hon. Minister for Minor Irrigation be pleased to state:

(a) whether any representation has been received by the Minister and Chief Engineer, Minor Irrigation from M. L. A. of Darsi made during 1969 to form a tank across Balasuri Kunta Vagu at Gollapalem of Boddikurappadu of Darsi taluk, Nellore district;

(b) what is the estimated cost of it;

(c) what is the ayacut proposed to be benefited; and

(d) when it will be taken up for execution?

The Minister for Minor Irrigation (Sri V. Purushothama Reddy):—(a) Yes, Sir.

(b) and (c) :—The scheme was not investigated as the area comes under the Nagarjunasagar Project 1 st phase.

(d) Does not arise.

శ్రీ ఆర్. మహానంద :—నాగార్జునసాగర్ కమాండబుల్ ఏరియా అంటే 1982 వరకు నీళ్లు ఇచ్చేట్లు లేదు. ఎక్స్ జమీందారీ ప్రాంతం, వెనుకబడిన ప్రాంతం కనుక టేకప్ చేయడానికి ఆలోచిస్తారా ?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి :—1973 వరకు ఇచ్చే అవకాశం ఉంది. ఈలోపల అవసరంలేదు.

శ్రీ సిహెచ్. వెంగయ్య :—మైనరు ఇరిగేషను క్రింద ఇన్వెస్టిగేషను సబ్ డివిజన్స్ పెట్టారు. కొన్ని ఇన్వెస్టిగేట్ చేస్తున్నారు. ఏది ఫీజిబుల్ అవుతుందో ఏది కాదో తెలియడంలేదు కాబట్టి వాటిని తెలియచేసే స్టేటుమెంటు శాసనసభ్యులకు ఇప్పిస్తారా ?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి :—మొత్తం ఇవ్వాలంటే కష్టం. వారేదైనా అడిగితే ఇస్తాను.

### FORMATION OF TANKS IN PATTIKONDA TALUK

937—

*1016 Q.—Sri K. Eswara Reddy [Put by Sri S. Vemayya] :— Will the hon. Minister for Minor Irrigation be pleased to state:

(a) whether investigation has been conducted for the construction of (1) Vengalammadoddi tank in Kariuppalapalam (2) tank to

Yatakallu Vanka (3) an anicut near Ganjahalli and (4) tank to Machapuramvanka, in Pathikonda taluk, Kurnool district;

(b) the steps taken for the construction of the said tanks and anicuts; and

(c) when the construction of the same will be taken up?

Sri V. Purushothama Reddi :—(a) & (b) Yes, Sir. The Scheme for the formation of a tank to Machapuramvanka was found to be economically not feasible, and hence it was dropped. The remaining three schemes also were dropped as they lie in the catchment area of Gazuladinno Project, and as the yield in the catchment area will not permit any more irrigation works.

(c) Does not arise.

శ్రీ ఎస్. వేమయ్య :—దీనికి ఎంత ఎస్టిమేటు వేశారు ? దేనిని ఆధారంగా చేసుకుని రిటర్న్ లేదని ఫీజిబుల్ కాదని చెబుతున్నారు ? వెనుకబడిన ప్రాంతం కనుక రిటర్న్ లేకపోయినప్పటికి టేకప్ చేయడానికి ఇకముందైనా ఆలోచన ఉందా ?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి :—ఎస్టిమేటు 2 లక్షల 8 వేలు. ఆయకట్టు 278 ఎకరాలు. 1 : 8 పర్సెంటు అప్పుడు వచ్చింది కనుక డ్రాప్ చేయడం జరిగింది. క్రొత్తగా వీలైతే ప్రయత్నం చేస్తాం.

శ్రీ డి. వెంకటేశం :—స్కీము నాట్ ఫీజిబుల్ అన్నారు. వెనుకబడిన ప్రాంతాలు ఐనప్పుడు ఎంత రిమ్యునరేషను వచ్చినా తీసుకోవాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వెళ్ళాయి. 1 : 8 వచ్చినప్పటికి దానిని ఎందుకు డ్రాప్ చేశారు ? దీనిని గురించి ప్రత్యేకంగా పరిశీలన జరిపిస్తారా ?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి :—ఇంతకుముందు 1.5 ఉండేది. ఇప్పుడు 1 పర్సెంటుకు దించాలని అనుకున్నాం.

Sri G. Siviah :—All the schemes investigated a few years back got good remuneration. If they are re-investigated now since the cost of constructions has gone up, there cannot be remuneration. Therefore, whether the Hon'ble Minister will consider to take up all such schemes which are being investigated about 6 years back which have got remuneration?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి :—ఇప్పుడు రిటర్న్ తగ్గిస్తున్నాం. 1 పర్సెంటుకు తగ్గించాలని అనుకున్నాం. ఆ పర్వ్యూలోనికి వస్తే తీసుకుంటాము.

శ్రీ కె. మునిస్వామి :—రాయలసీమ డెవలప్‌మెంటు బోర్డు దీనిని రికమెండ్ చేశారు. ఇటువంటి వాటికి రూల్సు రిలాక్స్‌చేసి ప్రిఫరెన్సు ఇస్తాం అన్నారు. తప్పకుండా టేకప్ చేస్తారా ?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి :—వెనుకబడిన ప్రాంతాల గురించి ప్రత్యేక దృష్టి ఉంటుంది.

Construction of Anicut to Nallavagugedda at Rebaka Village

938—

* 1453 (R) Q.—Sri G. Suryanarayana (Put by Sri S.Vemayya) :- Will the hon. Minister for Minor irrigation be pleased to state:

(a) whether estimates have been prepared for the construetion of an anicut to Nallavagugedda, at Rebaka in Yellamanchili taluk, Visakhapatnam district;

(b) if so, the estimated expenditure therefore; and the ayacut under the same;

(c) whether the Government, are in reeeipt of any representotions from Sri G. Suryanarayana, M. L. A, and other Samithi Prasidents of the area stating that besides the former ayacut, new ayacut also may be brought under this; and

(d) if so, the action taken thereon ?

Sri V. Purushothama Reddy : (a) There is no scheme by name Construction of an anicut to "Nalievagugedda" The Member presuembly refers to the Reservoir acress Chinnavagugadda near Eabaka village, Yelamanchilli Taluk Visakhapatnam Dist· This scheme was investigated in 1966 and deferred as it was considered uneconomical.

(b) The scheme was estimated to cost Rs. 3,74,000 on works and Rs. 4,22,000 ineluding direct and indirect charges at 1966-67 rates The ayacut proposed was 392-43 acres (new)and 38.17 acres (existing)

(c) No Sir,

(d) The proposal to increse the scope of ayacut and to revise the estimate based on the current schedule of rates is now under re-examination in the Superintandings Engineer's office at Visakhapatnam.

Construction of a Dam to Peddavanka in Kuppam Taluk

939—

* 1156 Q.—Sri D· Venkatesham :—Will the hon. Minister for Minor Irrigation be pleased to state :

(a) whether any investigation for constructing a dam to Peddavanka o Yamagana palli of Kuppam taluk, Chittoor district was conducted;

(b) what would be the probable cost of the scheme;

(c) what would be the extent of anycut that can be brought under cultivation ; and

(d) what is the present extent of ayacut that is being cultivated by the Ryots, who have constructed a small anicut at their own cost to the said vanka and are utilising the water ?

Sri V. Purushothama Reddy ;—(a) No, Sir.

(b)
(c) } Do not arise.

(d) 12.96 acres.

శ్రీ డి. వెంకటేశం :—ఎ, బి, సి, లకు లేదని డికి మాత్రం 12 ఎకరాల సాగు విషయం చెప్పారు. అలాంటప్పుడు ఎ, బి. సిలు ఎందుకు ఉత్పన్నం కావో అర్థం కావడంలేదు. ఇన్వెస్టిగేషను చేయలేదని చెప్పారు. ఇకముందైనా ఈ వాగు గురించి ఇన్వెస్టిగేషను టేకప్ చేస్తారా ?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి :—అక్కడ గ్రామస్థులు ఏదో చేసుకున్నారు. దాని క్రింద 12.9 ఎకరాలు అని చెప్పాను. ఇన్వెస్టిగేట్ చేయలేదు. ఇన్వెస్టిగేట్ ఐతే తరువాత ఆలోచించాలి.

శ్రీ డి. వెంకటేశం :—ఇన్వెస్టిగేట్ చేయిస్తారా అని ఎన్యూరెన్సు అడిగాను.

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి : —తప్పకుండా.

## Development of Kakinada Port

940—

* 2001 Q—Sri C. V. K. Rao :—Will the hon. Minister for Fisheries and Ports be pleased to state :

(a) whether it is not a fact that General Working Group of the Ministry of Shipping and Transport recommended that one minor port from each Maritime State be taken up as centrally sponsored schem; if so, whether Kakinada is chosen for development as Centrally Sponsored Scheme and what are the details of the scheme for development of Kakinada Port :

(b) whether it is not a fact that about Rs. 251 lakhs are needed for the development of Kakinada Port ; if so, what steps has the State Government taken for that allotment ; and

(c) whether it is not a fact that Kakinada Port is handling half a million tonnes of foreign trade annually ?

The Minister for Fisheries and Ports (Sri S.R.A. Appala Naidu):- (a) Yes Sir. Kakinada Port has been chosen as Centrally Sponsored Scheme with the following Works for execution during the IV Plan Period :-

| | | | | |
|---|---|---|---|---|
| 1. | Dredging the approach channel | .. | 24.00 | lakhs |
| 2. | Realignment of Railway track and resumption of Railway land | .. | 2.00 | ,, |
| 3. | Navigational side .. | .. | 8.00 | ,, |
| 4. | Development of loading hard area | .. | 0·40 | ,, |
| 5. | Model studies including survey and investigation. | .. | 4.00 | ,, |
| 6. | Provision of 4 mechanized barges and one water barge. | .. | 15.12 | ,, |
| 7. | Renewal of dry dock gates | .. | 0.50 | ,, |
| 8. | Extension of groynes | .. | 5·48 | ,, |
| 9. | Provision of a slipway for repairs of port crafts | .. | 5.00 | ,, |

| | | | |
|---|---|---|---|
| 10. *Expansion of the Port East-ward of Ex-Burmah Shell area:* | | | |
| (a) Capital dredging by port dredgers including reclamation and formation of stocking area | .. 2.00 | | |
| (b) Extension of Rail & Road | .. 12.00 | | |
| (c) Extension of water & power supply | .. 1.00 | | 20.00 lakhs |
| (d) Construction of warf walls and jetties | .. 5.00 | | |
| 11. Acquisition of a grab dredger | | .. | 15.00 ,, |
| 12. Procurement of additional workshop Machinery | | .. | 0.50 ,, |
| | | Total Rs. | 100.00 |

(b) Yes, Sir. But Government of India have conveyed their concurrence for allotment of only Rs. 100 lakhs during the IV Five Year Plan period.

(c) Yes, Sir.

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, నాలుగవ ప్రణాళికలో ఏదో అక్కడ కార్యక్రమాలు చేయడానికి కాకినాడ పోర్టును అభివృద్ధికి చేయడానికని చెప్పారు. ఇప్పటికి ఏమయినా ప్రారంభించారా? అయితే ఎంతవరకు ప్రారంభించారు. డ్రయి డాక్ నవీనీకరణ అంటే మంత్రిగారికి స్పష్టమైన అవగాహన ఉన్నదా? ఏ దశలో నవీనీకరణ ఉన్నది.

శ్రీ యస్. ఆర్. ఏ. ఎస్. అప్పలనాయుడు :—ఇప్పటివరకు 8 లక్షల రూపాయలు ఖర్చు చేయబడినవి. డ్రయి డాక్ పునరుద్ధరణ నవీనీకరణ అంటే కొత్తగా మరమత్తు చేయడం అనుకుంటాను.

శ్రీ సి. వి. కె. రావు :—అనుకొంటాను అని కాదు డ్రయిడాక్‌ను క్రొత్తగా సృష్టించుతున్నారా? 8 లక్షలు ఖర్చు పెట్టమంటున్నారు. ఏ భాగానికి ఖర్చు పెట్టారో వివరిస్తారా?

Mr. Speaker :—Perhaps, it means re-modelling or like that.

Sri C. V. K. Rao :—That is only one important port in the State. At what stage It is?

శ్రీ యస్. ఆర్. ఏ. ఎస్. అప్పలనాయుడు :—తరువాత యిన్‌ఫర్మేషను తెప్పించి టేబిలు మీద పెడతాను.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు (అమలాపురం):—పార్లమెంటు ఎస్టిమేట్సు కమిటీ కాకినాడ వచ్చినప్పుడు మనం కాకినాడ పోర్టు గురించి కమిటీ ముందు ప్రభుత్వం ఏదైనా స్కీము ఉంచిందా? ఉంచితే దానిని టేబిలు పైనపెడతారా? కాకినాడ పోర్టు నుంచి ఎగుమతి చేసే సరుకు ఎక్కువగా జనపనార. దొంగతనంగా వేరే పోర్టులకు పంపించడానికి ప్రయత్నం జరుగుతున్నది. పోలీసు బందోబస్తు గట్టిగా చేస్తారా?

శ్రీ యస్. ఆర్. ఏ. ఎస్. అప్పలనాయుడు :—గౌరవ సభ్యులు చెప్పినట్లు కాకినాడ పోర్టులో దొంగతనాలు జరుగుతున్న మాట వాస్తవమే. ప్రత్యేక

మైన పోలీసు స్టేషను ఏర్పాటు చేయవలసినదిగా హోం డిపార్టుమెంటువారిని కోరడం జరిగింది. పార్లమెంటు ఎస్టిమేట్సు కమిటీ గత నెల 1 వ తారీఖున కాకినాడను దర్శించడం జరిగింది. అక్కడ జరిగే కార్యక్రమాలన్నీ కమిటీ వారికి చూపించి అదనంగా 2,60,00,000 రూపాయలు కావాలని వాటిని శాంక్షను చేయడానికి అవసరమైన సూచనలు చేయవలసినదిగా కోరడం జరిగింది.

శ్రీ యస్. వేమయ్య :—అధ్యక్షా, మంత్రిగారు సి భాగానికి జవాబు చెబుతూ అవును అన్నారు. విదేశ మారకం గురించి అవును అన్నారు. సంవత్సరానికి ఎంత వస్తుంది. ఒక కాకినాడ పోర్టుకేనా లేక అన్ని పోర్టులకు కాంప్రెహెన్సివ్‌గా ఏమయినా ఫిగర్సు ఉంటే చెప్పగలరా ?

శ్రీ యస్. ఆర్. ఏ. యస్. అప్పలనాయుడు :—విదేశ ద్రవ్యం వస్తున్న మాట వాస్తవమే. అందు కోసమే దీనిని యింకా ఎక్కువ అభివృద్ధి చేయాలనే దీక్షతో 2,51,00,000 రూపాయలు కావాలని సెంట్రలు గవర్నమెంటును కోరడం జరిగింది. అదే విధముగా కృష్ణ పట్టణం పోర్టు, మచిలీ పట్టణం పోర్టుకి 77 లక్షలు ఖర్చు పెట్టి దీనిని అభివృద్ధి చేసే కార్యక్రమం చేయబడుతుంది.

## POINT OF INFORMATION

*re*: Intermediate course in Junior Colleges.

Sri A. Madhava Rao :—Sir, yesterday, the Chief Minister said that the Education Minister will make a statement today in regard to Junior Colleges. Is the Education Minister making statement ?

Sri P· V. Narasimha Rao :—One Statement has already been despatched to the Legislature Department· I believe it would be received today. That will be placed on the Table today or tomorrow. After reading the Statement, if the hon. Members want any more clarification, I will reply.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు :—ఇంటర్మీడియట్ సిలబసు గురించి నిన్న ముఖ్యమంత్రి గారిని అడిగితే ఎడ్యుకేషను మంత్రిగారు వేరియస్ మాటర్స్ మీద స్టేటుమెంటు చేస్తారని అన్నారు. ఇంటర్మీడియటు సిలబసు చాలా హెవీగా ఉన్నదని టీచర్సు స్టూడెంట్సు కూడా కంప్లయిన్ చేస్తున్నారు. 10వ క్లాసుకి హెచ్చు సిలబసు పెట్టి సఫరయి ట్రాజడిగా ఎండ్ అయినది. వారు యిచ్చే స్టేటుమెంటులో సిలబసు గురించి కూడా యింక్లూడ్ చేయించాలని కోరుతున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు:—సిలబసుయొక్క డిటెయిల్సులోకి వెళ్లాలంటే టైము పడుతుంది. I cannot say whether it is heavy or light. However, a statement has been prepared and it has been despatched to the Assembly and it will be placed on the Table of the House probaply tomorrow. Then, the Hon,ble Memders can ask any clarifications.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు:—లేదు.

శ్రీ పి.వి. నరసింహారావు:— రేపు వస్తుందనుకుంటాను. ఇంగ్లీషు మీడియం కాని ఏ మీడియం అయినప్పటికీ, 80 students should be there for the medium for one section. That is a general rule. But we have given relaxation in some cases. 70 ఉన్నా ఆరె వరకూ చేసిన కేసులున్నాయి. ఇప్పుడు నెల్లూరులోను, అనంతపురంలోను కర్నూలులోను ఇంగ్లీషు మీడియం ఇవ్వమని అన్నారు. ఒక చోట 30, ఒకచోట 32, ఒక చోట 34 యీ ప్రకారంగా విద్యార్థులున్నారు. అందుకని 30 కి 34 కి ఒక సెక్షను యివ్వడానికి వీలుండదు. 34 మంది పిల్లలకు 12 మంది లెక్చరర్సును వేయుట నష్టంగా వుంటుంది. కాబట్టి ఇంగ్లీషు మీడియం పిల్లలను జిల్లాకు ఒక యూనిట్‌గా తీసుకుని ప్రతి జిల్లాకు ఆ సౌకర్యం ఒకటి చేయడానికి అవకాశం ఉంటుందేమో ఆలోచించవలసినదని నిన్న చెప్పాను. ఒకటి రెండు రోజులలో తుది నిర్ణయం తీసుకుంటాము. 80 మంది ఎక్కడ ఉన్నారో అక్కడ యిదివరకు యిచ్చాము. విజయవాడలో 160 మంది ఉన్నారు. దానికి తగినట్లు చేశాము. 80 మంది లేని చోట 60 వరకు యివ్వడానికి సిద్ధముగా ఉన్నాము. మరీ 30 మందికి 40 మందికి ఒక సెక్షను యివ్వడం సాధ్యం కాదు. ఇంగ్లీషు మీడియం వారు జిల్లాలో అంతా కలిసి 60 మంది అంటే ఆ జిల్లాలో ఎక్కడయినా చేయడానికి అవకాశం ఉంటుందేమో పరిశీలించాలని చెప్పాను. రెండు మూడు రోజులలో తుది నిర్ణయం తీసుకుంటాము.

శ్రీ ఎ. మాధవరావు :—ఒక క్లారిఫికేషన్, సర్. 10వ క్లాసులో ఇంగ్లీషు మీడియంలో చదివినవారు మిగతా చోట్ల సీట్సు యివ్వడానికి జూనియర్ కాలేజీలలో యింగ్లీషు మీడియం సాధ్యం కానప్పుడు ఫాలప్ చేయడానికి అడ్మిషను కాలం పూర్తయినది, చాలా కాలం పడుతుంది. కనీసం వారు ఇంగ్లీషులో పరీక్ష వ్రాయడానికి సౌకర్యం చేస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :— తెలుగు మీడియంలో చదివినా యింగ్లీషులో పరీక్షలు వ్రాయడానికి అనుమతిస్తారా అని వారు అడిగిన దానిని కూడా పరిశీలిస్తాను.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు :—ఇంటర్మీడియటు సిలబసు గురించి యిక్కడ చెప్పడం కష్టం అనే దానితో నేను ఏకీభవిస్తున్నాను. ఆ సిలబసు డీల్ చేయవలసిన వారికిసిలబసు తయారుచేసిన విద్యావేత్తలను జాయింట్ కాన్ఫరెన్సు డి.పి.ఐ గారు పిలిపించి కష్టసుఖాలు తె లు సు కో డా ని కి నిర్మాణాత్మకమయిన సూచనలు చేయడానికి ఏర్పాటు చేస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు:—ఏమీ లేదు. ఎవరో కావాలని పెంచినటు వంటిది కాదు. ఈ రోజు పరిజ్ఞానం చాలా త్వరగా పెరిగిపోతున్నది. 10 సంవత్సరాల క్రితం ఉన్న స్థాయిలోనే ఈ రోజు కూడా ఉండాలంటే జాతి దేశం వెనుకబడిపోతుంది కాబట్టే ఎడ్యుకేషను కమిషనువారు దీనిని స్థాయి పెంచాలనిసిఫార్సు చేయడం జరిగింది. అ సిఫార్సు ప్రకారంగా చేశాము. 10వ క్లాసువరకు ఉన్నది ఇంటిగ్రేటెడ్ సిలబసు దాని కంటిన్యుయేషను యింటర్మీడియేటు, దాని కంటిన్యుయేషను బి. ఏ. టి. యస్‌సి. అప్‌గ్రేడు అవుతున్నారు. దిస్ ఈజ్ ఎ కంప్లీట్

ప్రోసెస్, సర్ ఫ్రం ది బిగినింగు టు ది ఎండ్. దీనిని మళ్లా పునరాలోచించాలంటే స్టాండర్డ్స్ 10 సంవత్సరాలు దిగజారిపోతాయి. Although, this is a very heavy syllabus, we have already considered about it. As Dr. Saab has pointed out, we will consider it again and see that the teaching standards and the other equipment, etc. are brought to that level.

శ్రీ టి. వి. యస్. చలపతిరావు :—ఎవైలెబుల్ మెటీరియల్‌ని దృష్టిలో పెట్టుకొని కదా చేయవలసింది.

శ్రీ పి. వి. నరసింహారావు :—దాన్ని గురించి తప్పకుండా ఆలోచిస్తాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఆలోచిస్తామన్నారు. బాగానే వుంది. తెలుగు మీడియమ్‌లో నేర్పుతూ ఇంగ్లీషు మీడియమ్‌లో చదువుకొనవచ్చునని, ఇంగ్లీషు మీడియమ్‌లో ఎగ్జామినేషనుకు పెర్మిట్ చేస్తాము అంటె మన పాలసీ అంతా ఏమి అవుతోంది అన్నట్లు అధ్యక్షా.

Sri P. V. Narasimha Rao:—This pertains to the students who have completed their S.S.C. by English medium. That is final and basic and there is no question of departing from that.
మాధవరావుగారు, తిమ్మయ్యసెట్టిగారు 30 మంది పిల్లలు వున్నా సెక్షను ఇస్తారా అని అన్నారు. 30 మందికి, 40 మందికి సెక్షను యివ్వడము ఎకనామిక్‌గా వుండదు. ఒక్కొక్క జిల్లాలో వాళందరని పూల్ చేసి ఏర్పాటు చేయవచ్చునేమో, ఉన్నత విద్యకు వెళ్ళినట్లే ఇంగ్లీషు మీడియమ్ కావాలంటే ఒక చోటకు వెళ్ళే పరిస్థితి వుంటుందేమో ఆలోచించుమని చెప్పాను. ఒక మీడియమ్‌కి మార్చడమనే సమస్యే లేదు.

శ్రీ సి. వి. కె. రావు :—ఇంగ్లీషు మీడియమ్ కావాలంటే ఇంగ్లండు పంపకూడదా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—వారు అక్కడకే పోయి చదివి వచ్చివుంటారు.

శ్రీ డి. వెంకటేశం :—అధ్యక్షా, ఈ ఇంటిగ్రేటెడ్ సిలబస్‌వల్ల చాల యిబ్బందులకు పిల్లలు గురి అయిన మాట వాస్తవమే అని మంత్రిగారు అన్నారు. యస్. యస్. సి. పాసస్ తెలంగాణాలో 90 శాతము, ఆంధ్రలో 20 శాతము వున్నది కదా.

Sri P. V. Narasimha Rao :—The figures also are not correct. Let him ask what percentage have passed in Telangana. తెలంగాణాలో 99 శాతము పాస్ వుందనేది కరక్ట్ కాదు. It is not as high as 90%, nor going to be that high in future also. వారు ప్రత్యేక ప్రశ్న వేస్తే సరియైన అంకెలు ఇస్తారు. Let us not presume things.

Shri D. Venkatesam :—I request the Minister to kindly enlighten the percentage of passes in S. S. C. (Telangana) as well as in Andhra also. S. S. C means 10th class. The results are very poor in view of the integrated syllabus. So, will the Hon. Minister kindly consider the case and see those people who have gone at least with marginal marks pass.

మార్చిలో ఫెయిల్ అయినవారిని పాస్ చేస్తే కావలసిన స్ట్రెంగ్త్ వస్తుంది. జూనియర్ కాలేజీలు పెట్టిన చోట మినిమమ్ స్ట్రెంగ్త్ లేని పరిస్థితులలో వున్నాం. దానిని గమనించి ఆలోచిస్తారా ?

(శ్రీ) జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) ;— అధ్యక్షా, సికిందరాబాదులో 8 జూనియర్ కాలేజీలు వున్నవి. వాటిల్లో టీచర్సు లేరు. లేబరెటరీస్ లేవు. వున్నచోట ఎక్విప్‌మెంటు లేదు. పిల్లలు ఎట్లా చదువుకొంటారు ? ఎట్లా పరీక్షలు వ్రాస్తారు.

(శ్రీ) పి. వి. నరసింహారావు ;—తెలంగాణాలో మొత్తము 70 జూనియర్ కాలేజీల వరకు పెట్టాము. తెలంగాణాకు సంబంధించిన యమ్. ఎ. బి. ఇడిస్, యమ్. యస్. సి. బి. ఇడిస్. ప్రెష్ యమ్. ఏ లను తీసుకొన్నా 70, 80 మంది జూనియర్ లెక్చరర్స్ పోస్ట్సుకి మనుష్యులు లేరు. వున్నవారిని జిల్లా పరిషత్తుల నుంచి, గవర్నమెంటు స్కూల్సు నుంచి, ఓపెన్ మార్కెట్టు నుంచి, నిరుటి నుంచి పాస్ అయినవారిని తీసుకొన్నాము. ఈ ఏడు పాస్ అయినవారిని కూడ తీసుకోవాలని అనుకొంటున్నాము. ఈ స్టాఫ్ యిబ్బంది కొన్ని మాసాల వరకు వుంటుందనుకొంటాను. బి. యస్. సి బి ఇడిస్ అయా స్కూల్సులో వున్న వారినే ఆ కోర్సులు చెప్పాలని చెప్పాము. అదే జరుగుతోంది. ఎక్విప్‌మెంటు ఒక పద్ధతి ప్రకారము అందరికి యివ్వడము జరుగుతోంది. ఆలస్యము జరుగుతున్నది. వెంటనే యివ్వాలనే చెప్పాము. సికిందరాబాదు కాలేజీలవిషయము, ఈశ్వరీబాయిగారు, కె. యస్. నారాయణగారు చెప్పిన మీదట ఒక ప్రత్యేక సమావేశానికి అందరిని పిలిపించి సికిందరాబాదు కాలేజీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని చెప్పడను జరిగింది. స్టాఫ్ కూడ వుంటే చూసి పోస్ట్ చేయాలని చెప్పాము. Within the next few days, things will improve.

BUSINESS OF THEHOUSE

شری سلطان صلاح الدین اویسی ( چار مینار ) :— مسٹر اسپیکر سر - میں هوم منسٹر صاحب سے کہونگا کہ ۲٦ - جولائی کو ایک آدمی سالم کو گرفتار کیا گیا اور اسکو اتنا مارا پیٹا گیا کہ آج یہ سمجھا جارہا ہے کہ وہ مر گیا - یہ شبہہ کیا جارہا ہے کہ وہ مر گیا - آج تک اسکو چھوڑا نہیں گیا ہے سات دن هوچکے هیں - شبہہ یہ کیا جارہا ہے کہ وہ مر گیا ہے -

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో అడ్మిషన్స్ వాటి విషయములో 2 గంటల చర్చ కావాలని కోరాము. అన్ని విషయాలకు టైము వుండి దీనికి లేకపోతే ఎట్లా అధ్యక్షా.

Sri P. V. Narasimha Rao :—If the House is prepared to spare the time, I have no objection.

Mr. Speaker :—To-day or to-morrow we will have that statement. After going through that statement, we consider and if necessary we can go through the statement provided time is available.

శ్రీ కె. మునిస్వామి :—అధ్యక్షా, 12 సంవత్సరాలుగా పెండింగ్ వున్న టీచర్స్ పే ఫిక్సేషన్స్ విషయము ప్రతి సమావేశములోను చెబుతున్నాను. వెంటనే టెలిగ్రామ్ పంపిస్తే గాని ఈ సమస్య పరిష్కారము కాదు.

Sri P. V. Narasimha Rao :—I admit that this is a longstanding problem. We have been trying to solve it again and again and yet again. In our consultations with the Finance Department so far we have not been able to convince them. Only yesterday or day before, I have personally spoken to the Finance Minister who has kindly agreed to and we are sending the case to him and I hope this time we will be able to solve it.

Mr. Speaker :—Were you able to convince him yesterday. Not so far.

Sri P. V. Narasimha Rao :—Yes.

శ్రీ కె. మునుస్వామి :—క్లారిఫికేషను రాకపోతే.

శ్రీ పి. వి. నరసింహారావు :—దానివలన పే ఫిక్సేషన్ ఆగిపోతుంది అని నాకు తెలుసు. ఆ ఇంప్లికేషన్సు సాల్వ్ చేస్తాము.

శ్రీ కె. మునుస్వామి :—సమితి స్కూల్సులో పనిచేసే వారికి ఫిక్స్ అయినది. ఎరియర్స్ పే చేశారు. వీరికి ఫిక్స్ కాకపోతే రు. 5. లు కట్ చేస్తామని అన్నారు.

శ్రీ పి. వి. నరసింహారావు :—పంచాయతీ రాజ్ మినిస్టరుగారితో చెప్పి కట్ చేయవద్దని పంపిస్తాము

Sri K. Muuuswamy:--Thank you, Sir.

Sri B. Ratna Sabhapathi (Rajampet):--Something which is very interesting has appeared in to-day's paper s

అధ్యక్షా, ఎ ఐ.సి.సి. (ఆర్) ప్రధాన కార్యదర్శి అయిన హెచ్.యన్. బహుగుణ గారు నిన్న కాంగ్రెసు లెజిస్లేచరు పార్టీ మీటింగులో మాట్లాడుతూ ఒక ముఖ్యమైన స్టేటుమెంటుము చేశారు.

Democracy on test in Srikakulam District·

Referring to Srikakulam District, Mr. Bahuguna said that democracy was on test and trial there and the Swatantra party there was in hand and gloves with the Naxalites. ఆంధ్రపత్రికలోకూడ క్లియర్ గా వచ్చినది. శ్రీకాకుళం జిల్లాలో స్వతంత్ర పార్టీ నక్సలైట్స్ తో చేతులు కలిపి వ్యవహరిస్తున్నది. అని కొత్త కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి చ్.యన్. బహుగుణగారు ఆరోపించారు. అసెంబ్లీలో కొన్ని అల్పమైన సీట్స్ కోసము ప్రజాస్వామ్య సిద్ధాంతాలను, విశ్వాసాలను గాలికి వదలి దౌర్జన్య శక్తుల సహాయాన్ని స్వతంత్రపార్టీ వాంఛిస్తున్నదని ఆంధ్రప్రదేశ్ శాసనసభపార్టీ సమావేశములో ప్రసంగిస్తూ తెలియచేశారు. ఇది నిన్న జరిగినట్లు పేపర్సులో వచ్చినది. ముఖ్యమంత్రిగారు అక్కడ వున్నట్లుగా తెలియచేశారు. హోమ్‌మంత్రిగారు వుంటారు. మిగతా బాధ్యతాయుతమైన మంత్రులు, శాసనసభ్యులు ఆ సమావేశంలో వున్నారు. అటువంటి సమావేశములో వారు ఇంత తీవ్రమైన స్టేటుమెంటును చేశారు. నక్సలైట్సు వ్యవహారము తమకు తెలుసు. ఈ దేశానికి,

ప్రజాస్వామ్యానికి వ్యతిరేకముగా వారు చేస్తున్న కార్యక్రమాలు తెలుసు. ఈ నక్సలైట్ కార్యక్రమానికి బద్ధ విరుద్ధమని స్వతంత్రపార్టీ రోజూ ప్రచారము చేస్తున్నది. అది సౌత్ పోల్. మాది నార్త్‌పోల్‌గా వున్న ఈ వ్యవస్థలు ఈ రోజున కలుస్తున్నారని బాధ్యతయుతమైన వ్యక్తి స్టేటుమెంటు యిచ్చారు. ఆ స్టేటుమెంటును ముఖ్యమంత్రిగారు, హోమ్ మినిష్టరుగారు, బాధ్యత గలిగిన మంత్రులు, శాసనసభ్యులు సమక్షములో చేశారు. ఈ స్టేటుమెంటును అంత చులకనగా చూడడానికి వీలులేదు. చాల తీవ్రముగా చూడాలి. స్వతంత్రపార్టీ పైన ఒక అపవాదు వేశారు. దానికి ఆధారమువుండి తీరాలని అనుకొంటున్నాను. ఈ నాడు ముఖ్యమంత్రిగారు గాని, ఉప ముఖ్యమంత్రిగారు గాని, హోమ్ మినిష్టరుగారు గాని దురదృష్టవశాత్తు యిక్కడ లేరు. వారు అక్కడ కూర్చొని వుంటారు కనుక పిలిచింది దీనిపైన చెప్పించాలి. వారు దీనిపైన కాంపిటెంట్ అథారిటీతో ఎంక్వయిరీ చేయించి సబ్‌స్టాన్‌షియేటు చేసుకొనగలరా అని అడుగుతున్నాను. లేకపోతే ముఖ్యమంత్రిగారు, హోమ్ మినిష్టరుగారు గాని, వారి తరఫున వున్న బాధ్యత గలిగిన కాంగ్రెసు సభ్యులుగాని ఎవరైనా అపాలజి కోరవలసిన అవసరము వుందని మనవి చేస్తున్నాను.

This is a very serious statement. It cannot go unrefuted. It has to be now substantiated here by the Chief Minister and the Home Minister. It was said in the presence of the Chief Minister and the Home Minister by a very responsible member and the Secretary of the All India Organisation. Therefore, either they are bound to make an apology here or assure the House that they are going to make an impartial enquiry into it and then give a finding not only to the Assembly, not only to the State but to the entire country.
Therefore, the Government are bound to make an impartial enquiry into it and then give a finding. This is a very blasphemous statement....

Mr. Speaker ;—Anybody on behalf of the Government to say anything?

ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ (డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య) :—ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు రెయిజ్ చేయమనండి.

Sri B. Ratnasabhapathi :—The Deputy Chief Minister was here and the Home Minister was perambulating here for a few minutes.

Mr. Speaker :—You can raise it when they are in the House.

(At this stage many hon. members were on their legs)

Mr. Speaker :—I cannot allow discussion on a matter like this. I cannot allow Members to make statements o speeches. Please excuse me. You can certainly raise it under any provision of the rules and I will consider it. I cannot allow one Member after another to make speeches.

I am taking up the next item on the agenda.

(Sri B. Ratnasabhapathi rose in his seat)

Mr. Speaker :—You can raise it tomorrow. You can give notice to me. I will call the Chief Minister or the concerned Minister to make a statement. As it is nobody is here. Whatever you have said

please put it in the form of a notice either under Rule 74 or whatever it may be. and I will ask the Chief Minister or the Home Minister to make a statement tomorrow.

శ్రీ ఎం. వెంకటనారాయణ :—బసవపున్నయ్యగారి స్టేటుమెంటుకు ఎసంబ్లీకి సంబంధం ఏమిటి ?

శ్రీ బి. రత్నసభాపతి :—తమకు అర్థంకానివి చాలా వున్నాయి.

Mr. Speaker :—You are not answering on behalf of the Government. Either the Chief Minister or the Home Minister will answer on behalf of the Government,

Sri B. Ratnasabhapathi :—Is he going to refute that statement?

Mr. Speaker :—I am not allowing him to make any statement. వెంకటనారాయణగారు తమకు ఆ హోదా వచ్చినప్పుడు చెప్పుదురుగాని.

(Pause)

## CONTEMPT OF THE HOUSE REGARDING THE DELAY IN LAYING OF PAPERS ON THE TABLE OF THE HOUSE UNDER STATUTES.

Mr. Speaker:—The next item on the agenda is the continued the House recontempt of garding delay in laying papers on the Table of the House.

The first item is regarding delay in laying the Annual Report and Accounts of the Andhra Pradesh State Warehousing Corporation for the years 1963-64 to 1968-69 by the Minister for Marketing. It is my unfortunate duty to bring to the notice of the House that in spite of my best efforts during the last 3 years, I have not succeeded in making the concerned Ministers lay the papers on the Table of the House in time. The question of laying papers on the Table of the House arises as a result of the statutory obligation on the part of the Government. As most of you are aware, the Government under certain statutes have got the rule-making powers, and there is a statutory obligation on the part of the Government to place the rules passed under the rule-making powers or orders made by the Government under the powers vested in them, on the Table of the House. Unfortunately, these rules or orders which are placed on the Table of the House, when they are placed on the table of the House they immediately come into force, with the result that even though they are placed on the Table of the House after 5 years, six years or seven years, these orders and rules would have come into effect even the moment they would have been passed. That is the unfortunate thing. On a former occasion when the reports of the A.P. Electricity Board were placed on the table of the House after nearly 7 or 8 years, I made the following observation:

"It now remains to be seen as to why such a provision has been invariably made in every such case. If it is purely one of formality depending on the discretion of the Government, the provision need not have been made. I do not however think that this was the intention of the Legislature. It is seen that invariably in every case where an autonomous institution has been created by an Act of the Legislaure and is financed by State finances for its existence, it continues to exist during the will of the Legislature, for, the Legislature which has created the institution can also dissolve it for reasons of

misfeasance or malfeasance and make alternative arrangements for proper functioning. I consider that the object of the Legislature in making this provision is to provide an opportunity to the Legislature annually to have an insight into the working of the institution, to know whether the finances voted by the Legislature for the maintenance of the institution are being spent properly or not, and to suggest various measures for the improvement of the same or take such action as is deemed necessary under the circumstances. That being so, gross neglect on the part of the persons responsible for fulfilling this statutory obligation for a number of years or complete failure to do so, not only amounts to frustating or defeating the very purpose for which this provision was made by the Legislature but deprives members of the Legislature a right to know the condition of the autonomons body and suggest remedies for improvement of the same and persons responsible cannot set at nought this salient principle. In the present case on hand whatever the difficuities of the Electricity Board or the Government for not getting the accounts of the Board annually, it aws imperative on the part of the Board for which finances were voted from time to time by the Legislature to cause to be laid on the table of the Legislature annually a statement showing the condition of the Board and giving reasons for not getting accounts audited annually. Having failed to do so, the Board and the management have to take the consequ nces which follow thereby. I am of opinion that it is a fit case which requires further probe into the matter to decide whether it amounts to breach of privilege or treating the Houe slightly, i.e. insulting, which amounts to contempt of the House."

These are all such cases and it is for the House to consider as to what action should be taken in all these matters. In the first case, when the report for the year 1968-69 should have been placed on the table of the House last July, it is now sought to be placed, in July 1970. i, e. aeftr one year when asked to explain the explanation given by the concerned Secretary reads as follows. He is taking the House to task for not having taken them to task during the previous years. It reads as follows :—

"The audit reports for the years 1963-64, 1964-65, 1965-66 and 1967-68 were placed before the Legislature meetings in 1969, i.e. nearly after five years. In fact, those for the first three years were placed together in the year 1969. If a serious notice had been taken of this delay in the past, the present delay would not have occurred."

That means the House is being taken to task for not having taken serious action in the past. Now, perhaps he might be thinking also that because those things were condoned, it is not known for what reasons action is being taken for only one year's delay; when five years' delay was condoned, or not taken note of, why should action be taken for one year's delay. There are two insinuations in this : as to why action was not taken in the first instance, and why action was taken for one year's delay.

Sri C. V. K. Rao :—Should not the Chief Minister be in the House; this is a vital matter on which you are going to give a ruling. This is the last straw on the Camel's back.

Mr. Speaker :—On your back or on my back ?

Sri C. V. K. Rao :—On our back. It is flouting the rules and regulations and democratic principles. I am one with my colleagues and thank you, Sir, for having brought this to the notice of the House. It is not an ordinary matter. We are experiencing this often. You are the guardian, so far as the conduct of the business of the House and see that the democratic system functions properly, according to rules and regulations, and that laws are passed by this House properly.

What do our ministers say for this ?—that is the thing—their reply—that I want to know. Our Ministers are reckless in their attitude towards their responsbility to this House. Otherwise, they would not have driven you to this situation. They have driven us to desperation in the discharge of our duties to the people. They run galore in order to get the Gadi. But is it not their responsibility and do they not owe to this House, to stand by rules and regulations and treat this House with respect ? Regrets may come; it is not a question of regret. They have to answer for such serious lapses We are glad every member on this side, and any member worth the name who is a representative of the people—have got to see that those that are responsible ought to be dealt with severely, for their good and for the good of this country. We give you enough power, Sir—you are no doubt endowed with the necessary power, and there should be no question of sparing men that are responsible for this kind of dereliction of duty.

Mr. Speaker :—There is no question of any member or members giving me power or the House giving me power. The House has got the power, and it is for the House to decide.

Dr. T. V. S. Chalapathi Rao :—We support the view expressed by you about the contempt. We fully support you. It is a censure against the Government.

Mr. Speaker:—It is not a question of giving a ruling. It is only a question of the House taking a decision. I am only bringing these facts to the notice of the House. It is my duty. So, the House should take a decision, and it is not for me to give a ruling on this.

Sri C. V. K. Rao:—It is very well. We are very thankful to you. Gross irregularity and flouting of a particular provision is being made we are very thankful to you. But on a matter like this, is it not the boundin duty of the Chief Minister to be present in the House ? I would, therefore, request you to send for the Chief Minister.

Mr. Speaker :—It is immaterial whether the Chief Minister is present or any other Minister is present. It is for the House to take a decision. It is not one item Mr. Rao. If they consider it an important point, let them be present; otherwise let them not be present. I am not concerned.

Sri C. V. K. Rao :—We request you to send word to the Chief Minister.

M. Speaker :—It is for them to consider. Why should I compel their presence? Kindly sit down.

Sri C. V. K. Rao :—Who is going to answer?

Mr. Speaker :—I will ask somebody on behalf of the concerned Minister if the concerned Ministers are not there.

Sri C. V. K. Rao :—What happened to the Deputy Chief Minister?

Mr. Speaker :—It is not for me.

Sri C. V. K. Rao :—He is deliberately showing disrespect to the House.

Mr. Speaker :—I will only ask the concerned Minister to make a statement. Let me now explain the facts. This is one such instance. Now, I call upon the concerned Minister, to let me know the names of the persons responsible for this inordinate delay. That information I do not know; I have not received. With regard to 68-69, of course, the Secretary says he is responsible and says that another Managing Director is responsible.

So for as the second thing in the Agenda is concserned namely delaying in laying notifications issued in G.O.Ms. No. 1379 Home (Transport I) dated 3-10-1969 and Memo. 178 Home (Transport II) dated 10-2-1970 by the Minister for Transport. I should say, these notifications should have been laid on the Table of the House in the last session i.e., during the budget session.

The third item relates to delay in laying the Administration Reports of Gram Panchayats for the years 1964 to 1968 by the Minister for Panchayat Raj.

These are the three instances. I have already expressed my opinion that these are all cases which clearly amount to contempt of the House. It is simply nothing but slighting the House and taking their own time. Either the rules should not be made to come into force immediately, unless approved by the Legislature, or action should be taken against the concerned people for flouting the provisions of the rules. That is the only remedy that is available. It is for the House to consider.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, తమరు చెప్పింది మొదటి. ఇందులో లేదు. శాసనసభకు అన్నివిషయాలు ఇవ్వాలి. అన్ని సౌకర్యాలు ఇవ్వాలి. పంచాయతి ఏన్యువల్ రిపోర్టు పెట్టాలంటె తయారవుతున్నాయి జి. ఒ. లు ఇస్తున్నాము అనే పద్ధతి ఉంది. యీ మూడు సబ్జక్ట్సు మంత్రులు తమ రిపోర్ట్సు పెట్టలేదని ఇదివరకు ఒకటి రెండుసార్లు క్షమించమని కోరారు. అది తిరిగి రిపీట్ అవడం అన్యాయం. ఉదాహరణకు చెబుతాను. హైదరాబాదు కార్పొరేషను రిపోర్ట్సు ఎనిమిది సంవత్సరాలు పెట్టకపోతే వెంకట్రామయ్యగారు మంత్రిగా ఉండి క్షమాపణకోరి ఎనిమిది రిపోర్ట్సు ఒకసారి పెట్టిన తరువాత తమరు కండోను చేయడం జరిగింది. అదేవిధంగా హౌసింగు బోర్డు ట్రాన్సుపోర్టు వ్యవహారం జరిగితే చాలా తేలికగా కనిపిస్తుంది. శక్రటేరి

యట్‌లో ఎవరు చేసివుంటారో మాకు సంబంధంలేదు. The Minister is responsible for it. Let the Minister take action against the concerned people-whether he is Secretary, Superintendent or Clerk-whoever they may be. అందువలన మినిష్టరు జవాబుదారి. మినిష్టరులు క్షమాపణ కోరుతారా లేక యీ హవుసును అగౌరం చేస్తారా తెలియచేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. వి. యస్. చలపతిరావు :—యీ రోజు తమరు చాల ముఖ్యమయిన విషయం అబ్జర్‌వేషన్ చేశారు. తమకు నా ధన్యవాదాలు. ప్రభుత్వం ఇకముందయినా చట్టరీత్యా వ్యవహారం చేయాలి. తమకు తెలుసు. లెజిస్లేషను కోట్లుకు కోట్లు వోటుచేస్తుంది. వోటింగు అయిన తరువాత ఏ పర్పస్‌కు మంజూరుచేశారో ఆ పర్‌పస్‌కు వినియోగిస్తున్నారా లేదా అనేది మాకు ఫోగట్టా ఇవ్వరు. దానికి రెండు కమిటీలుంటాయి. పబ్లిక్ ఎకౌంట్సు కమిటి, ఎస్టిమేట్సు కమిటి. వాటి రిపోర్ట్సు పయిన సంవత్సరాలతరబడి చర్యలు తీసుకోరు. తరువాత ఇవాళ ఉదయం ప్లాను రివ్యూ చదివాను. అప్పుడు నాకు స్పురించింది. తమరు శేకప్ చేశారు. అసలు ఎడ్మినిస్ట్రేటివ్ డిపార్టుమెంట్సులో అట్లాగుంది. ఇదివరకు మద్రాసు రాష్ట్రంలో ఉన్నప్పుడుగాని అన్నిచోట్ల తమకు తెలుసు స్టేట్ ఎడ్మినిస్ట్రేటివ్ రిపోర్ట్సు డిపార్టుమెంటు వారీగా ఇచ్చేవారు. మెడికల్ ఇన్‌స్టిట్యూషన్సు ఎలా నడుస్తున్నాయి మరొకటి ఎలా నడుస్తున్నది అని ఇచ్చేవారు. ఇక్కడ అంతా డార్క్‌నెస్. చీకటిలో అసంబ్లి ఉంది. అపోజిషను అసహాయంగా ఉంది. యీ రోజు ఇది తమరు శేకప్ చేశారంటె అసంబ్లి ఫంక్షనుకు ప్రజాస్వామ్యానికి మార్గదర్శకంగా ఉంటుంది. రూలింగు ఇచ్చారు. వారికి మెజారిటి ఉందికనుక స్టీము రోలరుగా తీసుకునిపోతున్నారు. మెజారిటీని సద్వినియోగపరచుకుని ప్రజాక్షేమానికి ఉపయోగించుకోవాలి. స్పీకరు కంటెంప్ట్ అంటె వారికి చీమ దోమ కుట్టినట్లుగాకూడ లేదు. అపాలజితో యీ సమస్య పరిష్కారం కాదు. యీ మేటరు తమరు శేకప్ చేశారు కనుక తమరు తగు సూచనలుచేసి సరిగా అమలుచేసేట్లు తమరు ఇచ్చిన రూలింగు సరిగా అములుచేసేట్లు చూడాలని కోరుతున్నాను.

Mr. Speaker :—I am not at all concerned about the future. I am only concerned about the present instances and I want the House to take action.

Dr. T. V. S. Chalapathi Rao :—Mere apology from the concerned Ministers will not be accepted.

Mr. Speaker :—Now it is for the House to take action.

శ్రీ పి. నరసింగరావు :—మన రూలులో క్లియరుగా ఉంది. శాసనాలు చేసే సందర్భంలో ప్రభుత్వానికి డిలిగేషన్ ఆఫ్ పవరు ఇస్తున్నాము. ఆ పవరు ఎబ్యూజ్ చేయకుండా శాసన సభకు గౌరవం ఇవ్వాలి. 14 రోజుల లోపల రూలు అన్ని తేవాలి. స్టేట్యూటరి రిపోర్టు యీ హవుసుముందు పెట్టడంలేదు, ఉద్దేశం ఏమి ఒకసారి స్టేట్యూటరి రిపోర్టుగాని రూలుగాని ఇక్కడ పెడితే

ఎమెండుమెంటు ప్రతిపాదించే అధికారం మాకుంది. ఎడ్మినిస్ట్రేటివ్ పొరపాటు పెడితే డిస్కషనుకు డిమాండు చేసే అధికారం మాకుంది. శాసనసభ ప్రారంభం అవగానే గత సభకు యీ సమావేశానికి మధ్యకాలంలో ఎన్ని రూల్సు ఎన్ని రిపోర్ట్సు ఆమోదించారో అవన్నీ పెట్టాలి. They are duty bound and they owe a responsibility to this House. When they have not laid the notification on the Table whithin 14 days or whithin tho statutory limits provided to them, it is a clear case of neglect on the part of the Ministers· It is a disrespect and amounts to contempt of the House. Therefore, either they should resign from their Ministerships or they should apologise to this House for their negligence.

Mr. Speaker :—That they are prepared to do. If it is a case of apology, straightway they will tender an apology (LAUGHTER)

శ్రీ కె. ప్రభాకరరావు :—అధ్యక్షా, పాల డెలికేట్ ప్రాబ్లము తమరు కోటు చేశారు. ఇవాళ బిజినెస్‌లో డెలెఅన్ లెయింగ్ ఏన్యువల్ రిపోర్టు అనేది తమరు తెచ్చినటువంటిది. ఫార్మల్‌గా తమరు ఒక రిజల్యూషను పాస్ చేసినట్లుగా అవుతూందేమోనని నేను అనుకుంటున్నాను. యీ హౌసుకు డిసిషనుకు వదిలితే మెజారిటి ఉంది కనుక త్రోసిపుచ్చడం జరుగుతుంది.

Mr. Speaker :—You are forgetting one thing. I clearly expressed an opinion that it amounts to contempt of the House. If it is thrown out, you know the consequences.

శ్రీ కె. ప్రభాకరరావు :—తమరు ఒక ఒపినియన్ ఎక్స్‌ప్రెస్ చేసిన తరువాత అది త్రోసిపుచ్చితే సిట్యుయేషను ఎలాగుంటుందో తమకు తెలుసు. దానికంటె తమకున్న ఇన్‌హెరింట్ అధికారంతో ఒక పనిష్‌మెంటు కన్‌సరన్డ్ మినిస్టరుకు ఇవ్వడం మంచిదని నా ఉద్దేశం.

Mr. Speaker :—I do not know whether the Speaker has got powers, by himself to take action against any Minister or Member of the House.

Sri K. Prabhakar Rao :—In Parliament they can name the Minister.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—తమరు చెప్పింది మొదలు ఇందులో లేదు. శాసన సభకు అన్ని విషయాలు ఇవ్వాలి. అన్ని సౌకర్యాలు ఇవ్వాలి. పంచాయితీ ఏన్యువల్ రిపోర్టు పెట్టాలంటే తయారవుతున్నాయి. జి. ఓలు ఇస్తున్నాము అనే పద్ధతి ఉంది. యీ మూడు సబ్జక్ట్సు మంత్రులు తమ రిపోర్ట్సు పెట్టలేదని ఇదివరకు ఒకటి రెండుసార్లు క్షమించమని కోరినారు. అది తిరిగి రిపీట్ అవడం అన్యాయం. ఉదాహరణకు చెబుతాను. హైద్రాబాదు కార్పొరేషను రిపోర్టు ఎనిమిది సంవత్సరాలు పెట్టకపోతే వెంకట్రామయ్యగారు మంత్రిగా ఉండి క్షమార్పణకోరి ఎనిమిది రిపోర్టులు ఒకసారి పెట్టిన తరువాత తమరు కండోను చేయడం జరిగింది. అదేవిధంగా హౌసింగుబోర్డు, ట్రాన్స్‌పోర్టు

వ్యవహారం జరిగితే చాలా తేలికగా కనిపిస్తుంది. సెక్రటేరియట్‌లో ఎవరుచేసి ఉంటారో మాకు సంబంధంలేదు. The Minister is responsible for it. Let the Minister take action against the concerned people-whether he is Secretary, Superintendent or Clerk-whoever they may be. అందువలన మినిస్టరు జవాబుదారి. మినిస్టరులు క్షమార్పణకోరుతారా లేక యీ హౌస్‌ను సెన్సారు చేస్తారా తెలియచేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. వి. యస్. చలపతిరావు :— యీ రోజు తమరు ముఖ్యమయిన విషయం అబ్జర్ వేషను చేశారు. తమకు మా ధన్యవాదాలు. ప్రభుత్వం ఇక ముందయినా చట్టరీత్యా వ్యవహారం చేయాలి. తమకు తెలుసు. లెజిస్లేషను కోట్లుకుకోట్లు వోటు చేస్తుంది. వోటింగు అయిన తరువాత ఏ పర్‌పస్‌కు మంజూరు చేశారో ఆ పర్‌పస్‌కు వినియోగిస్తున్నారా లేదా అనేది మాకు భోగట్టా ఇవ్వరు. దానికి రెండు కమిటీలుంటాయి. పబ్లిక్ ఎకౌంటు కమిటి, ఎస్టిమేటు కమిటి. వారి రిపోర్టు పయిన సంవత్సరాలతరబడి చర్యలు తీసుకోరు. తరువాత ఇవాళ ఉదయం ప్లాను రివ్యు చదివాను. అప్పుడు నాకు స్ఫురించింది. తమరు చెకప్ చేశారు. అసలు ఎడ్మినిస్ట్రేటివ్ డిపార్టుమెంటులో అలా ఉంది.

శ్రీ కె. గోవిందరావు :— అధ్యక్షా, తమరు చాల ముఖ్యమైన విషయాలు తీవ్రమైన విషయాలు సభముందు ఉంచారు. అందుకు ధన్యవాదములు- లోగడ అనేకసార్లు యీ శాసన సభలో యిటువంటి సందర్భాలు రావడం— Violation of rules జరగడం తమ దృష్టికి తేవడం జరిగింది. తమరు చెప్పినట్లు గట్టిగా కొన్ని strictures కూడ యిక్కడ pass చేయడం జరిగింది. అయినప్పటికి అదే continue అవుతోంది. ఒకరకంగా contempt of House గా పరిగణించడం భావ్యం అని చెప్పారు- తమతో మేము సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాము. అసలు దీనికి ఎవరు ప్రధాన బాధ్యులు. ఈ Executive లో అంతటికీ Head గా ఉన్న Council of Ministers బాధ్యత వహించాలి. ఎన్నిసార్లు ఇక్కడ చెప్పినా ఏదో జరిగిపోయిందేదో జరిగిపోయిందనే విధంగా గాకుండ యికముందైనా యిటువంటివి జరగకుండ కట్టుదిట్టాలు చేయవలసి యున్నది. తప్పనిసరిగా యికముందైనా యిటువంటివి జరగకుండ చేయాలి. ఇదే సందర్భంలో సభ్యుల విషయంలో ఒకమాట మనవిచేయక తప్పదు. ఏవైనా రూల్సు సభముందుకు తెస్తున్న సందర్భంలోగాని, అనేక రిపోర్ట్సు యిక్కడ పెట్టుతున్నప్పుడుగాని— వాటన్నింటిని పరిశీలించి డిస్కస్ చేసే హక్కు తగినట్లుగా వినియోగించుకొనడంలేదని ఆ lapse మా పట్ల కూడ ఉన్నదని మనవి చేస్తున్నాను. ఇటువంటి lapses జరగకుండ ఉండేట్లు తమరు express చేసిన అభిప్రాయాలతో ఏకీభవిస్తున్నాను. ఏదైనా యిక్కడ చెప్పినప్పుడు—మంత్రులు apology యిచ్చే పద్ధతిలో కాకుండా, సక్రమంగా వ్యవహరించాలి. దీనికి సంబంధించి రూల్సులో అయినా మార్పుచేసి ప్రొసీజరులో మార్పులు తెచ్చి యికముందు యిటువంటివి జరగకుండా చేయాలని మనవి చేస్తున్నాను.

Sri A. Madava Rao :—This requires drastic action, because it has become often a matter of fact and a course for them. As a matter of fact, when we get audit reports, we find several cases of misappropriations and other malpractices involving the public exhquer. Such being the case, when long delay is caused, it leads to one presumption, namely, that malpractiees are sought to be covered by such delay, One important factor to be considered therefore is how best to give a proper teaching—by the House, by the Speaker—to the Ministers, so that they may not repeat the samething. As I submitted, recent audit reports reveal several malpractices. Is it to cover the malpractices that the delay is caused or is it a dereliction of duty or negligence on the part of the Ministers and concerned civil servants working under them. That is a matter to be probed into very effectively; otherwise, the very functioning of democracy will be defective.

శ్రీ జి. వెంకటరెడ్డి (ఫరచూరు) :—అధ్యక్షా, మీరు దీనికి సంబంధించి నంతవరకు క్లియర్ గా అభిప్రాయానికి వచ్చి చెప్పేశారు. మీ అభిప్రాయంతో పూర్తిగా నేను ఏకీభవిస్తూ ఒక విషయం దృష్టిలో పెట్టుకోవలసియుంటుందని మనవి చేస్తున్నాను. ఇదివరలో Electricity Board కు సంబంధించి దీని విషయంలో delay చేయడం జరిగింది. తమరు warning కూడ యిస్తూ future లో యిటువంటివి జరగడానికి వీలులేదని చెప్పడం జరిగింది. సంతోషం. అయితే దీనికి ఎవరు బాధ్యులు, ఎవరు కారు,—అనేది వచ్చినప్పుడు టెక్నికల్ గా యిక్కడ మినిష్టర్ బాధ్యులైనప్పటికి దీనికి కారకులు ఎవరు అనేది చూడాలి. నిజంగా సెక్రెటరీస్ గాని, ఆఫీసర్సుగాని అక్కడ కారకులైన వారి మీద immediate గా చర్యతీసుకోకపోతే future లో చాలా అవాంతరాలకు దారి తీస్తుందనే విషయం ఉన్నది. వెంటనే concerned officer మీద చర్యతీసుకోవలసి యున్నది.

Technically and morally, the Minister is responsible, but on the concerned officers also you have to take action. That is my opinion.

Sri P. Narasinga Rao :—We cannot take action against the officers.

Mr. Speaker :-He says action should be taken on the Ministers as well as the concerned officers.

Dr. T. V. S. Chalapathi Rao :—How do officers come into the picture ?

Sri G. Venkata Reddy :—I am putting the responsibility on both of them. Technicaliy and morally, they are responsible,—the Ministers. It is for the Minister to initiate action....
పర్సనల్ గా, మోరల్ గా మినిస్టర్సు రెస్పాన్సిబుల్ అయినా యీ కార్యక్రమం జరపవలసినది. ఆఫీసర్సు కాబట్టి అటువంటి ఆఫీసర్సు మీద కూడ చర్యతీసుకోక పోవడం మంచి పనికాదు. కనుక ఆఫీసర్సు మీద కూడ action తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి. ఎస్. మూర్తి :—అధ్యక్షా, తమరు చాల తీవ్రమైన విషయాన్ని సభ ముందుకు తెచ్చినందుకు ధన్యవాదములు. ఇది కొన్ని సంవత్సరములనుంచి జరుగుతూ వస్తోంది. Electricity Board గురించి 8 సంవత్సరముల రిపోర్టు పెట్టారు. అది ఎప్పుడు చదవాలి? మేము objections ఎప్పుడు raise చేయాలి? ఇక్కడ దైనందిన కార్యక్రమం జరుగుతుండగా 8 సంవత్సరముల రిపోర్టు, ఎప్పుడు చూడాలి? తమరు ఎప్పుడో warning యిచ్చారు. కాని దానికి apology యిస్తే సరిపోతుందనే పద్ధతిలో వారున్నారు. ఇక్కడ లెజిస్లేచర్ ఉంది—Law making Boyd అటువంటప్పుడు యిక్కడ మినిస్టర్సు తమ యొక్క బాధ్యతలను మరచిపోవడం జరుగుతోందని. చెప్పడానికి విచారిస్తున్నాను. ఈ Sovereign Body ని Contempt గా చూడటం—అడ్మినిస్ట్రేషన్ బురాక్రటిక్ అయిపోయి, మంత్రులు బలహీనులయి పోయి ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడి—యిక్కడ చెప్పినది దులుపుకుపోతూ, వచ్చే సెషన్‌వరకు ఏమీ ఉండదులే అనేవిధంగా మంత్రులున్నారు: ఏదో యిక్కడ మామూలుగా apology పద్ధతిలో పోతుంటే సరిపోతుందిగదా అనేవిధంగా కాకుండా తప్పకుండా సభముందు సకాలంలో కాగితాలు పెట్టగలిగేటట్లు గట్టి చర్య తీసుకోవాలి. ఇది అషామాషీగా తోసేస్తే కాదు. ఏ సంవత్సరానికా సంవత్సరం రిపోర్టు రాకుండ అయిదేళ్ళయిన తరువాత వస్తే ఎట్లా? అటువంటివి జరగకుండ తగినచర్య తీసుకోవాలని. యిది తేలికగా వదలివేయవలసిన విషయం కాదని మనవిచేస్తున్నాను. ఈ విషయంలో frustration ఏర్పడుతోంది. దీనికి solution కోసం మాముందు ఉంచినందుకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

శ్రీ టి. సి. రాజన్ :—అధ్యక్షా, ఇప్పుడు మన శాసనసభలోనేకాకుండా దేశం మొత్తంపైన యిది మొగటపర్యాయం అనుకొంటాను—యీ విధంగా సమస్యను హౌసుముందుకు తీసుకురావడం. ఇటువంటివి లోగడ సంభవిస్తున్నప్పుడు చాల బాధపడుతున్నారు. ఇటు మాకు బలంలేదు కాబట్టి మంత్రులను ఏమీ చేయలేకుండా ఉన్నాము. ఈ విధంగా వారు నిర్లక్ష్యం చేస్తున్న సందర్భాలు అనేకం ఉన్నవి. దీనిని గురించి తాము చైర్ నుంచి రావడం సంతోషదాయకమైన విషయం. దీనికి వెంకటరెడ్డిగారు చెప్పినట్లు అధికార్లు నిర్లక్ష్యం మననుది వప్పుకొనడం మాత్రమేకాదు, అధికార్లు శ్రద్ధగా లేకపోతే పైన మంత్రివర్గం వున్నది. మంత్రివర్గం పూర్తిగా బాధ్యత తీసుకోవాలి. ఇప్పుడు ముఖ్యంగా యీ సమస్య మంత్రివర్గం రాజీనామా చేయాల్సి ఉన్నది. అసెంబ్లీ ఎడల మంత్రివర్గం విశ్వాసపాత్రంగా లేనప్పుడు దానిని ప్రతిపక్ష సభ్యులే కాదు; ప్రభుత్వపక్ష సభ్యులుకూడ అందరూ చాలా తీవ్రంగా తీసుకొని ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉన్నదని చెప్పటానికి అంగీకరించి దీనికి సుముఖంగా వోటు చేయాలని నేను ప్రార్థిస్తున్నాను.

శ్రీ బి. నరసింహారెడ్డి (కొల్లాపూర్) :— అధ్యక్షా, ఈ ఇష్యూకు సంబంధించి అందరికీ ఏకాభిప్రాయం ఉన్నట్లు కనబడుతున్నది. అయితే యీ బాధ్యత

డిపార్ట్‌మెంట్‌ది అన్నట్లుగా, డిపార్ట్‌మెంట్ సమస్యగా కొందరు మిత్రులు చెబుతున్నారు. ఇది ప్రభుత్వానికి శాసనసభకు మధ్య ఉన్న సంబంధమని నేను భావిస్తున్నాను. ఇది కంటెంప్ట్ ఆఫ్ ది హౌస్ క్రిందకు వస్తుంది. శాసనసభఎడల ప్రభుత్వముయొక్క నిర్లక్ష్యవైఖరి, శాసనసభను గుర్తించినటువంటి వైఖరి అనేక సందర్భాలలో కనబడుతున్నది. ఇది ఒక డాక్యుమెంటరీ ప్రూఫ్‌గా ప్రభుత్వముయొక్క బాధ్యతారహితమైన వైఖరిగా మన ముందుకు వచ్చిందికాబట్టి—ప్రభుత్వముపై అభిశంసన తెలపటమేకాదు ; ప్రభుత్వం రాజీనామా చేయవలసిఉంది. అయితే యీ ప్రభుత్వం ఇంతకుమించిన సమస్యలపైననే, పరిపాలన దుష్ఫలితాల అంశాలమీదనే రాజీనామా చేయలేదు. ఈ సమస్యమీద ప్రభుత్వం రాజీనామా చేసే విజ్ఞత ప్రదర్శిస్తుందని నేను అనుకోను. ఇది యీ ప్రభుత్వముయొక్క అనర్హతను రుజువుచేసే వాస్తవ విషయం కాబట్టి దీనిపైన యీ ప్రభుత్వముమీద ప్రభుత్వముయొక్క మంత్రులపైన తీవ్రమైన చర్య తీసుకోవాలని నేను భావిస్తున్నాను.

Sri T. Ramaswamy:— Mr. Speaker, Sir, I thank you very much for calling upon me. ఈ అడ్మినిస్ట్రేటివ్ రిపోర్టులు ప్రతి సంవత్సరము పెట్టవలసినదే. అయితే 15 వేల పంచాయతీలు, ప్రతి పంచాయతీబోర్డు వారి అడ్మినిస్ట్రేటివ్ రిపోర్ట్ పంచాయతీ సమితికి పంపించాలి. వారు ఆ విషయాలన్నీ కలెక్ట్‌చేసి కన్‌సాలిడేట్ చేసి జిల్లాపరిషత్‌లకు, తర్వాత జిల్లాపరిషత్‌లు గవర్నమెంట్‌కు పంపించవలసిఉన్నది. అయినా, ఐదారుఏండ్లు అయిపోయిందంటే— ఇది చాలా తప్పు, పొరపాటు అని మనవిచేస్తున్నాను. నేను మా ఆఫీసర్స్ స్టేట్‌మెంట్ తీసుకొన్నాను. నేను స్పెషల్ సెక్రటరీయొక్క స్టేట్‌మెంట్ తమకు ఇచ్చాను. I am very sorry it has occurred. He has tendered an unqualified apology. I also apologise to you and to the House for the lapse. Certainly it is a lapse. నేను ఒప్పుకొంటున్నాను.

Dr. T. V. S. Chalapathi Rao :— Is the House assured, Sir, that it would not happen at least in future?

श्री बदरी विशाल पित्ती :– अध्यक्ष महोदय, यह बहुत घंबीर मामला है एक मंत्री नहीं दो नहीं तीन मंत्री इस में इन्वल्व है। मेरि राय मे कागज पर तो तीन है लेकिन श्री तिम्मा रेडडी भी इस के जिम्मेदार है। ६३-६४ से ६८–६९ तक के मारकेटिन्ग मंत्रीं पर भी इस के जिम्मेदार है। गलती तो हो गई है और बहानें बना रहे है पंचायत राज मंत्री पर भी इस की जिम्मेदारि आती हैं। यह सामला बाहर भी आ चुका हैं आप इस को सदन मे महत्व नही दे रहें हैं। आप की तरफ से यह मामला आया हैं मैं कहुंगा कि मंत्रियों को त्याग पत्र देना चाहिए। क्योंकि मंत्रि मंडल की जईन्ट रेसपांसबिलिटी हैं इस लिए सब मंत्रियों को अपना त्याग पत्र देना चाहिए। सिर्फ माफी मांगनें से काम नहीं चलेगा उन को बहादुरि से तुरन्त त्यागपत्र देना चाहिए।

శ్రీ టి. పురుషోత్తమరావు :— అధ్యక్షా, ఇది చాలా ప్రధానమైనది. చాలా సున్నితమైన వాతావరణంలో యీ చర్చ జరుగుతున్నది. కంటెంప్ట్ విషయంలో తమరు తమ అభిప్రాయం చెప్పారు. ఇపుడు సభయొక్క అభిప్రాయం కంటెంప్ట్ విషయంలో వేరుగా ఉండటానికి నైతికంగా వీలులేదు. మంత్రిగారు జరిగిన విషయాలు పొరపాట్లు అని చెబుతూ క్షమాపణ కోరిన విషయం మనముందుకు వచ్చింది. క్షమాపణతో యీ విషయం పోదనే అభిప్రాయం తమరు వెల్లడించారు. ఈ విషయంలో తమరు ఇచ్చిన అభిప్రాయాన్ని యీ యొక్క సభముందు వచ్చిన విషయాన్ని ఏకగ్రీవంగా యీ హౌస్ యీ కంటెంప్ట్‌ను ఒప్పుకొంటూ—ఇందాక సమాధానం ఇచ్చిన మంత్రిగారు కనీసం రాజీనామా ఇస్తే నైతికంగా వారియొక్క విలువ రుజువు చేసుకొన్నవారు అవుతారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్) :— అధ్యక్షా. పంచాయతీబోర్డులు పంచాయతీసమితులకు పంచాయతీసమితులు జిల్లాపరిషత్‌లకు, జిల్లాపరిషత్‌లు గవర్నమెంట్‌కు పంపించేటప్పటికి ఆలస్యం అవుతున్నదని—అది పొరపాటు అని అంగీకరించినప్పటికీ—అది ఒక సర్వసాధారణ విషయంగా మంత్రిగారు చెప్పారు. వారు డెమాక్రసీని ఎంత గౌరవిస్తున్నారో దానికి ఇది ప్రబల నిదర్శనము. సమితులు పంపించకపోతే వారిపైన యాక్షన్ తీసుకోవాలి. జిల్లాపరిషత్‌లు పంపించకపోతే వాటిపైన యాక్షన్ తీసుకోవాలిగాని—ఆ బాధ్యత అంతా క్రింది వారిదని చెప్పటం ఏ మాత్రం సహించరానిది. కనీసం వారు రాజీనామా ఇవ్వటం మంచిది. రాజీనామా ఇవ్వకపోతే సెన్సర్ అయినా చేసి, ఇటువంటిని ఇకముందు జరగకుండా చూసి వారికి యీ హౌస్ ఎడల గౌరవం ఉన్నదని నిరూపించుకోవలసిన అవసరం ఉంది.

Sri G. Sivayya (Puttur) :—Mr. Speaker, Sir, I am clear about this, that there is negligence on the part of the administration. That is because the Ministers are not realising that they are responsible to this House; I only blame the Ministers. It is because they could not be strict and rigid in regard to certain procedures and the Administrators have taken things into their own hands; they could not act promptly in time. This is a matter which I do not consider as one of excuse. If I were there I would have tendered my resignation on a quarter sheet of paper. It is a question of responsibility to us. If they realise in their heart and mind that this House is supreme and they need to obey and proceed according to the rules and regulations they would not have neglected these things, Sir. It may not be wilful but it is gross negligence of duties not to place these things on the Table of the House. If we allow these things to continue like this, something will take place in future and they may hold the view that after all there are precedents in the House and they would be excused and that nothing is going to happen. We should not give them that impression. In the interests of administration, we should take a rigid view and go according to law. It has, therefore, to be taken as clear contempt and whoever is responsible should be punished according to rules and regulations.

శ్రీ కె. అచ్యుతరెడ్డి (కొడన్‌గల్) :—అధ్యక్షా, డిగ్నిటి ఆఫ్ ది హౌస్ ప్రాముఖ్యతనా లేకపోతే మినిస్టర్ పదవి ప్రాముఖ్యతనా అనేది చర్చ. ఈ తీరుగా కన్‌వెన్‌షన్స్ క్రియేట్ అయినాయి. అది చరిత్రలో తక్కువగా లేవు. బ్రిటిష్ పార్లమెంటులోగాని, ఎక్కడైనాగాని ఈ తీరు ఎగ్జాంపుల్స్ కావలసినవి దొరుకుతాయి. అటువంటి పరిస్థితి వచ్చినప్పుడు హౌస్ డిగ్నిటికి. హౌస్ యింపార్టెన్స్, సూప్రిమేసి ఆఫ్ హౌస్ మెయిన్‌టెయిన్ చేసేటందుకొరకు మినిస్టర్స్‌గాని సంబంధమైన మినిస్టర్స్‌గాని రిజిగ్నేషన్ పెడితే యింకా దీని ప్రెస్టిజ్ పెరుగుతుందని నేను అనుకుంటున్నాను. ఇది నా ఒక్కరి అభిప్రాయం కాదు. డెమొక్రసిలో ఫెయిత్ ఉన్నవారి అందరియొక్క అభిప్రాయం యిదే తీరుగా వుంటుంది. వ్యక్తిగతంగా ఒక మినిస్టర్ వుంటే వుంటాడు పోతే పోతాడు గాని ఒక ఆచారం, ఒక కన్‌వెన్‌షన్, ఒక పద్ధతి క్రియేట్ అయింది. ఈ రోజు మనం ఉత్పన్నం చేసినాము అంటే యిది తరతరాలుగా పడివుంటుంది. దీనికి ఒక ప్రాముఖ్యత కలుగుతుంది. లేకపోతే ఏదో అన్‌కండిషనల్ అపాలజి నేను చేస్తున్నాను సరే అంటే ఈ తీరుగా జరిగితే చాల చులకనగా చూసినవాళ్ళం అవుతామేమో, రేపు వచ్చే చరిత్రకారులు హౌస్‌ను కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ చాల చులకనగా చూసినవారిని వ్రాస్తారేమోనని నేను అభిప్రాయపడుతున్నాను. అందుకని హౌస్ డిగ్నిటి మెయిన్‌టెయిన్ చేసేటందుకొరకు, హౌస్ సుప్రిమెసి మెయిన్‌టెయిన్ చేసేటందుకొరకు మినిస్టర్స్ ఎవరు చెప్పకముందే వీళ్లు రిజైన్ చేస్తారని నేను ఆశించుతూ మీతో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె. మల్లారెడ్డి (పెద్దపల్లి) :—అధ్యక్షా, తమరు శెలవిచ్చినట్లు అండర్ స్టాట్యూట్స్ మన దగ్గర రిపోర్ట్స్ పెట్టకపోతే సభ్యులు చదువుకోడానికిగాని. లేదా సేకరించడానికిగాని దానిపై విమర్శలు చేయడంకొరకు ఎంత ఆలస్యం జరుగుతుందో అది వేరే విషయం. పోగా మంత్రులు ఒక ఆర్డర్ వేసినతరువాతకూడ సంవత్సరాలకొలది సెక్రటేరియట్ వెంబడి గౌరవసభ్యులు తిరిగినప్పటికికూడ జాయింట్ సెక్రెటరి సెక్రటరీస్ జవాబు చెప్పేది ఏమిటంటే పంచాయితి రాజ్‌లో జిల్లాలనుంచి జవాబులు రావడంలేదు. దయచేసి మీ రేపోయి పైరవి చేసుకొని దీనికి జవాబులు తెప్పించండి అని చెప్పించుకొనేటటువంటి గతి గౌరవసభ్యులకు పట్టింది అంటే మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎటునుంచి ఎటు పోతోందో? ఎలక్షన్‌లకు సమయం యివ్వడం తరువాత సంవత్సరం పొడుగునా ఎలక్షన్‌లు అంటే సంతోషం. అది తప్పితే మన నిర్మాణ కార్యక్రమం ఏమైనా యున్నదా? మన దేశానికి సేవ చేస్తున్నామా మనం మంత్రులమై, శాసనసభ్యులమై ఏమైనా శాక్రిఫైసెస్ మనవి వున్నాయా అన్నమాట మరచిపోయినందుకు ఈ విమర్శ యిక్కడ చేసినందుకు చాల బాధకరంగా యున్నది. విచారకరంగా యున్నది. మంత్రులు ఒక ఫైల్ తమ ముందుకువస్తే, ఒక ఆప్లికేషన్‌వస్తే దానిపైన ఏమి చర్య జరిగింది. ఎన్నాళ్లకు జరిగింది. ఏమైనా కన్‌స్ట్రక్టివ్ సైడ్ ఆలోచిస్తున్నామా లేదా లేక ఆంధ్ర ప్రదేశ్‌లో యివ్వాళ ఏమైనా పని అవుతుందా లేదా ప్రభుత్వంనుంచి అని ఆలోచించకపోతే మన ఆంధ్రప్రదేశ్ యొక్క దురదృష్టం అని నేను అనుకుంటు

న్నాను. తమరు ఈ విషయాన్ని చర్చకు పెట్టినారు. చాలమంది గౌరవ సభ్యులు చక్కగా విమర్శలు చేశారు. అన్ని విషయాలుకూడ మంత్రుల దృష్టికి వచ్చినవి మంత్రులకు యిది అలవాటు అయిపోయింది. ఇది కేవలం అలవాటు. ఇవ్వాళ ఈ విషయం మనం చెప్పినప్పటికి కూడ యిది వారి మనస్సులో ఉంటుందా? మనం ఒక ఎగ్జాంపుల్‌గా తీసుకోవాలి. ఇవ్వాళ ఈ గౌరవ సభ్యులందరు విమర్శ చేసినారు మనలను, యికముందు యిటువంటి పొరపాట్లు జరుగుతాయా అని వారు అనుకుంటున్నారనికూడ నాకు నమ్మకంలేదు. తమరు హెచ్చరించినందుకు, మేము అందరము వారితో మనవి చేసినందుకు ఇప్పటికైనా ప్రభుత్వం కండ్లు తెరచి యికముందు పొరపాట్లు చేయరని ఈ గౌరవసభకు ఎంత గౌరవం వున్నదో ఆ గౌరవాన్ని కాపాడతారని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. మహానంద :—అధ్యక్షా, తమరు ఈ విధంగా అసెంబ్లి ముందుకు తీసుకురావడం ఉత్తమోత్తమమైన సాంప్రదాయాన్ని నెలకొల్పారు. ఈ విధంగా అన్‌చెక్‌డ్‌గా వదలిపెట్టినట్లయితే ప్రజాస్వామ్యం మనుగడకే చాల విఘాతం ఏర్పడుతుంది అని నేను మనవిచేస్తున్నాను. కాగితములు సమయంలో పెట్టవలసింది పెట్టకపోతే శాసనసభ జరుగుతూ వుంటేకూడ వారి యిష్టం వచ్చినట్లు సంచార కార్యక్రమాలకు పోవడం శాసనసభను ఒక ప్రక్కకు నెట్టివేసినట్లుగా బాధ్యతారహితంగా ప్రవర్తించేటటువంటి పద్ధతిలో ప్రభుత్వాన్ని నడిపేటటువంటి పెద్దలు, యంత్రాంగాన్ని నడపవలసిన పెద్దలు, మంత్రులుగా ఉన్న పెద్దలు యిలా చేస్తుంటే ఏ విధంగా ప్రజాస్వామ్యాన్ని ఈ రాష్ట్రంలో నెలకొల్పగలరు? ప్యూరిటి ఆఫ్ అడ్మినిస్ట్రేషన్. ప్ర్యూరిటి ఆఫ్ లా అనేదికూడ ఏ విధంగా అమలు జరపగలరు? అవి చాల అనుమానాలకు తావు యిస్తున్నదని మనవి చేస్తున్నాను. తమరు చూస్తున్నారు. రోజూ ప్రశ్నలు జవాబు చెప్పాలంటే లేకుండాపోవడం, యిష్టంవచ్చినట్లు సంచారాలకు పోవడం, కాగితాలు పెట్టాలంటేకూడ లేకపోవడం. ఇప్పుడు గౌరవ సభ్యులు కొంతమంది చెపుతున్నారు. ఇదంతా క్రింద ఉండే ఉద్యోగస్థులు చేసే పొరపాటు. మంత్రులుకూడ బాధ్యతఉన్నా వారు చేస్తున్నారు అని అంటే- కంచె చేను మేస్తే యింకేమి చెప్పాలి. యథా రాజా తథా ప్రజా అన్నట్లుగా రాజుగా ఉండేటటువంటి ఆయన క్రమశిక్షణ ఏర్పాటు చేసుకొనిచేస్తే గాని యిది సక్రమంగా జరగడానికి అవకాశం ఉండదు. తుదకు తమకు తెలుసు. ఒక్కొక్క మంత్రి దగ్గరకు ఒక కాగితం వస్తే మూడు ఏండ్లు నాలుగు ఏండ్లు ఆయన దగ్గరకు. ఈయన దగ్గరకు అసులో గొట్టం మాదిరి తిరుగుతూ ఎన్నాళ్ళు కాగితాలు వారే దగ్గర పెట్టుకుంటున్నారో మనం చూస్తున్నాము. అందువల్ల యిలాంటి విషయాలలో తమరు నిష్పాక్షికంగా న్యాయంగా, ధర్మంగా తమరంతట తమరు, మేము తీసుకువచ్చి మేము మా గోడు చెప్పుకోవలసిందని మా అందరి తరపున తమరు తీసుకువచ్చారు. కాబట్టి చైర్‌యొక్క గౌరవం రాష్ట్రంలోనే కాకుండా యావత్ భారతదేశంలో ఉండే అన్ని శాసనసభలకు

మనం మార్గదర్శకంగా ఉండాలంటే తీవ్రమైన కఠినమైన చర్య ఈ ప్రభుత్వాన్ని నడిపేటటువంటి రథ చోదకులమీద తమరు తీసుకోకపోయినట్లయితే యింక రథం బుడింగ్ అవుతుంది. అందువల్ల తమరు నిష్పక్షపాతమైన దృష్టితో తప్పక చర్యతీసుకోవాలని నేను కోరుతున్నాను.

[Mr. Deputy Speaker in the Chair]

శ్రీ జి. బి. అప్పారావు (జామి) :— అధ్యక్షా, సభయొక్క గౌరవ ప్రతిష్టలు ఎప్పటికప్పుడు కాపాడుతూ ఉన్నందుకు ప్రప్రథమంగా సభాధ్యక్షుల వారికి కృతజ్ఞత, అభినందనలు తెలుపక తప్పదు. ప్రభుత్వం చేస్తున్నటువంటి అనేకమైన పొరపాట్లలో యిది ఒక తప్పు. మొత్తంమీద ఈ ప్రభుత్వాన్ని తప్పుల తడక అని చెప్పక తప్పదు. పొరపాటునో గ్రహపాటునో ఒక తప్పు జరిగింది అంటే ప్రభుత్వాన్ని క్షమించడం న్యాయమే. అదే పనిగా అలవాటు అయి పోయింది. క్రానిక్ డిసీజ్‌గా అయిపోయినందున సరైన మెడిసిన్ కనిపెట్టడం కష్టం. ప్రభుత్వానికి తప్పులు చేయడం, పాపాలు చేయడం చాల అలవాటు అయిపోయింది. ఒక పంచాయితినుంచి ఒక సమితినుంచి ఒక జిల్లాపరిషత్‌నుంచి ఎడ్మినిస్ట్రేటివ్ రిప్లయ్ ఒక గంట ఆలస్యం అయినట్లయితే ఎక్స్‌ప్లనేషన్‌మీద ఎక్స్‌ప్లనేషన్, టెలిగ్రామ్స్‌మీద టెలిగ్రామ్స్ ఈ ప్రభుత్వ సిబ్బంది దగ్గరనుంచి పరుగెత్తి వస్తున్నాయి. అలాంటిది సంవత్సరాల తరబడి ఈ ప్రభుత్వం మరచి పోవడం ఏ స్థితిలో మన ప్రభుత్వం ఉన్నదో ఊర్ధ్వలోకంలో ఉన్నదో, అధో లోకంలో ఉన్నదో ఊహించడం చెప్పుకోవడం చాల కష్టం. ఇట్లాంటి ఘోరమైన తప్పులు మన ప్రభుత్వం చేస్తున్నప్పుడు ప్రత్యేకించి ఈ సభను యింత అగౌరవ పరుస్తూ ఉండేటప్పుడు యిది చాల సుదీర్ఘంగా ఆలోచించవలసిన విషయం. సామాన్యంగా వదలిపెట్టవలసిన పని కాదు. ఈ సభ యిప్పుడు సముచితమైనటు వంటి యాక్షన్ ఈ గవర్నమెంటుమీద తీసుకురాకపోతే ఈ సభ తాలూకు ప్రతిష్టను, సభ్యులు గుర్తించినవారు కారేమోనని నా భయం. అందుచేత తప్పనిసరిగా మీరు తక్షణమే దీనికి బాధ్యులైన మంత్రులదగ్గరనుంచి ముందు ఒక ఎక్స్‌ప్లనేషన్ తీసుకొని సభకు సమర్పించిన తరువాత సముచితమైన యాక్షన్ ఆ మంత్రులమీద తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ మాతె వెంకటనారాయణ :—అధ్యక్షా, అయిన దానికి కానిదానికి మంత్రివర్గం రాజీనామా చేయాలని కోరే ప్రతిపక్షం................(ఇంటరప్షన్) విప్పన్న చెప్పిందే వేదం అన్నట్లుగా ప్రతిపక్షంవారు చెప్పిందే ప్రజాస్వామ్యం కాదు. నేను చెప్పేది కూడా దయచేసి వినండి.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు :—ప్రతిపక్షం వారు చెప్పడంకాదు, గౌరవనీయులైన సభాపతిగారే సెలవిచ్చారు. దీనివలన తీవ్ర పరిణామాలను కూడా వారు సూచించారు.

శ్రీ మాలె వెంకటనారాయణ :—ఇంతకుముందు వారు మాట్లాడినప్పుడు మేము ఎంతో సహనంతో విన్నాం. వారుకూడా మేము చెప్పేది దయచేసి వింటే బాగుంటుంది.

శ్రీ జి. బి. అప్పారావు :—వెంకటనారాయణగారు పోర్టుఫోలియోలేని శాఖను నిర్వహిస్తున్నట్లుగా వున్నది.

శ్రీ మాలె వెంకటనారాయణ :—ప్రజాస్వామ్య యుగంలో........ ప్రజాస్వామ్యం గురించి క్షుణ్ణంగా తెలిసిన విషయమేమిటంటే—మంత్రులు అనేవారు పాలసీ మేకర్స్....

శ్రీ సి. వి. కె. రావు .— ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్. మాలె వెంకటనారాయణగారికి ప్రజాస్వామ్యం అనడానికి హక్కు లేదు.

శ్రీ మాలె వెంకటనారాయణ :—ప్రజాస్వామ్య యుగంలో మంత్రులు పాలసీ మేకర్స్, కాని ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారికి చాలా తక్కువ. ఏది ఏమైనప్పటికి............

(ఇంటరప్షన్)

ప్రజాస్వామ్యం అంటే ఏమిటి? ప్రజాస్వామ్యంలో మంత్రులు ఏమి చేయాలి? ఆఫీసర్స్ బాధ్యత ఏమిటి? తెలియనివారు అమాయకంగా చెబుతూవుంటారు.... వారు ఏమీ అర్థం చేసుకోలేరు ...కాని తెలిసినవారు చెప్పినప్పుడు విని అర్థం చేసుకోవాలి; ఏమైనా అందులో నుండి నేర్చుకోవలసినది వుంటే నేర్చుకోవాలి....ఈ బిల్సు...సాధారణంగా ఆఫీసర్సు ఎప్పటికప్పుడు పెడుతూ వుండాలి; కాని ఏ కారణంవల్లనైతేనేమి, ఆఫీసర్సు పెట్టకపోవడం వల్ల.... దానివి హిమాలయ పర్వతం గంగలో మునిగిపోయినంతగా.... ఆకాశానికి బొక్కలు పడినట్లుగా అరిచే వారికి....

(ఇంటరప్షన్)

నేను ముఖ్యంగా యీ సందర్భంగా ప్రభుత్వాన్ని కూడా హెచ్చరించేదేమంటే....

Mr. Deputy Speaker :—The Speaker has brought to the notice of the House..సభ్యులు పెట్టలేదు; ఆ రిఫ్లెక్షన్ డైరెక్టుగా యివ్వకుండావుంటే మంచిది. అది గమనించండి.

శ్రీ మాలె వెంకటనారాయణ :—అధ్యక్షా, అప్పుడప్పుడు ప్రతిపక్షంవారు చేసే పొరపాటే నేనూ చేశాను. కాని, ఇది ముఖ్యంగా రెడ్ టేపిజమ్‌వలనతప్ప మరొకరకంగా జరగలేదని మనవిచేస్తున్నాను. ఈ సందర్భంలో నేను మనవి జేసేదేమంటే శాసనసభకు సంబంధించే యీ విధంగా వున్నప్పుడు, యింక మామూలు ప్రజానీకానికి యింకా ఎంత యిబ్బంది అవుతుందో గమనించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(Mr. Speaker in the Chair)

అందువలన. నేను ప్రభుత్వాన్ని యీ సందర్భంలో హెచ్చరిక చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :—దయచేసి ఒక విషయం గమనించండి. ఇది కొత్తగా వచ్చిన విషయం కాదు. ఎనిమిది సంవత్సరాలుగా యీ విషయాలు హౌస్ దృష్టికి తీసుకువస్తున్నప్పటికి....no action has been taken so far. I was forced to bring it to the notice of the House.

శ్రీ మాలె వెంకటనారాయణ :—అందువలననే, ప్రభుత్వానికి కూడా నేను హెచ్చరిక చేస్తున్నాను. తమరు వినలేదేమో .... శాసనసభకు సమర్పించే వాటి విషయంలోనే యీ విధంగా వున్నప్పుడు, యింక మా మతాలు ప్రజా నీకానికి సంబంధించి, కరెస్పాండెన్స్ యితరత్రా వారు యీ డిలె వలని ఎంత బాధపడడం జరుగుతున్నదో ప్రభుత్వాన్ని గమనించవలసినదిగా కోరుతున్నాను. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వయంత్రాంగాన్ని, ఆఫీసర్సును తగిన అజమాయిషీలో పెట్టకపోయినట్లయితే, ఈ ప్రభుత్వంలో ప్రజలకు విశ్వాసం తగ్గిపోతుందని హెచ్చరిక చేస్తున్నాను. అయితే అయిన దానికి కానిదానికి రాజీనామా చేయమనే నినాదాన్ని లేపడం మాత్రం తప్పు అని మనవి చేస్తున్నాను. జరిగిపోయిన దానికి మంత్రులు క్షమాపణ చెప్పుకున్నారు. ఇంక, దీనిని యింతటితో విడిచి పెట్టడం మంచిదని నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను.

శ్రీ బి. నరసింహారెడ్డి :—ఈ అవమానకరమైన దానిని సమర్థిస్తున్నందుకు మీరు ఎందుకు క్షమాపణ చెప్పుకోవాలి.

శ్రీ బి. పాపిరెడ్డి (ఆలూరు) :—అధ్యక్షా, నామనవి, ఇది కేవలం క్షమాపణతో పోయేది కాదు. ప్రభుత్వం యీ విధంగా పదేపదే పొరబాట్లు చేయకుండా తప్పుచేసిన మంత్రులను—స్కూలులో తప్పుచేసిన పిల్లకాయలను బెంచీ ఎక్కించినట్లుగా—అదేమాదిరిగా రేపు కొశ్చన్ అవర్ కాంగానే ఆ ముగ్గురు మంత్రులను బెంచీ ఎక్కించాలని కోరుతున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, ఈనాడు మీరు ఇలావిపరీతమైన సమస్యను హౌస్ ముందుకు తీసుకువచ్చినందుకు మేమందరమూ తమకు ధన్యవాదాలు అర్పిస్తున్నాము. దీనివలన మంత్రులు బుద్ధి తెచ్చుకుంటారని ఆశిస్తున్నాను. ఎన్ని సంవత్సరాలైనప్పటికి, పదేపదే అదేవిధంగా చేస్తూ, చివరకు స్పీకర్ గారు యీ విషయాన్ని తీసుకురావలసి రావడం చాలా విచారకరమైన సంగతి. మంత్రులనుండి అపాలజీ తీసుకోవడంతో యిది పూర్తి కాదు. వారు తమపదవులకు రాజీనామా ఇవ్వడం హెల్దీ కన్‌సెప్షన్ అవుతుంది. బెంచీ ఎక్కడం, గుంజీలు తీయడం కాదు, వారు రాజీనామా పెట్టాలని నేను కోరుతున్నాను.

श्री बदरी विशाल पित्ती :—प्रिविलेज के बारे मे कितना महत्व हैं, मिनिस्टर्स को रिप्रमांड करना या राजीनामा देना ही हैं..

" Each House is the guardian of its own privileges; it is not only the sole judge of any matter that may arise which infringes

upon those privileges but can, if it deems it advisable. punish either by imprisonment or reprimand...."

या तो जेल जानें लायक काम करतें हैं

"Any person whom it considers to be guilty of contempt"

कंटसप्ट किय हैं यह तो यह भी मानते हैं ।

Sri C. V. K. Rao :—I recommend one day imprisonment·

Mr. Speaker;- Let me pose the issues now before you. First issue is whether it amounts to contempt of the House on the part of the concerned Minister. The second thing is whether only Ministers are responsible or the other concerned officers, Heads of Departments also are responsible. The third thing is -if once it is held by the House that it amounts to contempt of the House the next thing is the nature of punishment to be awarded to these people-whether it is reprimand or something else-it is a different matter. But it is for the House to decide. The first thing is whether it amounts to contempt of the House, then the persons who will be held responsible for this contempt of the House and the third thing will be the nature of the punishment to be awarded.

శ్రీ కె. మునుస్వామి :—అధ్యక్షా, ఈ సబ్జెక్టు సభముందు పెట్టినందుకు మీకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను. కంటెంప్ట్ ఆఫ్ హౌస్‌కు సంబంధించి యిది వరకు మనం గమనించినవి లెక్కలేనన్ని విషయాలున్నాయి. ఒక ఉదాహరణ చెబుతాను. గత బడ్జెట్ సెషన్‌లో, బడ్జెట్ ప్రవేశపెట్టిన సమయంలో ఎన్. జి. ఓస్. స్ట్రయికులో వున్నారు. సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటుకు ఆయా డిపార్టుమెంట్సుకు బడ్జెటు ఎలాటు అయింది. వారికి జీతాలు యివ్వటానికి ఎలాటు చేశారు. తరువాత స్ట్రయిక్ అయిపోయింది. రెస్యూమ్ కావడం జరిగింది. ఈ సమయంలో ఫిక్సేషన్ ఆఫ్ టైమ్ లాప్స్ అయిపోయింది. ఈ లాప్స్ అయిన టైమ్‌లో రివాలిడేటు చేసి, టీచర్సుకు జీతాలు—హాస్టలు మేనేజిమెంట్సు—యివ్వమని, అందుకుగాను డబ్బు ఇవ్వమని ఆ రోజున మేము ఇక్కడ కోరితే మంత్రులు అందరూ కూడా తప్పనిసరిగా ఒక నెలవరకూ రివాలిడేషన్ యిమీడియేటుగా చేస్తామన్నారు. ఇది నాలుగవ ఇది నాలుగవ నెల. ఇప్పటి వరకూ ఆ రివాలిడేషను ఎక్కడవుందో తెలియదు. ఎన్ని మారులు యీ సభముందుకు తెచ్చినా యీ సభలో బాధ్యత కలిగిన మంత్రులే కాకుండా వారిని అనుసరించి వున్న సెక్రటరీలు చర్య తీసుకోవడం లేదంటే యీ శాసనసభ మీద మంత్రులకుగాని, వారి క్రింద వున్న సెక్రటరీలకు కాని అసలు గౌరవం వుందా అని ప్రశ్నిస్తున్నాను. మరి దీనిని కంటెంప్ట్ ఆఫ్ ది హౌస్ అని ఎందుకు అనకూడదు? ఈ సభలో శాసన సభ్యుడు కోరితే మంత్రులు తప్పని సరిగా చేస్తామని ఎస్యూరెన్సు యిచ్చిన మీదట కూడా యింకా ఆఫీసులో పెండింగుగానే ఉంటున్నాయి. ఎందుకింత ఆలస్యం? సమితిలోనూ, తాలూకా అఫీసులోనూ, కలెక్టొరేట్సులోనూ, రెవిన్యూ బోర్డులోనూ వచ్చిన

తరువాత, అపలెట్ ఆథారిటీస్ అన్నీ దాటిపోయిన తరువాత శాసనసభలో అయినా పెట్టితే న్యాయం కలుగుతుందని యిక్కడ పెట్టితేకూడా సంవత్సరాల తరబడి ఆలస్యమవుతుంటే దీనిని కంటెంప్ట్ ఆఫ్ ది హౌస్ అని ఎందుకు అనకూడదు ? పటాస్కరు అవార్డు వున్నది. 12 సంవత్సరాలుగా—సింపుల్ ఫాక్టర్, ఒక 5 రూపాయలు స్పెషల్ అడ్వాన్సు పేగా యివ్వడానికి క్లారిపై చేసే విషయంలో పంచాయతిరాజ్ డిపార్టుమెంటు చేసింది. ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు చేయాలి. ఎన్ని మారులు యీ సభలో తెచ్చినప్పటికీ కూడా దీనికి సంబంధించిన మంత్రులు, సెక్రటరీలు, డైరెక్టరులు మాట్లాడకుండా వుంటున్నారంటే దీని మీద తప్పని సరిగా యాతును తీసుకొని యిలాంటివి యికముందు లేకుండా యీ శాసనసభ గౌరవ ప్రతిష్టలు సంపాదించేటట్లుగా అందరూ సహకరించాలని కోరుతున్నాను.

శ్రీ వై. సూర్యనారాయణమూర్తి (పిఠాపురం):-అధ్యక్షా, సభా కార్యక్రమాలకు సంబంధించి జరిగిన ఆలస్యానికి సంబంధించి మంత్రులు పొరపాటు జరిగిందని చెప్పడం జరిగింది. ఏది ఏమైనప్పటికీ సభా కార్యక్రమానికి సంబంధించి క్రమశిక్షణతో వ్యవహరించవలసిన అవసరం ఉన్నది. కాదనడానికి వీలులేదు. దీనికి సంబంధించి మంత్రులకున్న కష్టమేమిటో, ఉద్యోగులకున్న కష్టమేమిటో కూడా మనందరికి తెలుసు. ప్రతిపక్షసభ్యులు వేసిన ఒకే ఒక ప్రశ్నకు మంత్రిగారు వారి జవాబుతో వస్తారు. ప్రతిపక్షాలు వేసే ప్రశ్నలకు సమాధానాలిచ్చేటప్పుడు అనేక చిక్కుప్రశ్నలు వచ్చేటట్లుగా వుంటాయి. ఒక మంత్రి శాసనసభకు వచ్చేటప్పుడు ఎటువంటి ఆదుర్దాతో, కష్టములో వర్కు చేస్తాడనేది కూడా మనం గమనించవలసి యున్నది. ఇకముందు యిల్లా జరగనివ్వను, జరగదు అని మంత్రులు హామీ యిచ్చిన పరిస్థితులలో మంత్రులపైన, అధికారులపైన ప్రతిపక్షసభ్యులు పదేపదే నిందారోపణలు చేయడం ఎంతవరకు సమంజసమో సభాసదులైన విజ్ఞులు......

మిస్టర్ స్పీకర్ :—ఇది మొదటిసారి, రెండవసారి, నాలుగవసారి అయితే మీరు చెప్పినట్లు ఒప్పుకోవలసినదే కాని, అట్లా సాధ్యంకాని పరిస్థితులలోనే దీనిని సభముందుకు తీసుకురావలసివచ్చింది. ఒకసారికాదు, వారు హామీ, ఎస్యూరెన్సు యిచ్చినతరువాత కూడా యిట్లాగే జరుగుతున్నాయి.

శ్రీ వై. సూర్యనారాయణమూర్తి :-తాము ఈ విషయం ప్రవేశపెట్టటం తప్పు అని కాదు నేను మనవి చేసేది. ఇప్పుడు జరిగినవిషయం వంటిది తిరిగి తిరిగి జరగకుండా చేసుకోవడం జరుగుతుంది. దానికి తోడ్పడే ఆ ఉద్యోగులకు కూడా యీ మంత్రుల గౌరవమర్యాదలు కాపాడవలసిన అవసరమున్నదనే భావం కలుగజేయవలసిన అవసరమున్నదని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:—మంత్రుల గౌరవం, మర్యాద, సభ్యుల గౌరవం. మర్యాద కాపాడవలసిన బాధ్యత నాపైన కూడా వున్నది. కాని మంత్రులు కూడా సభాగౌరవం కాపాడవలసిన బాధ్యత వారిమీద వున్నదని మరచిపోవడం జరుగుతున్నది. (చప్పట్లు)

శ్రీ వై. సూర్యనారాయణమూర్తి:—సభామర్యాద ఎట్లా కాపాడాలనే గౌరవ మంత్రులకు తెలిసిన విషయమే. కాని వారికి జరిగిన విషయాన్ని సమర్థించుకోడానికి వున్న వ్యవధిని సభవారు గమనించి యీ విషయానికి పదేపదే పోకుండా, స్పీకరుగారే దీనిని సాల్వ్ చేయవలసినదిగా విజ్ఞప్తి చేస్తూ నేను సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ టి. చంద్రశేఖర్ రెడ్డి (అలంపూర్):—అధ్యక్షా, అసలు యిక్కడ సమన్వయమంటె—వాస్తవంగా మంత్రులు తమ అసమర్థతవల్ల యీ రిపోర్ట్సు దఖలు చేయలేకపోయారా లేక ఉద్దేశపూర్వకంగా చేయలేదా అనేది వున్నది. ఇప్పుడు యీ సమస్య యిక్కడ ఉత్పన్నమైనది. ఇంతకుముందు ఒక మంత్రి గారు వచ్చి క్షమాపణ కోరుతున్నానని చెప్పారు కాని నా ఉద్దేశంలో మంత్రులు తలచుకునేది ఒకటి, సెక్రటేరియటులో జరిగేది ఒకటి. ఈ పరిస్థితులలో యిది జరుగుతోంది. కాని ప్రభుత్వంలో యీనాడున్న సెక్రటరీలకంటే అసమర్థులైనవారు యీ మంత్రిమండలిలో వున్నారు. కాదని చెప్పడానికి వీలులేదు. నేను సత్యమె చెబుతున్నాను. నిన్ననే మనం ఒక బిల్లు పాస్ చేశాము. కార్పొరేషనులో సమర్థవంతంగా జరగలేదని అనడం జరిగింది. ఒక కమిషనరు వున్నప్పుడుకూడా ఆ వ్యవస్థ ఎందుకు సక్రమంగా జరగలేదని ఆ కమిషనరును అడిగేబదులు ఆ కార్పొరేషనుకు రెండు సంవత్సరాలపాటు ఎలక్షనులు జరగకుండా చేయాలని మంత్రులంతా కలిసి పెట్టిన బిల్లును మనం ఒప్పుకున్నాము. మనం కూడా అసమర్థతోనే చేశాము మనం అసమర్థతో చేసినప్పుడు—గవర్నరు తాను ఆర్డినెన్సు తెచ్చి కార్పొరేషనుపైన రుద్దినదానినే మనం బిల్లు రూపంగా తెచ్చి పాస్ చేశాము. ఇప్పుడు యీ మంత్రులపైన, అసమర్థవంతమైన యీ వ్యవస్థపైన ఏమి చేయాలి మాకు మీరు ఏవిధంగా రక్షణ కల్పిస్తారు? ఇప్పుడు కంటెంప్ట్ ఆఫ్ ది హౌస్ అన్నారు. కంటెంప్ట్ ఆఫ్ ది హౌస్ జరిగినప్పుడు హౌస్‌లోవున్న కొంతమంది మెంబర్సు వేరు వేరు పార్టీలకు చెందినవారుగా వుండవచ్చు కాని హౌస్‌యొక్క విషయం వచ్చినప్పుడు ప్రతి వ్యక్తికి వ్యక్తి గౌరవం అనేది వుండవలసివున్నది. కేవలం ఒక మంత్రి ముఖము చూచో, మరొకరి ముఖము చూచో మాట్లాడవలసిన విషయం కాదిది. ఇది అసెంబ్లీ సభ్యులందరి గౌరవానికీ, సమాజ గౌరవానికి సంబంధించినది కాబట్టి దీనిని ఏ పద్ధతిలో చేయాలో...దీనిని కూడా సూపర్‌సీడ్ చేసి రేపొద్దున్న (కరతాళధ్వనులు) దీనినికూడా రెండు సంవత్సరాలు సూపరిసీడ్ చేసి తరువాత ఎలక్షనులు జరిపించడానికి అవకాశముంటే ఆవిధంగా చేయాలని తమకు యీ సభ తరపు నుంచి మనవిచేస్తున్నాను.

శ్రీ బి. నిరంజనరావు (నుల్లేశ్వరం):—అధ్యక్షా, యథారాజా తథా ప్రజా అన్నట్లుగా ఏవైనా సాంప్రదాయాలంటూ నెలకొల్పితే అవి మంత్రుల దగ్గర నుంచి ప్రారంభించాలి. దేశంలో ప్రజలంతా విసుగెత్తిపోయివున్నారు. క్రింది నుండి పైవరకూ ఏ కాగితం పంపినా సమాధానం రాదని. ఆ వైపు నుంచి కూర్చున్న సభ్యులు కూడా బయట యిదేమాట చెబుతున్నారు....

మిస్టర్ స్పీకర్ :—బయటేకాదు, యిక్కడ కూడా చెప్పారు.

శ్రీ బి. నిరంజనరావు :—ఇందులో కంటెంప్ట్ ఆఫ్ ది హౌవుస్ అనడంలో అనుమానమేమీలేదు. మంత్రులు దీనిని వ్యక్తిగతంగా తీసుకోకుండా ఆదర్శ వంతులుగా వుండేటట్లు వారికి శిక్ష విధించాలని కోరుతున్నాను.

శ్రీ చౌదరి సత్యనారాయణ (పొందూరు) :—అధ్యక్షా, తమరు శాసన సభ్యుల గౌరవాన్ని నిలబెట్టినందున తమరు యీ సమస్యను శాసనసభముందుకు తెచ్చినందుకు మీకు కృతజ్ఞతాభివందనములు తెలుపుతున్నాను. తరువాత నేనొక చిన్న విషయం చెబుతాను. రాజాం సమితిలో రెండు లక్షల రూపాయలు ఒక కంట్రాక్టరు తినేస్తే ఆ లిస్టు తమద్వారా మేము పంచాయతీరాజ్ మంత్రికి యిచ్చాము. గత సంవత్సరం మార్చి అసెంబ్లీలో యిచ్చాము. ఇది రెండవ సంవత్సరం. ఇంతవరకూ సమాధానం కాదు కదా. ఎక్నాలెడ్జిమెంటు కూడా యివ్వలేదు. ఇంత అసమర్ధతతోవుండె, ఎపాలజీస్ చెప్పకోవడం చాలా విచారకరమైన విషయం. వెంటనే తమరు యీ విషయాన్ని పరిశీలించి నిరంజనరావుగారు చెప్పినట్లుగా దీనిని గురించి తగిన శాసనం చేయాలని చెబుతూ. మీకు మరొకసారి మా కృతజ్ఞతాభివందనాలర్పిస్తూ నేను సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. బుచ్చిరాయుడు :— అధ్యక్షా! మీరే ఈ సభవారి దృష్టికి జరిగిన విషయం తీసుకువచ్చారు. దీనికి మంత్రులు క్షమార్పణ చెప్పారు. క్షమార్పణ ఎవరైనా చెప్పవచ్చు. చేసిన తప్పులను ఒప్పుకోవడం అనే సమస్య కాదు. ఇకముందైనా ఇటువంటి పొరపాట్లు జరుగకుండా సభా గౌరవాన్ని శాసన సభ్యుల గౌరవాన్ని కాపాడకపోతే ప్రజాస్వామ్యం అనేది ఉండని స్థితి రావచ్చును. మన ఎగ్జిస్టెన్స్‌ను కించపరచే పరిస్థితి వస్తుంది. క్షమార్పణ చెప్పడం అనేది క్రైటీరియన్‌గా తీసుకోకుండా ఇకముందు ఇటువంటివి జరుగకుండా సభా మర్యాదను కాపాడే బాధ్యత మంత్రులపై ఉందని ఇకముందు ఆ విధంగా చేసేట్లు చూడవలసిందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. ఎ. రామచంద్రారెడ్డి (మెదక్) :— అధ్యక్షా! సభ్యులందరూ తమకు ధన్యవాదాలు చెప్పుకునే పరిస్థితి కలిగింది అనుకోండి. ఈ సభకు మంత్రులు తప్పకుండా బాధ్యులు. ఆఫీసర్లు చేసినప్పటికి కూడా ప్రభుత్వంలో ఎక్కడ ఏ లోపం జరిగినా మంత్రులు బాధ్యులు అవుతారు. మీరు మా కష్టాలను గుర్తించారు. కాంగ్రెసులో ఉన్నప్పటికి మంత్రులకు ఏమి వ్రాసినా, క్రిందికి పోతే అమలులోనికి రావడంలేదు. ఇటువంటి పరిస్థితులలో ఈ సభ ముందుకు ఈ విషయం తీసుకురావడం అదృష్టం. హౌస్ తరఫున యూనానిమస్‌గా మీకు అథార్టి ఇవ్వాలి. వారిపై యాక్షన్ తీసుకోడానికి తమకు పవరు ఇవ్వాలని కోరుతున్నాను. దీనితో అందరూ ఏకీభవించి మీరే ఆ శిక్ష విధించడానికి పవరు ఉండాలని కోరుతున్నాను.

శ్రీ సి. హెచ్. నరసింహారెడ్డి (తుంగతుర్తి) :— అధ్యక్షా! ఇక్కడ శాసన సభ గౌరవాన్ని స్వయంగా ప్రభుత్వమే ఉల్లంఘించిన సమస్య వచ్చింది కనుక ప్రజాస్వామ్యం యెడల కనీస గౌరవాన్ని కూడా చూపకుండా అపహాస్యం చేసే సమస్య వచ్చింది కనుక దీనిపై కనీసం సెన్షర్ చేయడం శాసన సభ విద్యుక్త ధర్మమని నా అభిప్రాయం. మేము మీ వద్దకు ఒక సెన్షర్ తీర్మానం పంపి ఉన్నాము. దానికి అవకాశం యివ్వాలని కోరుతున్నాము. నా అభిప్రాయంతో గౌరవ సభ్యులందరూ ఏకీభవిస్తారని ఆశిస్తున్నాను. శాసన సభ తీర్పు ఏమిటనే అంశం వస్తుంది. కనీసం ఏదో చేయవలసి ఉంటుంది.

మిస్టర్ స్పీకర్:— సెన్సర్ మోషన్ అనేది లేదు; మినిష్టర్ పైనగాని మినిస్ట్రీ పైనగాని which amounts to vote of no confidence! It is under rules. This is contempt of the House which the House can punish the person responsible for the contempt of the House.

Now, let us hear the concerned Ministers. We have heard only one Minister. Now, the Minister for Agro-Industries.

శ్రీ రామచంద్రరావు కల్యాణి :— డిలే అయిన మాట వాస్తవమే. మరొకసారి ఇటువంటి డిలే కాకుండా చూస్తామని హామీ ఇస్తూ కన్సర్న్డ్ ఆఫీసర్సుపై సీవియర్ యాక్షను తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య :— నాకు సంబంధించినంతవరకు గెజెటు నోటిఫికేషను టేబిల్‌పై పెట్టలేదని సమస్య. క్రితం సెషనులోనే పెట్టవలసి ఉండె. అప్పుడు పెట్టకుండా ఇప్పుడు పెట్టడం జరిగింది. దీనికి కారణాలు సెక్రటరీగారు వ్రాసి పంపారు. తెలుగు టైపురైటర్లు లేకపోవడం మొదలైన కారణాలున్నాయి. ఏమైనప్పటికి డిలే ఈజ్ డిలే. డిలే జరిగిన మాట వాస్తవం. I have already initiated action, Sir, on the concerned people, స్పెషల్ సెక్రటరీగారు ఎవరిపై చర్య తీసుకోవాలో తీసుకుంటామని చెప్పారు. తప్పును ఒప్పుకుంటూ ఇకమీదట ఇటువంటిది జరుగకుండా చూస్తామని సెక్రటరీగారు వ్రాసారు. నేను ఆర్డరు కూడా ఇచ్చాను. ఇంకా ఇటువంటివి పాతవి ఉంటే ఈ సెషనులోనే పెట్టాలని కూడా చెప్పాను. ఇంకా పాతవి ఇంకా ఉన్నాయేమో నాకు తెలియదు. ఈ సెషనులోనే పెట్టాలని స్పెషల్ సెక్రటరీగారికి ఆర్డరు ఇచ్చాను. తమరు దీనిని డ్రాప్ట్ చేయాలని కోరుతున్నాను. ఇకమీదట డిలే లేకుండా చూస్తానని హామీ ఇస్తున్నాను.

Sri C. V. K. Rao :--- I have to make an observation, the way in which the Ministers are trying to escape their responsibilities. Now, it is being suggested as though somebody else has done those things and they are asking someone else, some officer to take action on somebody who has committed this mistake. That is the way in which the hon. Ministers are trying to do.

శ్రీ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య :— అటువంటిదేమీ లేదు. ఈ హౌస్‌కు నేనే రెస్పాన్సిబుల్. కాని ఆఫీసర్సు విషయం కూడా కనుక్కోవాలి కదా.

Sri C. V. K. Rao :—Ministers are directly responsible to this House for the dereliction of their duties. That is very simple. They have committed this contempt of the House. That is the subject here.

As such what is the punishment they have invited by themselves. Let them suggest the type of punishment that they have invited by themselves. Regret, all right. That is a fact. Every day in the morning when you come, you regret for not discharging your duties. As a man you should do that. Now, where a specific incident is there, what is the type of the punishment you would like to have? Ofcourse I cannot remove you, we cannot remove you. And Censure motion should the hon. Speaker permit us, even then I do not know if we cat correct ourselves. But, the way they are trying to escape, they wann some officers somewhere in the entire heirarchy of officialdom to be punished. That is unpardonable way of getting away from these things.

Mr. Speaker :— Has the Chief Minister to say anything? The Chief Minister is present here.

శ్రీ టి. వి. చలపతిరావు :—ముగ్గురు మంత్రులు సమాధానం చెప్పారు. వారి ధోరణి ఎట్లా ఉందంటే తమరి తప్పులేదని, డిపార్టుమెంటులో ఎవరిదో తప్పని. ఈ రకంగా చిన్న ఉద్యోగులమీద ఏ ఎల్. డి. సి. మీదనో మోపి శిక్షించే ధోరణి కనబడుతోంది. ఉరుము ఉరిమి మంగలం మీద పడ్డట్లు ఉంది. ఈ రకంగా జబ్బు ఒక చోట మందు ఒక చోట వేస్తే లాభం లేదు. ఇప్పుడు ఒక చరిత్ర సృష్టించారు.

The hon. Speaker of this House has created a new chapter, a golden chapter which will live for centuries. Therefore, Sir, this occasion should not be treated lightly. Otherwise, every time what is their slogan? "We have got majority, pass no confidence motion, if you have got the courage" that is their slogan. This is a sick statement everytime they are making. Since the Chief Minister also is here, let the House hear him and afterwards let us have an opportunity to move such motion as we deem necessary.

The Chief Minister (Sri K. Brahmananda Reddy) :— I do not know why Dr. Chalapathi Rao brought into it some emotion.

Dr. T. V. S. Chalapathi Rao :— Doctors are not capable of getting such emotions. Then the patients would die, if the Doctors become excited.

Sri K. Brahmananda Reddy :— That is why they are dying.

Dr. T. V. S. Chalapathi Rao :— No, Sir. I am never.

Sri K. Brahmananda Reddy :— In any case, Sir, if my hon Friend wants to move any motion it is upto him. I do not think he will listen to my advice or anybody's advice. The point now is that there has been delay and it has been admitted by my friends. It is not as if, Sir, that the delaly is caused by the Ministers. Of course, they are responsible to the House. They must explain. Certainly, in the

sense that they are responsible to the House. It is all right. But I am very sorry that these Departments also and especially the Secretaries of the Departments concerned should delay this matter. In one sense, it is good. That atleast after this House adopted and you, Sir, have passed some remarks also, they will be alive to the responsibility and do it in proper time and nos plead excuse for not putting those papers on the Table of the House in proper time. Therefore, my submission is that the Ministers having expressed regret for not having put those papers on the Table of the House in proper time or submit the reports and after the fairly half-dressed debate has gone on this matter, this matter may be further dropped.

మిస్టర్ స్పీకర్ :—ఇంతకుముందు చెప్పినట్లుగా. there are three issues involved in this. The first question is whether it amounts to contempt of the House. The next question is the persons responsible for the contempt of the House and the third question is the natur of the punishment to be awarded to those persons who are liable for contempt of the House. So far as the first question is concerned, it is for the House to decide whether it amounts to contempt of the House or not.

Sri C. V. K. Rao:—That is admitted, Sir, by the Chief Minister.

Sri K. Brahmananda Reddy:—We have not admitted that it is a contempt of the House. We have certainly said that there is delay and we are sorry for the delay.

Mr. Speaker:—Now, I am putting it to the House whether the action on the part of the concerned Ministers and the Departmental Officers amounts to contempt of the House or not. I do not say it as a Motion. This is for expression of their opinion.

Those who are for it please say, Aye and those who are against it say, No.

Sri C. V. K. Rao:-Under what rule, you are putting it to vote, sir?

Sri D. Venkatesam:—I feel there is no scope for putting it to vote.

Mr. Speaker:—The House has got to say about this. It is not for you or it is not for me to say whether it amounts to contempt of the House or not. It is for the House to decide. Strictly there is no motion. But now, the contempt matter is before the House, The House has got to decide. I told you in the beginning that this matter amounts to contempt of the House. I have already expressed my opinion. I am putting it to the House.

Sri A. Madhava Rao:—One submission....

Sri Konda Laxman Bapuji:—If the Treasury Benches do no co-operate, it amounts to no confidence against the Speaker, Sir.

(Some Members demanded division)

The House then divided thus :

Ayes 60
Noes 86
Neutral 1

Mr. Speaker :—That means, the House is not of the opinion that it is a contempt of the House. The Speaker having expressed his opinion that it amounts to contempt of the House, he does not deserve to remain in the Chair. So, I am walking out. It is for the Deputy Speaker to come and take the Chair.

(Many Opposition Members rose)

Many Opposition Members:—We are also walking out, Sir.

Mr. Speaker :—Kindly come and take the Chair Mr. Vasudev Naik. So, I am calling upon the Deputy Speaker to come and take the Chair.

Sri C. V. K. Rao :—We do request you not to resign, Sir.

Mr. Speaker :—No, I cannot. I cannot continue. It is finished. It is over. I am quitting.

Thank you, all, very much.

(Mr. Speaker left the Chair and the Deputy Speaker occupied the Chair)

Mr. Deputy Speaker :—Unexpected things have happened. I never expected that such a situation would arise. As desired by the Speaker, I have to conduct the bussiness. Next item on the agenda is the calling attention to matters of urgent public importance.

Still, however, I wish that the Leaders of the Opposition and Leader of the House would have some discussions in the Lobby and try to see that the situation does not go much ahead. That is my request to the Leaders of the Opposition and the Leader of the House.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

*re* : NEED FOR SHIFTING OF SUPERINTENDING ENGINEER'S OFFICE, WARANGAL CIRCLE FROM HYDERABAD.

Mr. Deputy Speaker :—As Sri R. Satyanarayana Raju is not here, the convention is the reply will be read by the concerned Minister. The Deputy Chief Minister has to make a statement.

Sri J. V. Narsinga Rao :—Sir, in G.O. Ms. No. 558 PW dated 14.4.1969 the Civil Engineering Circle Industries, Hyderabad was redesignated as Warangal Circle, R&B Warangal. On receipt of Government orders, S. E. Warangal Circle requested time upto 31-10-69 to secure accommodation at Warangal for shifting the office. The Government permitted him in G. O. Ms. No 535, P.W., dated 2.6.69 for shifting the headquarters within next two to three

months. The S. E., Warangal reported that no rental accommodation was available for his office at Warangal and requested time upto the end of August, 1969. Since the accommodation could not be secured inspite of the efforts made by him with the Collector for allotment of houses, time was granted to the S.E. on his representation from time to time The S.E. finally represnted for the retention of the headquarters at Hyderabad upto the end of May 1970 so as to avoid dislocation of work and programme of execution of works costing about Rs. 1,44,40,000 during the financial year. As office was not shifted to Warangal even after May 1070, orders were issued on 15.7.1970 directing the S.E. to shift the headquarters before 31·8.1970 positively. But about 80 employees in the office of S.E. have since represented to me that their children numbering 86 have been admitted into schools and Colleges and that the office should not be shifted to Warangal from Hyderabad during the academic year.

Mr. Deputy Speaker:—Now, the second call attention motion given notice of by Sri Sultan Salahuddin Owaisi, Sri Khaja Nizamuddin and Sri Ahmed Hussin regarding the refusal by the Water Works Department to instal 200 public taps at Hyderabad without commital of payment of monthly water charges of Rs. 7.00 per tap. The Deputy Chief Minister to make a statement.

Sri C. V. K. Rao :—Sir, a serious situation has arisen and I would suggest that the House has to be adjourned. It is in the fitness of things, when the Speaker of the House, under these circumstances, vacated his place, it is amounting to resignation and a serious situation has arisen....

Mr. Deputy Speaker :-You were not in the House when I made an observation. I requested the Opposition Leaders and the Leader of the House to discuss about this in the lobby and to see that some settlement is arrived at. But for the adjournment of the House, it is for the House to decide.

Sri C. V. K. Rao :—It is in your hands, Sir. I request you to give some time and not to allow the situation to be aggravated Give some time to the ruling party so much so they can arrive to some solution· This is a very serious situation.

Mr. Deputy Speaker :—The House has to take note of this not, myself. Becuse, I have been asked by the Speaker to take the Chair I have taken it.

*re* :—Refusal by the Water Works Department to instal 200 public taps at Hyderabad without committal of payment of monthly water charges of Rs. 7-00 per tap.

Sri J. V. Narasinga Rao :—As early as on 29-7-1967 at a meeting held, Commissiondr or the Corporation agreed to pay current water Charges for water supplied through Public Stand Post from April, 1967 at the rate of Rs. 7/- per Public Stand Post per month· This decision was a significant concession to the Corporation as it

was much less than the cost of the water supplied as calculated from Meter Reading, according to which a rate would have come to Rs. 198/- per month at the rate of consumption of 6 units per Public Stand Post per day. But unfortunately, the Standing Committee of the Corporation did not communicate its agreement or otherwise the above decision. Subsequently, at one of the meetings held in April 1969, the Commissioner, Municipal Corporation of Hyderabad pointed out that there was public demand for the erection of 200 more stand posts. He desired that these Public Stand Posts could be erected by the Hyderabad Water Works Department and the question of payment of arrears and current charges decided later. Thereupon, it was made clear that it would be possible for the Water Works Department to erect new stand posts only if a specific requisition was received from the Corporation agreeing to pay water charges at the rate of Rs, 7/- per Public Stand Post. per month. The Commissioner, Municipnl Corporation of Hyderabad, accordingly sent a copy of the resolution No. 1142, dt. 16th May, 1969 of the Standing Committee requesting to instal 200 stand posts immediately subject to the final decision to be taken by the Government in consultation with the Corporation. Since the resolution of the Standing Committee of the Corporation was silent on the point of payment of water charges at the rate of Rs. 7/- per public stand post, the Commissioner was asked to communicate the agreement of the Standing Committee for payment of water charges at the rate of Rs. 7/- per public post as well as erection charges of the new stand posts. While matters stood thus, it was felt that the need for providing Public Stand Posts in the slum areas was essential and urgent, the question of providing 200 Stand Posts was considered at the meeting held on 7-11-1969 and it was decided that 200 stand posts should be given on receipt of a requisition from Municipal Corporation of Hyderabad, subject to the condition that the cost of erecting the 200 Public Stand Posts should be borne by the Department and the Corporation on a fifty fifty basis.

While taking the above decision, no mention of the charges was made for the reason that there was already a decision that the Corporation should pay Rs. 7/- per Public Stand Post for which it had promised to communicate its agreement and which it did not do so far. So, merely because this decided issue was not repeated while sanctioning 200 stand Posts, it should not lead one to the erroneous conclusion that the Government had agreed to giving 200 Stand Posts without Municipal Corporation of Hyderabad agreeing to the payment of water charges at the rate of Rs. 7/- per Public Stand Post per month. Even to-day, the issue is hanging fire simply because the Standing Committee did not pass a resolution to honour the commitment made by the Commissioner in a meeting convened in July 1967 to discuss this issue.

(Some members entered the House saying "we demand that the House be adjourned)

BUSINESS OF THE HOUSE

Sri C. V. K. Rao :—In all probability we demand that the House be adjourned·

Sri B· Ratna Sabhapati :—We demand it· There must be a method.

Sri P. Narasinga Rao :—We dewand that the House should be adjourned because a serious situation has arisen. We believe in a democratic procedure and a situation has arisen that the Speaker has got to resign. We demand that the House should adjourn·

Sri K. Brahmananda Reddy :—I don't think.

Sri B. Ratnasabhapati :— I say this is an unprecedented situation created. This is a very very important issue. I think we have to respect the views he has expressed and the sentiments which he has expressed, in reference to the values that democracy has cherished throughout the history. Therefore I submit to you that this Assembly should adjourn for the day and take a historic decision to-morrow. I am making a submission to you because you have to take the decision, not the Chief Minister and not the Government.

Mr. Deputy Speaker :—It is not myself.

Sri B. Ratnasabhapati :—You have to take the decision.

Mr. Deputy Speaker :—I have come at the command of the Speaker.

Sri B. Ratnasabhapati :—He is no more a Speaker. He exprested that he had resigned. He is not Speaker here now.

Sri K. Brahmananda Reddy ;—Please allow me to say.

Mr. Deputy Speaker :—Let us hear.

(Many interruptions)

Sri K· Brahmananda Reddy :—That too by Mr. Ratnasabha pati....

Sri K. Brahmananda Reddy :—I am very sorry·

(Many interruptions and shouts–shame, shame, shame)

Sri K, Brahmananda Reddy :—I am glad that while criticising the Speaker, you are coming to support him. What a shame, Sir. My submission is there is no question of having no confidence in the Speaker. There is no question like that.

(Many members rose saying shame, shame)

Sri T. V. S- Chalapati Rao :—Did the Government want ?

(Some other members–shame, shame, shame)

Sri K. Brahmananda Reddy :—What is the use. Shame for them Not for us or the Speaker. It is a shame for them, for their behaviour. I want to tell them one thing if they wait for half a minute.

(Many interruptions)

Mr. Deputy Speaker :—Will you permit me to do anything.

Some Members :—Yes. We want the House to be adjourned. There is some proceure for it.

Sri Konda Lakshman Bapuji :—You have got full power to adjourn.

Sri C. V. K. Rao :—We request you to adjourn the House.

Mr. Deputy Speaker :—When you are not here, I made some observations.

Sri Konda Lakshman Bapuji ;—To-day they are not in a position to hear, Sir.

Sri G. Sivaiah :—I request the House be adjourned.

Mr. Deputy Speaker :—I need not be dictated.

Sri G. Sivaiah :—Kindly adjourn it. We discuss it very coolly.

Mr. Deputy Speaker :—Would you bear with me for a few minutes. There is no such precedent to allow me also. Are there is no such precedents ?

Sri K. Brahmananda Reddy :—Any issue can be discussed. No objection. But this kind of thing won't help.

(Some members–shame, shame)

Sri T. V. S. Chalapati Rao :—Sir, Emotions have reached the highest pitch. In order to save democracy, it is incumbent upon you to adjourn the House. It is highly improper in this highly tempered House to discuss anything. Therefore you set an example. Please adjourn the House

Sri K. Brahmananda Reddy :—Mr. Chalapati Rao to talk of democracy—what an irony.

(Many interruptions)

Mr. Deputy Speaker :—You are not allowing me to do anything.

శ్రీ బి. నరసింహారెడ్డి :—స్పీకరుగారు అక్కడనుంచి చైర్ ఖాళీచేసి వెళ్ళిపోయిన తరువాత తమరు అక్కడ కూర్చోవడము ఏమిటి అధ్యక్షా, మెజారిటీ శాసనసభ్యులు స్పీకరుగారి రూలింగును ధిక్కరించిన తరువాత మీరు అక్కడ కూర్చోనకుండా వెంటనే హౌస్‌ని అడ్జర్న్ చేయాలి అధ్యక్షా. ఆ స్థానను గౌరవము నిమిత్తము, శాసనసభ గౌరవము నిమిత్తము వెంటనే హౌస్‌ని అడ్జర్న్ చేయండి.

శ్రీ బి. రత్న సభాపతి :—అధ్యక్షా, తమరు కూడ వాకౌట్ చేస్తే ముఖ్యమంత్రిగారు కూడ ఇక్కడ వుండరు.

Mr. Deputy Speaker :—Let me also express. Let me also speak. It does not come at your instance.

Sri C. V. K. Rao :— It is a question of propriety.

Mr. Deputy Speaker :—Will you allow me to say.

Sri C. V. K. Rao :— Please adjourn the House.

Mr. Deputy Speaker :— Let me tell you. Allow me to speak.

Sri C. V. K. Rao :— Hon. Deputy Speaker is going to speak and adjourn the house.

శ్రీ బి. నరసింహారెడ్డి :— స్పీకరుగారు కంటెంప్ట్ ఆఫ్ ది హౌస్ జరిగిందని వాక్‌ఔట్ చేస్తున్నానని చెప్పిన తరువాత అక్కడ మీరు కూర్చుంటే మీ స్థానాన్ని గుర్తించడానికి వీలులేని పరిస్థితి ఏర్పడుతున్నది అధ్యక్షా.

Mr. Deputy Speaker :— When the Members walked out, the Speaker asked me to resume the Chair and conduct the business. (Cries of 'No', 'No') I did not stir out. When he demanded that I should come and occupy the Chair and condct the business, I did come.

Sri Konda Lakshman Bapuji :— Soon after he announced, he never meant that you should continue the meeting......

Mr. Deputy Speaker :— I resumed the Chair. Immediately after resuming the Chair, I made a reference, both to the Members of the House and the Opposition Leaders, that a serious situation has arisen, an unprecedented situation has arisen, and that the Opposition Leaders and the Leader of the House should discuss this and see that some settlement could be arrived at. That was the appeal that I made. I came here at the instance of the Speaker who asked me to occupy the Chair and continue the business. If the Members feel that I should adjourn the House for a few minutes or a few housr... (Cries of 'Adjourn for the day'.) If the Members feel that they can force me to adjourn the House, that is not a good precedent also.

శ్రీ బి. హెచ్. నరసింహారెడ్డి :— హౌస్‌ని అడ్జర్న్ చేయాలని కోరుతున్నాము అధ్యక్షా.

Dr. T.V.S. Chalapathi Rao :—We are appealing to you, Sir.

Sri Konda Lakshman Bapuji :— We are not forcing you. You are making us to force you.

Mr. Deputy Speaker :— That means, under coercion I should adjourn the House. (Cries of 'we don't force you')

Dr. T. V. S. Chalapathi Rao :— An unprecedented situation has arisen and therefore, in fairness we should adjourn the House.

(Cries of 'shame', 'shame' and continued thumping of tables(

Sri K. Brahmananda Reddy :— This does not work, my dear friends. (Continued and loud thumping of tables by Members in the Opposition). They may get fatigued with their hands. Let us follow the procedure. (Continued thumping of tables) This is not the way of expressing even their respect to the Speaker. (Cries of 'No', 'No' and 'we don't hear you') Everybody knows....Speaker knows.. , every one of them from head to foot,

Dr. T. V. S. Chalapathi Rao :— We refuse to hear him.

Sri K. Brahmananda Reddy :— Please sit down; this is hooliganism: they may get out; they may get out.

Dr. T. V. S. Chalapathi Rao:— Shame; Shame; (Cries of 'shame', 'shame'.

Mr. Deputy Speaker :— Unprecedented things have happened. Emotions are running high. What all I wanted to say is, that all the Members here should create a situation by which we can have our Speaker again here. That opportunity has to be taken.

Sri K. Brahmananda Reddy .— They don't want that; they don't want that; they don't want that; I know....(Loud cries of 'shame', 'shame' and loud thumpings of tables)

(At this stage many Members in the Opposition were on their legs)

Mr. Deputy Speaker :— When I am standing, Members should not stand.

Sri K. Brahmananda Reddy :—Mr, Ratnasabhapathi's respect for Speaker is well known throughout the country If the Speaker thinks that Mr. Ratnasabhapathi is a friend, God save Mr. Ratnasabhapathi.

(SEVERAL OPPOSITION MEMBERS continued to be on their legs with Shouts of 'No' 'No' amidst defiant thumping of desks)

Sri K. Brahmananda Reddy :—Unless they come to the senses, we won't allow them to speak.

(Shouts from Treasury Benches—Sit down.)

Sri K. Brahmananda Reddy :—Sit down.

Mr. Deputy Speaker :—In view of the fact that emotions are rising to their hestigh and in the hope that it may still be possible to create a happy situation and help the members to come to a settlement and bring back our Speaker here, I adiourn the House till 4 p.m. today.

(The House then adjourned till Four of the Clock.)

(The House re-assembled at 4.00 of the Clock)

( *Mr. Deputy Speaker in the Chair* )

## BUSINESS OF THE HOUSE

श्री बदरी विशाल पित्ती :—मैं एक जानकारी चाहता हुं। अध्यक्ष महोदय नें यहां यह एलान किया था और रेडियों से भी यह समाचार आया कि उन्हो नें त्याग-पत्र दे दिया हैं। क्या उन्हों नें आप के पास त्याग-पत्र भेजा हैं।

मिस्टर डिप्टी स्पीकर :—मेरे पास तो नहीं आया।

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—గౌరవ సభ్యులను కోరేది—మనం యీ దినం ఉదయం జరిగిన విషయాల గురించి సామరస్యంగా స్పీకరుగారిని మళ్ళీ స్పీకరు పదవికి రావాలని కోరుతూ efforts చేయడానికి అవకాశం తీసుకోవాలని—అందు కొరకు యిప్పుడు యీ business transaction చేయకుండ రేపు ఉదయం వరకు వాయిదా వేసి—అందరికీ అవకాశం యివ్వాలని నా విచారము—రేపు ఉదయం గం. 8–30 ల వరకు యీ సమావేశం వాయిదా వేయడమైనది.

4–10 P.M. (The House then adjourned to meet again at Half Past Eight of the Clock on Saturday, the 1st August, 1970.)

---